


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 13 జనవరి 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 83

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం శుద్ధ పూర్ణిమ తె.4.03 వరకు, ఆరుద్ర ఉ.10.58, వర్జ్యం రా.10.54 నుంచి 12.29 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.28 నుంచి 1.12 వరకు తిరిగి మ.2.40 నుంచి 3.24 వరకు




## వికసిత్ భారత్ లక్ష్యసాధనలో
# యువతే కీలకం

- యువత సలహాలు స్వీకరిస్తున్నా
- రాబోయే 25 సంవత్సరాలు భారతదేశానికి రోడ్‌మ్యాప్ రూపకల్పన
- జాతీయ యువజన దినోత్సవంలో ప్రధాని మోడీ
- స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నివాళులు



6లో


న్యూఢిల్లీలోని భారత్ మండపంలో యువజన వ్యవహారాల శాఖ రెండు రోజుల విక్షిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌ను విజయవంతంగా ప్రారంభించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భారత్ మండపంలో విక్షిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2025లో ప్రదర్శనను సందర్శించారు. తన పర్యటనలో, ప్రధాని మోదీ పాల్గొన్న వారితో సంభాషించారు.

## పీ4 విధానంలో
# భాగస్వాములు కండి

### జన్మభూమి స్ఫూర్తితోనే పీ4 విధానం

- ఆర్థిక అసమానతలు తగ్గించి సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ4 విధానం తోడ్పడుతుంది
- మనం బాగుండాలి, మనతో పాటు మన చుట్టూ ఉన్న అందరూ బాగుండాలి
- అప్పుడే నిజమైన పండుగ అంటూ చంద్రబాబు వ్యాఖ్య
- దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడిన వారికి ముఖ్యమంత్రి సూచన

సంక్రాంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ట్విట్ ని వేదికగా చేసుకుని పీ-4 విదానంపై తన అభిప్రాయాన్ని వివరించారు. అందరికీ ఇది ఉపయోగపడుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి, తెలుగు రాష్ట్రాల ప్రజలకు, దేశవిదేశాల నుంచి జన్మభూమికి వచ్చి బంధుమిత్రులతో సంక్రాంతి పండుగ జరుపుకుంటున్న వారందరికీ శుభాకాంక్షలు. ఉన్నతమైన మన సంస్కృతీ సాంప్రదాయాలు వర్ధిల్లాలి. ప్రతి ఇంట్లో పండుగ శోభ వికసించాలి. మనం బాగుండాలి...మనతో పాటు మన చుట్టూ ఉన్న అందరూ బాగుండాలి.



2లో

## స్కూలు కాంప్లెక్స్‌ల
# కుదింపు



6లో

- రెండు వేల వరకు రద్దు ?
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు

విద్యా బుద్ధులు నేర్పించే వారికి ఎప్పటికప్పుడు సబ్జెక్ట్ పై పట్టు పెంచుకునేందుకు ఏర్పాటు చేసిన స్కూలు కాంప్లెక్స్ ల సంఖ్యను తగ్గించాలనే ఆలోచనకు ప్రభుత్వం వచ్చింది. ప్రస్తుతం 6 వేల వరకు ఆంధ్రప్రదేశ్ లో స్కూలు కాంప్లెక్స్ లు ఉన్నాయి. ఈ స్కూలు కాంప్లెక్స్ ల్లో విద్యార్థులు సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటోంది. స్కూలు కాంప్లెక్స్ లను ఎ, బి, కేటగిరీలుగా ప్రభుత్వం విభజించింది.

## ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి
# జైశంకర్ హాజరు



వివిధ దేశాల అధినేతలతో చర్చల్లో పాల్గొనే అవకాశం

వివరాలు-6లో

## సంక్రాంతికి రూ.6,700 కోట్ల
# బకాయిల విడుదల

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల



2లో

సంక్రాంతి కానుకగా వివిధ వర్గాలకు చెందిన బిల్లుల బకాయిలు రూ.6,700 కోట్ల విడుదలకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

## ఢిల్లీ ముఖ్యమంత్రి విజ్ఞప్తికి భారీ స్పందన

- నాలుగు గంటల్లోనే 11 లక్షల రూపాయల విరాళాలు
- ముఖ్యమంత్రి అతిషి కీలక నిర్ణయం తీసుకున్నారు
- ఎన్నికల ప్రచార ఖర్చుల కోసం కొత్త కాన్సెప్ట్
- క్రౌడ్ ఫండింగ్ ద్వారా నిధులు సేకరణ



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ప్రపంచంతో
# పోటీ పడదాం

- త్వరలో స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తాం
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం
- తెలంగాణకు ఏపీ, అమరావతితో పోటీ కాదు
- రాజకీయాల్లో సిద్ధాంత పరమైన రాజకీయాలు లోపించాయి
- విద్యార్థి రాజకీయాలను తెలంగాణలో ప్రోత్సహించాలి
- విద్యాసాగర్ రావు రాసిన ఉనిక పుస్తకావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి

త్వరలో తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 35 ఏళ్ల విద్యార్థి దశ నుంచి సీఎం స్థాయి వరకు ఉన్న పెద్దలను కలవడానికి ఈ వేదిక ఉపయోగపడిందని అన్నారు. విద్యాసాగర్ రావు రాసిన ఉనిక పుస్తకావిష్కరణ సభ హైదరాబాద్‌లో ఇవాళ(ఆదివారం) జరిగింది.




3లో

## ప్రతి లబ్దిదారుడికి
# సంక్షేమ పథకాలు



- అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు
- మంత్రి పొన్నం ప్రభాకర్

అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర బి సి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

వివరాలు-3లో

## పాలమూరును సస్యశ్యామలం చేయడమే
# ప్రజా ప్రభుత్వం లక్ష్యం


- తిమ్మాజిపేట (మం) పోతిరెడ్డిపల్లిలో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి
- హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి

నాగర్ కర్నూల్ జిల్లాలోని తిమ్మాజీపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ హాజర్యారు. పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడమే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు.



3లో

## అంతా ఇంతే!




రాజకీయ రౌడీల పొల్యూషన్ కూడా తగ్గిదాం సార్

## మహా కుంభ మేళాకు
# సర్వం సిద్ధం



- నీరు, భూమి, ఆకాశంపై నిఘా పెట్టిన భద్రతా సంస్థలు
- కుంభమేళాను సురక్షితంగా, చక్కగా నిర్వహించే పనిలో పోలీసు యంత్రాంగం

వివరాలు-6లో

# లెక్క తేల్చండి

- బీసీల రిజర్వేషన్లు 42% పెంచాలి
- ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలి
- చట్టం చేసి అమలు చేసేలా చర్యలు చేపట్టాలి
- ఆ తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గుజ్జ సత్యం డిమాండ్



7లో

తెలంగాణలో ఇప్పటికే కుల గణన పూర్తి చేశామని చెబుతున్న ప్రభుత్వం బీసీల లెక్కలు ఎందుకు వెల్లడించడం లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గుజ్జ సత్యం ప్రశ్నించారు. ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేసేలా చర్యలు చేపట్టాలని ఆ తరువాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## మీలో ఉన్న శక్తిని
# గుర్తించండి



3లో

- అపజయాలకు కుంగిపోవొద్దు
- ఆత్మ విశ్వాసంతో అడుగు ముందుకేయండి
- మీ ఆలోచన తీరే విజయానికి దారి చూపుతుంది
- జాతీయ యువజన దినోత్సవంలో ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## మూలాలను
# మరవొద్దు



2లో

- భారతీయ సంస్కృతి పునరుజ్జీవనానికి కృషి చేద్దాం
- మాతృభాషను ప్రేమిద్దాం
- ప్రకృతిని కాపాడుకుందాం
- భారత పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు
- ద వెన్యూ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



● కూటమి ప్రభుత్వ నేతృత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి వెలుగులు విరజిమ్ముతాయని తెలిపిన మంత్రి దుర్గేష్ ● మన సంస్కృతి సాంప్రదాయాలను లోకమంతా చాటేలా సంక్రాంతి వేడుకలు సంతోషంగా జరుపుకోవాలన్న మంత్రి

# రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో అద్భుతమైన ప్రారంభాలకు నాంది పలకాలని, ప్రతీ కుటుంబంలో ఆనందం, ప్రేమ వెల్లివిరియాలని కోరుకుంటూ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలతో భోగిని, సిరి సంపదలతో సంక్రాంతిని, కనువిందుగా కనుమని జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.. కష్టాలను దహించే భోగి మంటలు, ధాన్యపు రాసులతో నిండిన గదులు, ఇంటి ముంగిట కళకళలాడే అందమైన రంగవల్లులు, చిన్నారుల చిరునవ్వులు,పిండి వంటల గుమగుమలు, బంధుమిత్రుల సందళ్లు, బసవన్నల ఆటపాటలతో సంక్రాంతిని ఆనందోత్సాహాల నడుమ అంగరంగ వైభవంగా జరుపుకోవాలన్నారు. మకర సంక్రాంతి ప్రజల జీవితానికి ప్రకాశాన్ని అందించాలని, ప్రతీ ఇంటిని ఆనందంతో నింపాలని, ప్రతీ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో ఈ పండుగ సుఖసంతోషాలను నింపాలని, ప్రజలు సిరి సంపదలతో తులతూగాలన్నారు. అదే విధంగా కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలని ఆకాంక్షించారు.. తెలుగు దనాన్ని, మన సంస్కృతి సాంప్రదాయాలను లోకమంతా చాటేలా, సంక్రాంతి వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

# పీ4 విధానంలో భాగస్వాములు కండి

● ఆర్థిక అసమానతలు తగ్గించి సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ4 విధానం తోడ్పడుతుంది ● మనం బాగుండాలి, మనతో పాటు మన చుట్టూ ఉన్న అందరూ బాగుండాలి ● అప్పుడే నిజమైన పండుగ అంటూ చంద్రబాబు వ్యాఖ్య ● జన్మభూమి స్ఫూర్తితో పీ4 విధానం ● భాగస్వాములు అవ్వాలని రాష్ట్ర ప్రజలకు పిలుపు ● దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడిన వారికి ముఖ్యమంత్రి సూచన ● పీ4 అమలుకు సంక్రాంతి పండుగ వేదికగా తొలి అడుగు పడాలని ఆకాంక్షిస్తూ పీ4 విధానానంపై ట్వీట్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సంక్రాంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ట్విట్ ని వేదికగా చేసుకుని పీ-4 విదానంపై తన అభిప్రాయాన్ని వివరించారు.అందరికీ ఇది ఉపయోగపడుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి, తెలుగు రాష్ట్రాల ప్రజలకు, దేశవిదేశాల నుంచి జన్మభూమికి వచ్చి బంధుమిత్రులతో సంక్రాంతి పండుగ జరుపుకుంటున్న వారందరికీ శుభాకాంక్షలు. ఉన్నతమైన మన సంస్కృతీ సాంప్రదాయాలు వర్ధిల్లాలి. ప్రతి ఇంట్లో పండుగ శోభ వికసించాలి. మనం బాగుండాలి...మనతో పాటు మన చుట్టూ ఉన్న అందరూ బాగుండాలి. అప్పుడే నిజమైన పండుగ. ఆర్థిక అసమానతలు తగ్గించి సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెరిగినప్పుడే అందరి ఇళ్లలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనతో ప్రజల జీవితాల్లో వెలుగు తెచ్చేందుకు నిరంతరం శ్రమిస్తున్నాం. పది సూత్రాలతో స్వర్ణాంధ్ర -2047 విజన్ ను ఆవిష్కరించాం. ఇందులోని పది సూత్రాల ద్వారా తెలుగు జాతిని ప్రపంచంలో నెంబర్ 1 చేసేందుకు అడుగులు వేస్తున్నాం. వీటిలో ప్రథమ సూత్రం జీరో పావర్టీ. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఉద్దేశించిందే 4 విధానం (పబ్లిక్ -ప్రైవేటు-పీపుల్-పార్టనర్షిప్). ఉమ్మడి రాష్టంలో 1995లో అమలు చేసిన సంస్కరణలు, తెచ్చిన పాలసీలతో కోట్లాది మంది ప్రజల జీవితాలు మారాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా నాడు తీసుకువచ్చిన 3 (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్) విధానంతో ఉపాధి, సంపద సృష్టి జరిగింది. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన వాళ్లు సైతం నాటి అవకాశాలతో ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. అనేక వర్గాల వారు దేశ, విదేశాల్లో మంచి స్థానాలకు చేరుకున్నారు. గ్లోబల్ సిటిజన్స్ గా వెళ్లి...నేడు గ్లోబల్ లీడర్స్ అవుతున్నారు. అత్యధిక తలసరి ఆదాయం సాధించి తెలుగు ప్రజల సత్తా చాటుతున్నారు. నాటి సంస్కరణ ఫలాలు అన్ని వర్గాలకు చేర్చాల్సిన బాధ్యత ఉంది.

ఇప్పటికీ లక్షల కుటుంబాలు పేదరికంలోనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం నేటికీ ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది కటిక పేదరికంలోనే ఉన్నారు. విద్య, వైద్యం, పౌష్టికాహారం, తాగునీరు వంటి కనీస అవసరాలు కూడా తీరని పరిస్థితిలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితిని మార్చేందుకు, సమాజాన్ని శక్తివంతంగా చేసేందుకు పీ4 విధానాన్ని ప్రతిపాదించి నేడు విధాన పత్రాన్ని ఆవిష్కరిస్తున్నాను. తమ శక్తి యుక్తులతో, ప్రభుత్వ పాలసీతో సమాజంలో అత్యున్నత స్థానాలకు చేరుకున్న 10 శాతం మంది ప్రజలు...అట్టడుగున ఉన్న 20 శాతం మంది ప్రజలకు చేయూతనిచ్చి పైకి తేవాలని కోరుతున్నాను. పేద వర్గాల చదువులకు, ఉపాధి అవకాశాలకు, నైపుణ్యం పెంచేందుకు ఒక పద్ధతి ప్రకారం చేయూతనిస్తే వారి కుటుంబాలు నిలబడతాయి. సమాజంలో వెనుకబడిన వర్గాలకు అవసరమైన నాలెడ్జ్, సాంకేతికతను అందించి మార్గ నిర్దేశనం చేసి వారి జీవితాల్లో వెలుగులు తేవచ్చు. ఎవరు ఎక్కడ స్థిరపడినా వారి మాతృ భూమిలో ఒక వ్యక్తికో, ఒక కుటుంబానికో, ఒక సమూహానికో, ఒక గ్రామానికో, ఒక ప్రాంతానికో చేయూతను అందించి వారి జీవన ప్రమాణాలు పెంచవచ్చు. సమాజంలో తమకు లభించిన అవకాశాలను అందిపుచ్చుకుని ఆయా రంగాల్లో అగ్రస్థానాల్లో ఉన్నారు. అలాంటి వాళ్లు సమాజానికి తమవంతు తిరిగి ఇచ్చేందుకు ఆలోచనలు అమలు చేయాలి. ఉన్నత స్థానాల్లో ఉన్న వాళ్లు, ఎన్ఆర్ఐలు తమకు తెలిసిన పేదలకు మెంటర్‌గా ఉండడం, అవకాశాలు కల్పించడం, అండగా ఉండడం ద్వారా సమాజంలో పెనుమార్పులు తీసుకురావచ్చు. నాడు జన్మభూమి స్ఫూర్తితో చేపట్టిన కార్యక్రమాలు గ్రామాల్లో అద్భుత ఫలితాలను ఇచ్చాయి. నాడు ఇచ్చిన పిలుపుతో ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి అనేక గ్రామాల రూపురేఖలు మార్చారు. నేడు అదే స్ఫూర్తితో అట్టడుగున ఉన్న పేదలకు అవకాశాలు కల్పించి వారిని పైకి తెచ్చేందుకు ముందుకు రావాలని పిలుపునిస్తున్నాను. పేదరికం లేని సమాజం మా నినాదం, మా విధానం. ప్రగతికి ప్రతిబంధకంగా ఉన్న పేదరికాన్ని రూపుమాపడం మా లక్ష్యం. ప్రభుత్వం చేసే కార్యక్రమాలతో పాటు ప్రజలు కూడా భాగస్వాములు అయితే ఈ లక్ష్యాన్ని చేరుకోవచ్చు. రాష్ట్ర ప్రజలతో పాటు పండుగకు సొంత ఊళ్లకు వచ్చిన ప్రతి ఒక్కరు దీనిపై చర్చించాలని కోరుతున్నాను. పొరుగువారికి సాయం చేయడం ద్వారా మీరు సాధించిన విజయానికి సార్థకత చేకూరుతుంది. పీ4 విధానంపై ప్రతి ఒక్కరి సలహాలు, అనుభవాలు, ఆలోచనలు, సూచనలు తీసుకునేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీని కోసం ప్రత్యేకంగా ఒక పోర్టల్ తీసుకువచ్చి 30 రోజుల పాటు ప్రతి ఒక్కరి ఆలోచనలు స్వీకరిస్తాం. ప్రజల భాగస్వామ్యంతో జీరో పావర్టీ లక్ష్యాన్ని చేరుకుందాం. తెలుగు జాతిని నెంబర్ 1 చేసే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై కలిసి రావాలని ప్రజలను వినమ్రంగా కోరుతున్నాను. పేదల జీవితాలు మార్చే కార్యక్రమంలో నేను సైతం అని ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా సంక్రాంతి రోజున సంకల్పం తీసుకోవాలని కోరుతున్నాను. తద్వారా ఆరోగ్య, ఆనంద, అభివృద్ధి ఆంధ్రప్రదేశ్‌ను సాధిద్దాం.

# మూలాలను మరవొద్దు : వెంకయ్య



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మన మూలాలను మరచిపోకూడదని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు చెప్పారు. మన మూలాల్లో గొప్ప సంస్కృతి ఉందని, గొప్ప సామాజిక, ధార్మిక విలువలున్నాయని అన్నారు. ఆదివారం ఆయన హైదరాబాద్ అజీజ్ నగర్ వద్ద ఉన్న ద వెన్యూ ఫంక్షన్ హాల్ లో స్వర్ణభారత్ ట్రస్ట్ నిర్వహించిన సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్నతల్లిని, జన్మభూమిని, మాతృ ఎదేశాన్ని మరవకూడదు. మనం తెలుగువారం. తెలుగులోనే మాట్లాడుకుందాం. ఇంగ్లిష్ భాష నేర్చుకోవచ్చు, ఆ భాషలో మాట్లాడవచ్చు. కానీ ఇంగ్లిష్ వారిలా మారవద్దు. వారి సంస్కృతికి బానిసలు కావద్దు. అని స్పష్టం చేశారు. పండగలు సమైక్యతా భావాన్ని బోధిస్తాయని శ్రీ వెంకయ్యనాయుడు చెప్పారు. సంక్రాంతి పండగ అంటే ప్రకృతిని పూజించే, ప్రకృతిని ఆరాధించే, ప్రకృతిని ప్రేమించే పండగ అని అన్నారు. చీమలకు చక్కెర పెట్టి, పశువులకు దండం పెట్టే సంస్కృతి మనది. ఆ సంస్కృతిని మరవద్దు. అని సూచించారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే రోజే సంక్రాంతి అని, సూర్యుడే మన జీవితానికి వెలుగు అని శ్రీ వెంకయ్యనాయుడు చెప్పారు. ఉదయం తలుపు తీయగానే సూర్యుడి కిరణాలతో ఇంట్లోకి వెలుగు వస్తుంది. అలాగే సూర్యుడితో మన జీవనం మమేకమయితే మన జీవితంలోకి వెలుగులు వస్తాయి. పిల్లలందరూ సూర్యోదయానికి పూర్వమే నిద్ర లేవడం అలవాటు చేసుకోవాలి. సూర్యరశ్మి వంటికి తగలాలి. అని చెప్పారు. అందరూ సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాలని, అప్పుడు అంతా మంచే జరుగుతుందని అన్నారు. సంక్రాంతి సందర్భంగా మన ముందు తరాలకు సంస్కృతీ సంప్రదాయాలను చేరవేసేందుకు, మన పెద్దల వైభవాన్ని తెలియజేసేందుకు ప్రతి ఒక్కరూ 10 అంశాల మీద దృష్టి పెట్టాలన్నది నా ఆకాంక్ష.

# తొక్కిసలాట బాధితులకు పరిహారం అందచేత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైకుంఠ ఏకాదశి సర్వదర్శనం టోకెన్ల జారీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన ఏడుగురు బాధితులకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పరిహారం అందజేశారు. తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడ్డ అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం నరసాపురం గ్రామానికి చెందిన ఎస్.తిమ్మక్కకు, విశాఖపట్నం జిల్లా గోపాలపట్నంకు చెందిన పీ.ఈశ్వరమ్మకు రూ.5లక్షలు, అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం నరసాపురం గ్రామానికి చెందిన కే.నరసమ్మ, పీ.రఘు, కే.గణేశ్, పీ.వెంకటేశ్, చిన్న అప్పయ్యకు రూ.2లక్షల చొప్పున పరిహారం చెక్కులను అందించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు బాధితులకు పరిహారం అందజేస్తున్నామన్నారు. మృతుల కుటుంబాలకు స్థానిక ఎమ్మెల్యేతో కలిసి రూ.25 లక్షల పరిహారం అందజేస్తామని చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. అలాగే మృతుల్ కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇప్పించడం కోసం వివరాలు సేకరిస్తారని వెల్లడించారు. మృతుల కుటుంబాల పిల్లలను చదివించేందుకు కూడా వివరాలు తీసుకుంటారని తెలిపారు.

# స్కూలు కాంప్లెక్స్‌ల కుదింపు

● రెండు వేల వరకు రద్దు ? ● వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విద్యా బుద్ధులు నేర్పించే వారికి ఎప్పటికప్పుడు సబ్జెక్ట్ పై పట్టు పెంచుకునేందుకు ఏర్పాటు చేసిన స్కూలు కాంప్లెక్స్ ల సంఖ్యను తగ్గించాలనే ఆలోచనకు ప్రభుత్వం వచ్చింది. ప్రస్తుతం 6 వేల వరకు ఆంధ్రప్రదేశ్ లో స్కూలు కాంప్లెక్స్ లు ఉన్నాయి. ఈ స్కూలు కాంప్లెక్స్ ల్లో విద్యార్థులు సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటోంది. స్కూలు కాంప్లెక్స్ లను ఎ, బి, కేటగిరీలుగా ప్రభుత్వం విభజించింది. ఒక్కో కేటగిరీ కింద ఎన్ని కాంప్లెక్స్ లు ఉంచాలనేది ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు స్కూల్ కాంప్లెక్స్ లు తగ్గించడం వల్ల ఖర్చులు బాగా తగ్గుతాయనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

**స్కూలు కాంప్లెక్స్ లు అంటే ఏమిటి?**

స్కూలు కాంప్లెక్స్ లు అనేవి ఉపాధ్యాయ వర్గాల వారికి మాత్రమే తెలుసు. వీటి గురించి విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు అవసరం లేదు. ఒక హైస్కూలులో అన్ని సౌకర్యాలు ఉండే వెంగా చర్యలు తీసుకోవాలి. అంటే ల్యాబ్ లు, గ్రాంథాలయాలు, ఉండాలి. అన్ని రూముల వద్దకు మంచి నీటి సౌకర్యం, పరిశుభ్రమైన బాత్ రూములు, మూత్రశాలలు, గ్రౌండ్, విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేసేందుకు డైనింగ్ హాలు వంటి సౌకర్యాలు ఉండాలి. ఉపాధ్యాయులకు ఎప్పటికప్పుడు తమ సబ్జెక్ట్ పై పట్టు సాధించేందుకు శిక్షణ ఉంటుంది. ప్రస్తుతం స్కూల్ కాంప్లెక్స్ లు 6వేల వరకు ఉన్నాయి. ఈ సంఖ్యను 4,034కు తగ్గిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని కారణంగా ప్రభుత్వం ట్రైనింగ్ ఖర్చును తగ్గించుకునే అవకాశం ఉంది. అంతే కాని ఉపాధ్యాయులకు కానీ, విద్యార్థులకు కానీ ప్రయోజనం అంటూ ప్రత్యేకంగా ఏమీ ఉండదు. ఈ విధంగా మార్చడం వల్ల క్లస్టర్ ల సంఖ్యను కూడా తగ్గించేందుకు అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం క్లస్టర్ ఇన్ఛార్జ్ లుగా బీఈడీ పూర్తి చేయని వారు కూడా ఉన్నారు. వీరికి కన్సాలిడేటెడ్ పేమెంట్ ఇస్తున్నారు. తమకంటే తక్కువ చదువుకున్న వారు తమపై పెత్తనం చెలాయించడం ఏమిటనే భావం కూడా చాలా మంది ఉపాధ్యాయుల్లో ఉంది. నిజానికి క్లస్టర్ వ్యవస్థ అవసరం లేదు. ఎందుకంటే ప్రస్తుతం ఇద్దరు ఎంఈవోలు ఉన్నారు. క్లస్టర్లలో ఉండే వారు స్కూల్స్ కే వెళ్లి వారు ఇచ్చే వివరాలు తీసుకొచ్చి ఎంఈవోకు ఇవ్వడం మాత్రమే చేస్తున్నారు. స్కూళ్లలో టీచర్లు సెలవులో ఉంటే క్లస్టర్ ఇన్ఛార్జ్ అవసరమైనప్పుడు స్కూల్లో పాఠాలు కూడా చెప్పాలి. బీఈడీ కూడా పూర్తి చేయని వారు క్లస్టర్ ఇన్ చార్జ్ లుగా ఉన్నప్పుడు వారికి చదువు చెప్పే కెపాసిటీ కూడా అంతగా ఉండదని టీచర్లు అంటున్నారు.

**డిప్యూటీ ఎంఈవో వ్యవస్థను రద్దు చేసే అవకాశం**

వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు డిప్యూటీ ఎంఈవో వ్యవస్థను ప్రవేశపెట్టింది. గతంలో మండలానికో విద్యాశాఖ అధికారి మాత్రమే ఉండే వారు ప్రస్తుతం ఇద్దరు ఉన్నారు. ఇద్దరు ఉండటం వల్ల ఉపయోగం లేదని ప్రభుత్వం భావిస్తోంది. త్వరలోనే డిప్యూటీ ఎంఈవో వ్యవస్థను రద్దు చేసేందుకు విద్యాశాఖ మంత్రి లోకేషన్ నిర్ణయించినట్లు సమాచారం.

# సీఎం సహాయ నిధి ద్వారా అనారోగ్య బాధితులకు చెక్కుల పంపిణీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ గారు నేడు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (ఎంఆర్ఎఫ్) ద్వారా 6 మంది అనారోగ్య బాధితులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం వివిధ రకాల సహాయ కార్యక్రమాలను ప్రవేశపెట్టి, అనారోగ్య బాధితుల్కు సహాయం అందించేందుకు ఎప్పుడూ కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను తెలుసుకొని, ఆపత్కాలంలో వారికి మద్దతుగా నిలవడానికి నిరంతరం సంకల్పబద్ధంగా పనిచేస్తోంది. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు అనారోగ్య బాధితులు సహాయం పొందడంపై ప్రాధాన్యత ఇస్తూ, ఎంఆర్ఎఫ్ ద్వారా ఎంతోమంది ప్రజలకు సాయం అందిస్తున్నాం అని మంత్రి తెలిపారు.

# వివేకానంద పలుకులు నవతరానికి స్ఫూర్తి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తన ప్రసంగాలతో భారత్ సహా ప్రపంచం అంతటా ఆలోచనలు రేకెత్తించిన అపూర్వ వాణి శ్రీ స్వామి వివేకానంద.ను మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. ఆయన పలుకులు నవతరానికి స్ఫూర్తిదాయకం. అనుసరణీయమన్నారు. అందుకే ఆయన జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.. వివేకానందుల వారి మార్గదర్శనంలో యువత ఆధునిక భారత నిర్మాణం కోసం కృషి చేయాలని,. ఆయన సూచించినట్టు ఆత్మ విశ్వాసం, సరైన ఆలోచనతో భారత్ జాతిని ముందుకు నడపంలో, ప్రగతి బాటను వేయడంలో యువత ఇతర దేశాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు.

## తిరుచానూరులో పైప్ లైన్ ద్వారా

# ఇంటింటికీ గ్యాస్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి :ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు తిరుపతి జిల్లా తిరుచానూరులో పర్యటించారు. తిరుచానూరులో ఇంటింటికీ పైప్ లైన్ ద్వారా నేచురల్ గ్యాస్ సరఫరాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, సీఎన్ జీ వాహనాలను కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, కాలుష్య రహిత సమాజం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ఇంధనం విషయంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని అన్నారు. స్వచ్ఛమైన పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్ అందిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే ఐదు రాష్ట్రాల్లో ఏజీ అండ్ పి ప్రథమ్-థింక్ గ్యాస్ సరఫరా అమల్లో ఉందని తెలిపారు. పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్ సరఫరాకు 2014-19 మధ్యే ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చంద్రబాబు వెల్లడించారు. 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందించినట్టు వివరించారు. ఇంటింటికీ గ్యాస్ సరఫరా కోసం 5 కంపెనీలను సంప్రదించామని చెప్పారు. గ్యాస్ పైప్ లైన్ ను మొదట రాయలసీమ జిల్లాలకు విస్తరిస్తామని తెలిపారు.ఏపీకి పుష్కలంగా సహజ వనరులు ఉన్నాయని, ఏపీలో ఉత్పత్తి అయ్యే గ్యాస్ ను ఇతర రాష్ట్రాల్లో వాడుతున్నారని పేర్కొన్నారు. క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ దిశగా ప్రపంచం అడుగులు వేస్తోందని, ఏపీ త్వరలోనే గ్రీన్ ఎనర్జీ హబ్ గా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రీన్ ఎనర్జీతో అనేక ఉపయోగాలు ఉన్నాయని, భవిష్యత్ లో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తుల ఎగుమతి కూడా చేస్తామని చెప్పారు.

# సంక్రాంతికి రూ.6,700 కోట్ల బకాయిల విడుదల

● రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



అమరావతి, జనవరి 11: ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సంక్రాంతి కానుకగా వివిధ వర్గాలకు చెందిన బిల్లుల బకాయిలు రూ.6,700 కోట్ల విడుదలకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. శనివారం ఉండవల్లిలో ఆర్థిక శాఖ పై ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సుదీర్ఘ సమీక్ష అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్ పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు మరియు పెండింగ్ బిల్లుల విడుదలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దాదాపు 3 గంటల పాటు సమీక్ష నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకున్నారు అని ఆయన తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, పోలీసులు, చిన్న చిన్న కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు మరియు అమరావతి రైతులకు కౌలు బకాయిలు మొత్తము రూ.6,700 కోట్ల విడుదల చెల్లింపు కు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు అన్నారు. ఇందులో ఉద్యోగుల జిపిఎఫ్ , సరెండర్ లీవ్, సిపిఎస్ బకాయిలు మొత్తము రూ .1300 కోట్లు విడుదల చేస్తున్నట్టు ఆయన తెలిపారు. జీపీఎఫ్ బకాయిలు రూ.519 కోట్లు, పోలీస్ సరెండర్ లీవ్ బకాయిలు రూ.214 కోట్లు, సిపిఎస్ బకాయిలు రూ.300 కోట్లు, టీ డి ఎస్ బకాయిలు రూ.265 కోట్లు విడుదల చేస్తున్నామన్నారు. 6.50 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చే విధంగా ఫీజు రీయింబర్స్మెంట్ మరియు ఎస్సీ ఎస్టీ స్కాలర్షిప్ బకాయిలు రూ.788 కోట్లు, విద్యుత్ శాఖ రాయితీ బకాయలు రూ.500 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ బకాయిలు రూ .400 కోట్లు, డ్రగ్స్ మరియు మెడిసిన్స్ బకాయిలు రూ .100 కోట్లు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల ఎంతో మంది చిన్నచిన్న కాంట్రాక్టర్లు కనీసం రూ .5 10 లక్షల లోపు బిల్లులు కూడా అందకుండా పలు ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ఆ విధంగా ఇబ్బంది పడుతున్న 26 వేల మందికి లబ్ధి చేకూర్చే విధంగా రూ .586 కోట్లు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. 651 ఎమ్మెస్ ఎం ఈ లకు మరియు మరో 6000 మంది మైక్రో ఎంటర్ప్రెన్యూర్లకు లబ్ధి చేకూర్చే విధంగా రూ. 90 కోట్ల పెండింగ్ బకాయిలను విడుదల చేస్తున్నామన్నారు. అదేవిధంగా అమరావతి రాజధానికి, గన్నవరం ఎయిర్పోర్ట్ కు భూములు ఇచ్చిన రైతుల కౌలు బకాయిలు రూ .241 కోట్ల చెల్లింపుకు విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక స్థితి చిన్నాభిన్నం అయ్యిందని, అటువంటి పరిస్థితులను చక్కదిద్ది రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారాన్నారు. ఒకవైపు రూ .10 లక్షల కోట్ల బకాయిలు మరియు వాటిపై ప్రతిరోజూ వడ్డీ చెల్లించడంతోపాటు మరో రూ .1.30 వేల కోట్ల బకాయిల ఒత్తిడి ప్రభుత్వంపై ఉందన్నారు. వీటికి తోడు గత ప్రభుత్వం 60: 40 వాటాతో అమలు చేయాల్సిన 94 కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించి కేంద్ర వాటాను పొంది రాష్ట్ర వాటాను చెల్లించకపోవడం వల్ల ఆ పథకాలన్నీ నిలిచిపోవడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి రూ .6000 కోట్లను కేంద్రానికి జమ చేసి 73 కేంద్ర ప్రాయోజిత పథకాలను వునరుద్ధరించడం జరిగిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వునరుద్ధరించేందుకు కూటమి ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నిస్తున్నట్లు మంచి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## రేణిగుంట ఎయిర్ పోర్టులో

# చంద్రబాబుతో టీటీడీ చైర్మన్ భేటీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ తిరుపతి జిల్లాలో పర్యటించారు. రేణిగుంట విమానాశ్రయంలో సీఎం చంద్రబాబును టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు కలిశారు. చంద్రబాబుకు స్వాగతం పలికిన అనంతరం... ఆయనతో పలు అంశాలపై చర్చించారు. ఇటీవల తిరుపతిలో టోకెన్ జారీ కేంద్రాల వద్ద తొక్కిసలాటలో మరణించిన భక్తుల కుటుంబాలకు, క్షతగాత్రులకు పరిహారం అందించేందుకు పాలకమండలి సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశామని చంద్రబాబుకు వివరించారు. బాధితులకు పరిహారం అందిస్తున్న విషయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడికి పలు సూచనలు చేశారు. సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. టీటీడీలోని అన్ని అంశాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని బీఆర్ నాయుడికి ప్రత్యేకంగా సూచించారు.

# ఏపీ క్రీడాభివృద్ధికి నిధులు కేటాయించండి

● నేషనల్ యూత్ డే ఫెస్టివల్‌లో ప్రధాని మోడీని కలిసిన ఎంపీ హరీష్ బాలయోగి, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ● ఏపీలో క్రీడారంగం అభివృద్ధి ● యూత్ హాస్టల్స్ ఏర్పాటు, ఏపీకి నిధులు కేటాయించాలని వినతి ● ఎంపీ హరీష్, శాప్ చైర్మన్ రవినాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్లోని యువతను క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలవైపు ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమని అమలాపురం ఎంపీ, సెంట్రల్ స్పోర్ట్స్ పార్లమెంటరీ సభ్యులు జీఎమ్ హరీష్ బాలయోగి, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ప్రధాని నరేంద్రమోడీకి విన్నవించారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఆదివారం జరిగిన నేషనల్ యూత్ డే ఫెస్టివల్లో ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ప్రధాని మోడీని కేంద్ర క్రీడాశాఖామంత్రి మన్సుక్ మాండవీయ, ఎంపీ హరీష్ కలిసి శాప్ చైర్మన్ రవినాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర క్రీడాశాఖ మంత్రి మాండవీయ ఆహ్వానం మేరకు వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్-2025 కార్యక్రమానికి ఏపీ నుంచి 68 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రధాని మోడీతోపాటు కేంద్ర మంత్రి మాండవీయకు ఏపీలో క్రీడారంగం అభివృద్ధికి కేంద్రం సహకరించాలని ఎంపీ హరీష్, శాప్ చైర్మన్ రవినాయుడులు వినతిపత్రం అందజేశారు. గతంలో ఏపీలోని క్రీడాకారులకు యూత్ హాస్టల్స్ ప్రయోజనకరంగా ఉండేవని, ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరుకోవడంతో మరుగునపడ్డాయని, క్రీడాకారులకు వసతి సదుపాయం లేక ఇబ్బందిపడుతున్నారని ప్రధాని మోడీకి వివరించారు. క్రీడాకారుల ప్రయోజనార్థం ఆంధ్రప్రదేశ్లోని అన్ని జిల్లాల్లోనూ యూత్ హాస్టళ్లను నిర్మించాలని ఎంపీ హరీష్, శాప్ చైర్మన్ రవినాయుడు ఆకాంక్షించారు. అలాగే ఆంధ్రప్రదేశ్లోని యువతను క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలవైపు ప్రోత్సహించేందుకు కేంద్రం సహకరించాలని, ఏపీలో క్రీడలను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించాలని వారు కోరారు.

**కేంద్ర విద్యాశాఖ మంత్రిని కలిసిన శాప్ ఛైర్మన్..**

న్యూఢిల్లీలో జరిగిన నేషనల్ యూత్ డే ఫెస్టివల్లో భాగంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ గారిని అమలాపురం ఎంపీ, సెంట్రల్ స్పోర్ట్స్ పార్లమెంటరీ సభ్యులు శ్రీ జీఎమ్ హరీష్ బాలయోగితో కలిసి శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీలో విద్యాశాఖ మరియు క్రీడాశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్కు శాప్ ఛైర్మన్ రవినాయుడు వివరించారు.



స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఉండవల్లి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

## మరోసారి ఎమ్మెల్యే దానం నాగేందర్ హాట్ కామెంట్స్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. తాను ఏది మాట్లాడినా కూడా సెన్సేషన్ అవుతుందన్నారు. ఈ కార్ రేసు వల్ల హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందనే తాను చెబుతున్నానని, అలాఅని అవినీతి కాలేదని తాను చెప్పలేదన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. హైడ్రా వల్ల ప్రభుత్వానికి డ్యామేజ్ అయిందని మళ్లీ చెప్తున్నాను.. మూసిపై కంటి తుడుపు చర్యల్లాగా ఒక్కరోజు మూసి నిద్ర చేశారని.. వారు నిద్ర చేయడానికి వెళ్లే ముందే ఏసీలు పెట్టించుకుని పడుకున్నారని విమర్శించారు. వారి ఇళ్ళల్లో చేసిన జొన్న రెట్టెలు తినకుండా.. కిషన్ రెడ్డి బయట నుండి ఇడ్లీలు తెప్పించుకుని తిన్నారని అన్నారు. తాను ఫైటర్‌నని, ఉప ఎన్నికకు బయపడనని.. ఎప్పుడో జరిగిన అంశంపై స్టేట్‌మెంట్ కూడా ఇచ్చానన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భోగి,మకర సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రైతు రుణమాఫీ, సకాలంలో ధాన్యం కొనుగోళ్లు, సన్నాలకు 500 రూపాయల బోనస్ తదితర కార్యక్రమాలతో పాటు ఈ ఏడాది నుంచి రైతులు, వ్యవసాయ కూలీలకు అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, పేద ప్రజలకు ఉద్దేశించిన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక తదితర కార్యక్రమాలతో వ్యవసాయ కుటుంబాలతో పాటు అన్ని వర్గాల ప్రజల్లో సంతోషం వెల్లివిరుస్తున్నదని మంత్రి సురేఖ అన్నారు. తెలంగాణ రాష్ట్రం భోగభాగ్యాలతో, సిరిసంపదలతో సమృద్ధిగా వర్ధిల్లాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు. పతంగులను ఎగరవేసే సమయంలో చైనా మాంజాను వాడి పశుపక్ష్యాదులకు హాని కలిగించవద్దని మంత్రి యువతను కోరారు. ఉత్తరాయణ పుణ్యకాలంలో అంతా మంచి జరగాలని మంత్రి సురేఖ భగవంతుని ప్రార్థించారు.

# ప్రపంచంతో పోటీ పడదాం

● త్వరలో స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తాం ● యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం
● తెలంగాణకు ఏపీ, అమరావతితో పోటీ కాదు ● రాజకీయాల్లో సిద్ధాంత పరమైన రాజకీయాలు లోపించాయి
● విద్యార్థి రాజకీయాలను తెలంగాణలో ప్రోత్సహించాలి ● విద్యాసాగర్ రావు రాసిన ఉనిక పుస్తకావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: త్వరలో తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 35 ఏళ్ల విద్యార్థి దశ నుంచి సీఎం స్థాయి వరకు ఉన్న పెద్దలను కలవడానికి ఈ వేదిక ఉపయోగపడిందని అన్నారు. విద్యాసాగర్ రావు రాసిన ఉనిక పుస్తకావిష్కరణ సభ హైదరాబాద్‌లో ఇవాళ(ఆదివారం) జరిగింది. ఈ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. నేడు యూనివర్సిటీలు ఉనికి కోల్పోయే విధంగా ఉన్నాయన్నారు. తాను సీఎం అయ్యాక యూనివర్సిటీల్లో వైస్ ఛాన్సలర్లను నియమించామని తెలిపారు. యూనివర్సిటీలకు తిరిగి పూర్వ వైభవం రావాలని చెప్పారు. తెలంగాణ ఉద్యమానికి ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు కారణమని అన్నారు. విద్యార్థి దశలో చైతన్యం లేకపోవడంతోనే పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయన్నారు. విద్యార్థి రాజకీయాల్లో సిద్ధాంత పరమైన రాజకీయాలు లోపించాయని అన్నారు. విద్యార్థి రాజకీయాలను తెలంగాణలో ప్రోత్సహించాలన్నారు. విద్యార్థి రాజకీయాలు లేకపోతే చైతన్యం కోల్పోతామని చెప్పారు. అసెంబ్లీలో సీఎంకు ఎంత సమయం మైక్ ఇస్తారో ప్రధాన ప్రతిపక్ష నేతకు అంతే సమయం మైక్ ఇస్తారని తెలిపారు. ప్రభుత్వం అంటే పాలకపక్షం,ప్రతిపక్షం కలిసి ఉంటాయని స్పష్టం చేశారు. ఉమ్మడి ఏపీలో బీజేపీ ప్రాతినిధ్యం చాలా తక్కువ కానీ బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో విషయాలు లేవనెత్తారని గుర్తుచేశారు. కమ్యూనిస్టులు ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడేవారని అన్నారు. అసెంబ్లీ వాయిదా పడితే పాలక పక్షం, ప్రతిపక్షం చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకునే వాళ్లమన్నారు. తాను సీఎం అయ్యాక 13 నెలల్లో ప్రతిపక్ష ఎమ్మెల్యేలనుసభలో నుంచి బహిష్కరించలేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎం అయ్యాక ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు కట్టారన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తానని స్పష్టం చేశారు. తనకు ఎలాంటి భేషజాలు లేవని చెప్పారు. హైదరాబాద్ విశ్వనగరంలా మారాలంటే రీజినల్ రింగ్ రోడ్డు కావాలని చెప్పారు. హైదరాబాద్‌కు రీజినల్ రింగ్ రైల్ కావాలని మోదీనిఅడిగానని గుర్తుచేశారు. ఆటో మొబైల్ ఇండస్ట్రీని తెలంగాణకు తీసుకు రావాలని తాము అనుకుంటున్నామన్నారు. "తెలంగాణ ప్రపంచంతో పోటీ పడాలి. తెలంగాణకు ఏపీ,అమరావతితో పోటీ కాదు. తమిళనాడు,కర్ణాటకలో మెట్రో రైలుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. తెలంగాణకు మెట్రో అనుమతులు కేంద్రం ఇవ్వాలి. సమస్య వస్తే తమిళనాడులో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒక్కటి అవుతాయి. తెలంగాణలో అదే సంప్రదాయం ఉండాలి. తెలంగాణలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. యూనివర్సిటీ నడవడానికి రూ. 600 కోట్ల కార్పస్ ఫండ్ పెట్టాము. సి.ఎస్.ఆర్ ఫండ్స్ తో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం చేస్తున్నాం. సౌత్ కొరియాకు 33 ఒలింపిక్ పతకాలు వచ్చాయి. స్పోర్ట్స్ యూనివర్సిటీ నుంచి సౌత్ కొరియాలో 16 పతకాలు వచ్చాయి" అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

### నేను రచయితను కాను

● ఏడాది పాటు జైల్లో ఉండి రచనలు రాశా
● గవర్నర్‌గా ఉన్నప్పుడు ఉనికి పుస్తకం రాశా
● విద్యాసాగర్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు

తాను రచయితను కాదు... తనకు రచనలు రావు అని మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు తెలిపారు. తాను సంవత్సరం పాటు జైల్లో ఉండి రచనలు రాశానని గుర్తుచేసుకున్నారు. తాను గవర్నర్‌గా ఉన్నప్పుడు ఉనికి పుస్తకం రాశానని తెలిపారు. విద్యాసాగర్ రావు రాసిన ఉనిక పుస్తకావిష్కరణ సభ హైదరాబాద్‌లో ఇవాళ(ఆదివారం) జరిగింది. ఈ సభలో చెన్నామనేని విద్యాసాగర్ రావు పాల్గొని మాట్లాడారు. ఇప్పుడు గవర్నర్‌గా తన అనుభవాలతో ఉనిక అనే పేరుతో పుస్తకం వచ్చిందని అన్నారు. ఆర్.ఎస్.ఎస్ నుంచి గవర్నర్ వరకు తన అనుభవాలతో పుస్తకం ఉందని వివరించారు. ఈ వేదికపై మూడు రంగులు కనపడుతున్నాయని.. దీనికి కారణం సీఎం రేవంత్ రెడ్డి అని తెలిపారు. తాను గవర్నర్‌గా ఉన్నప్పుడు ముగ్గురు ముఖ్యమంత్రులు తనకోసం వేచి చూశారని గుర్తుచేశారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని నేను రిసీవ్ చేసుకున్నానని చెప్పారు. శ్రీపాదరావు తనకు అత్యంత సన్నిహితులు అని చెప్పారు. మర్రి చెన్నారెడ్డి డైనమిక్ లీడర్ అన్నారు. తాను బీజేపీలో ఉన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టుకు శ్రీపాదరావు పేరు పెట్టాలని కోరానని అన్నారు. ఎప్పటికైనా ప్రధాని అవుతావని వాజ్ పాయ్‌ను నెహ్రూ అన్నారని గుర్తుచేశారు.




## మీలో ఉన్న శక్తిని గుర్తించండి

● అపజయాలకు కుంగిపోవొద్దు ● ఆత్మ విశ్వాసంతో అడుగు ముందుకేయండి ● మీ ఆలోచన తీరే విజయానికి దారి చూపుతుంది
● జాతీయ యువజన దినోత్సవంలో ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అపజయాలకు కుంగిపోవొద్దని మీలో ఉన్న శక్తిని గుర్తించి ఆత్మ విశ్వాసంతో అడుగు ముందుకేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు యువతకు సూచించారు. స్వామి వివేకానంద బోధనలను స్ఫూర్తిగా తీసుకుని లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఆదివారం దోమల్ గూడలోని రామకృష్ణ మఠ్ లో నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరై యువతకు దిశా నిర్దేశం చేశారు. నేటి తరం యువత చిన్న చిన్న సమస్యలకే కుంగిపోతుంది. ఒక అపజయం ఎదురైతే చాలూ మా వల్ల ఏదీ కాదేమోననే నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్లే ప్రయాణంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతుంటాయి. వాటన్నింటిని ఎదుర్కొని ముందుకు సాగితేనే విజయం దక్కుతుందని తెలుసుకోవాలి. యువత తలుచుకుంటే సాధించలేనిదంటూ ఏదీ లేదు' అని అన్నారు. మీ ఆలోచన తీరే మిమ్మల్ని విజయం వైపు నడిపిస్తుంది. మీ తల్లిదండ్రులు, గురువులు.. ఇలా ఎవరో ఒకరు వచ్చి చేయి పట్టి నడిపిస్తారనే భావన నుంచి బయటకు రండి. మీ జీవితాన్ని మీరే తీర్చిదిద్దుకోవాలి. క్రమ శిక్షణ, నిరంతర శ్రమ, పాజిటివ్ థింకింగ్ ను అలవర్చుకోవాలి. శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారు కావాలి' అని సూచించారు. ఈ దేశానికి మీరే నిజమైన ఆస్తి. నేను బాగుంటే చాలూ అనే స్వార్థంతో కాకుండా దేశం కోసం.. సమాజం కోసం ఆలోచించండి. మీ చుట్టూ ఉన్న వారికి సాయం చేయండి. అప్పుడే జీవితానికి సార్థకత చేకూరుతుంది. ఆధ్యాత్మిక, మానవత విలువలను అలవర్చుకోండి. మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించండి అని సూచించారు. యువతను జాగృతం చేసి సన్మార్గం వైపు నడిపించేందుకు రామకృష్ణ మఠ్ చేస్తున్నకృషి అభినందనీయం. యువతలో జాతీయ భావాన్ని పెంపొందిస్తూ.. వారిలో దాగి ఉన్న శక్తిని వెలికి తీస్తుంది. నేను చదువునే రోజుల్లో ఇక్కడికి అనేక సార్లు వచ్చాను. ఉమ్మడి ఏపీలో మంత్రిగా ఉన్నప్పుడు వచ్చాను. ఇప్పుడు వచ్చాను. ఇక్కడికొచ్చిన ప్రతిసారి నాలో ఒక పాజిటివ్ ఎనర్జీ వస్తుంది. ఆ ఎనర్జీ నన్ను నా లక్ష్యం వైపుకు నడిపిస్తుంది' అని వివరించారు. కార్యక్రమంలో తులక్ మ్యాగజైన్ ఎడిటర్ గురుమూర్తి, రామకృష్ణ మఠ్ అధ్యక్షుడు స్వామి బోధమయానందా జీ తదితరులు పాల్గొన్నారు.



పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడమే

# ప్రజా ప్రభుత్వం లక్ష్యం

● తిమ్మాజిపేట (మం) పోతిరెడ్డిపల్లిలో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి ● హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: నాగర్ కర్నూల్ జిల్లాలోని తిమ్మాజీపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ హాజర్యారు. సబ్ స్టేషన్ శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడమే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. ఐదు సంవత్సరాల్లో పాలమూరు జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం లక్ష కోట్లు ఖర్చు చేస్తుందని, పాలమూరు జిల్లాకు త్రాగు, సాగు నీరు అందించడానికి కృష్ణా నదిలో ఉన్న ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవడానికి ఎంత ఖర్చు చేయడానికి అయినా ప్రజా ప్రభుత్వం వెనుకాడదన్నారు భట్టి విక్రమార్క. రూ. 38వేల కోట్ల తో మొదలుపెట్టిన పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని గాలికి వదిలేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వమని, ఈ ఐదు సంవత్సరాల్లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి 12 లక్షల ఎకరాలకు నీళ్లు పారిస్తామన్నారు. అంతేకాకుండా..'అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న ఉమామహేశ్వర, చిన్న కేశవ ఎత్తిపోతల ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధు ఇవ్వదని దుష్ప్రచారం చేసిన రాజకీయ నాయకుల చెంపలు చెల్లుమనే విధంగా రైతు భరోసా పెట్టుబడి పదివేల నుంచి 12 వేలకు పెంచుతూ ప్రజా ప్రభుత్వం రైతులకు ఇవ్వబోతున్నది. రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12,వేల రూపాయలు ఇస్తాం. ఈనెల 26 నుంచి ప్రక్రియ మొదలు కాబోతుంది. రైతులకు ఇస్తున్న ఉచిత కరెంటు సబ్సిడీ డబ్బులను రైతుల తరఫున ప్రభుత్వం ఏడాదికి రూ 12 వేల కోట్లు విద్యుత్తు శాఖకు చెల్లిస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఉచితంగా 200 యూనిట్ల కరెంటును గృహ జ్యోతి పథకం ద్వారా గత మార్చి ఒకటి నుంచి ఇస్తున్నాం. డిస్కంలో పై భారం పడకుండా ప్రజా ప్రభుత్వం ఆ డబ్బులను చెల్లిస్తున్నది. రైతులకు పంట నష్టపరిహారం చెల్లించడంతో పాటు పంట బీమా, రైతు బీమా ప్రీమియం డబ్బులను కూడా ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తున్నది.

పైరవీలు లేకుండా, దళారుల బెడద లేకుండా అవసరం ఉన్నచోట అడిగిన రైతులకు సకాలంలో ట్రాన్స్ఫార్మర్లు అందజేస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానిది. విద్యుత్ శాఖలో అత్యవసర సమస్యల పరిష్కారం కొరకు 1912 నెంబర్ను అందుబాటులోకి తీసుకువచ్చాం. రైతులకు, విద్యుత్ అవసరాలు ఉన్న వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా కావలసిన సామాగ్రిని రూపాయి ఖర్చు లేకుండా, ఎలాంటి పైరవీ లేకుండా అందజేయడానికి కావలసిన యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని ముందుకు పోతున్నాం. పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం లో భాగంగా నిర్మాణం చేపడుతున్న ప్రాజెక్టులకు 2013 భూ సేకరణ చట్టాన్ని తుంగలో తొక్కిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం. 123 జీవో కింద నిర్వాసితులకు ఎకరానికి ఐదు లక్షలు రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్న గత కేసీఆర్ సర్కార్. భూ సేకరణ నిధులను ప్రాధాన్యత క్రమంలో నిర్వాసితులకు విడుదల చేస్తాం. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని సంపూర్ణంగా అమలు చేస్తాం. సంక్రాంతి పండుగ తర్వాత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం పేదలకు 5 లక్షల రూపాయలు ఇవ్వబోతున్నది. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు నిర్మాణం చేయబోతున్నాం. మహిళలను కోటీశ్వరులుగా చేయాలని వడ్డీ లేని రుణాలు ఏడాదికి 20వేల కోట్లు, ఐదు సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయలు ఇస్తాం. వడ్డీ లేని రుణాలతో మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి. ఆర్థికంగా నిలదొక్కుకోవాలి. 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో మహిళలను భాగస్వామ్యం చేస్తున్నాం. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని మహిళలు ముందుకు పోవాలి. పాడి పరిశ్రమ ద్వారా ఎదగాలని మహిళలను ప్రోత్సహిస్తున్నాం. పాలమూరు జిల్లాలో యువత ఉపాధికి కావలసిన అన్ని సహాయ సహకారాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుంది. పాలమూరు జిల్లా ప్రజా ప్రభుత్వానికి ప్రీతి పాత్రం. పాలమూరు జిల్లా అభివృద్ధి చెందితే యావత్తు తెలంగాణ రాష్ట్రం సంతోషపడుతుంది. వచ్చే ఐదు సంవత్సరాల్లో పాలమూరు జిల్లాను అన్ని రంగాల్లో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది. సీఎల్పీ నేతగా పాదయాత్ర చేసిన సందర్భంగా ఈ గ్రామానికి వచ్చి ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చాను. ఆనాడు ఇచ్చిన మాట ప్రకారంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తున్నాము.' అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.

సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన

## రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( జనవరి 12): సూర్య దినపత్రిక వికారాబాద్ జిల్లా నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రజాభవన్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, కోట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, వికారాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ వి.సత్యనారాయణ, టిపిసిసి సోషల్ మీడియా సెక్రటరీ చామల రఘుపతి రెడ్డి, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగరాజు, సూర్య కోట్ పల్లి రిపోర్టర్ కృష్ణ తదితరులు ఉన్నారు.

# ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ పథకాలు

● అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు
● మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరోప్రతినిది: అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర బి సి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో హైదారాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు అధికారుల మంత్రి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి 10వ తేదీన జిల్లా కలెక్టర్లు రాష్ట్ర స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 4 పథకాల ప్రారంభోత్సవానికి సం.బంధించి సమీక్షా సమావేశం ముఖ్యమంత్రి నిర్వహించారన్నారు. హైదారాబాద్ కి సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ కానుక ఈ రెండు పథకాలు హైదారాబాద్, జీహెచ్ఎంసీ పరిధిలో లేనందున మిగతా రెండు కార్యక్రమాలు రేషన్ కార్డులు పంపిణీ ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారుల ఎంపిక చేయనున్నామన్నారు. ప్రతి లబ్దిదారులకి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రధాన లక్ష్యంగా సర్వే ఎంపిక జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ది జరిగేలా ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు. హైదరాబాద్ ప్రజలకు విజ్ఞప్తి చేసుకున్నా సర్వే అనంతరం కూడా అధికారులకు సమాచారం ఇవ్వచ్చన్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం అర్హులందరికీ న్యాయం చేస్తుందన్నారు. ప్రజలు రాజకీయ ప్రలోభాలుకు గురికావద్దన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డులు నిరుపేదలకు అందించేందుకు స్పష్టమైన నిర్ణయం తీసుకుందన్నారు. రేషన్ కార్డులు ఇవ్వడానికి కలెక్టర్ల సమావేశంలో ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుందని చెప్పారు. అన్ని ఉమ్మడి జిల్లాలో ఇన్చార్జి మంత్రులు సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈరోజు హైదరాబాద్ జిల్లా సమావేశం జరిగిందన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అధికారులతో సమావేశం జరిగింది.

వారి సూచనలు పరిగణలోకి తీసుకొని అవసరమైతే ముఖ్యమంత్రి గారితో చర్చించి నిర్ణయం తీసుకుంటున్నాం. ప్రజలందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. 16-20వ తేది మధ్య ఫీల్డ్ వెరిఫికేషన్ జరుగుతుంది. ఫీల్డ్ వెరిఫికేషన్ తరువాత వచ్చిన జాబితా జనవరి 20-24 మధ్య వార్డుల వారీగా గ్రామసభలు ఏర్పాటు చేసి లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేస్తారు. 21-25 మధ్య డేటా ఎంట్రీ పూర్తిచేసి ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వం కేటాయించింది. 26 నుండి కొత్త రేషన్ కార్డులు వస్తాయి. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ప్రకటన ఉంటుంది. హైదరాబాద్ లో స్వంత స్థలం ఉండి ఇళ్లు లేని వారికి 50 శాతం అప్లికేషన్ లు వచ్చాయి. ఇంకా సర్వే త్వరలో పూర్తి చేసిన తర్వాత అర్హత గల లబ్దిదారుల జాబితా తెలుస్తుందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ 10 లక్షల 70 వేల 463 దరఖాస్తులు ప్రజాపాలనలో రాగా అందులో 50 శాతం సర్వే చేయగా అందులో ఇంటి స్థలం ఉన్నవారు 9,913 మంది ఉన్నారని మంత్రి తెలిపారు. అయినప్పటికీ హైదరాబాద్ లో స్థలం అంశం ప్రత్యేకమైనదని అందుకు నిరుపేదలకు మంచి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, ప్రజాప్రతినిధులు సూచన మేరకు మల్టీ స్టోర్ కట్టడానికి లేదా స్లమ్స్ డెవలప్ చేసి ఇల్లు నిర్మించేలా యాక్షన్ ప్లాన్ తీసుకున్నాం.

**హైదరాబాద్‌లో ఇళ్ల సమస్య పరిష్కారం చేస్తం...**

ముఖ్యమంత్రి గారు ప్రభుత్వం ఇళ్ల పై ఒక నిర్ణయం తీసుకుంటుంది. హైదరాబాద్ ప్రజలకు ఎక్కడ అన్యాయం జరగనివ్వం. మైగ్రేషన్ అయిన వారికి ఇళ్లు రేషన్ ఇవ్వాలి. ఈ విషయంలో ప్రజలు సహకరించాలి.. జీరో టూ క్రైటీరియ ఉంటుందన్నారు. వార్డుల వారీగా ఈ ప్రక్రియ జరుగుతుంది. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ, రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరుగుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా పేద ప్రజలకు న్యాయం జరగాలని పేద ప్రజల సొంతింటి కళ నిజం చేయాలని ప్రజలు స్వచ్ఛందంగా సానుకూలంగా ఈ ప్రక్రియను ప్రజలు విజయవంతం చేయాలి .ప్రభుత్వం ఏ కార్యక్రమం చేసిన ప్రజల సహకారం కావాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కి గ్యాస్, 2 లక్షల రూపాయల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ ని 10 లక్షలకు పెంచాం. 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. సన్న వడ్లకు 500 బోనస్ ఇచ్చాం. డైట్ చార్జీలు పెంచాం. రైతు భరోసా 12 వేలు ఇస్తున్నాం. భూమి లేని రైతు కూలీలకు 12 వేలు ఇస్తున్నాం. ఇప్పుడు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. రేషన్ కార్డులలో చేర్పులు మార్పులు నిరంతర ప్రక్రియ అని అన్నారు. అసంపూర్తి నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూం లు పూర్తి చేస్తామన్నారు. సమావేశంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ ఇలంబర్తి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుషెట్టి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక

## గ్రామ సభలోనే జరగాలి

● ప్రజా వ్యతిరేక నిర్ణయాలు రేవంత్ ప్రభుత్వం తీసుకుంటుంది
● ఫార్మా సిటీ, ఫోర్త్ సిటీ, హైడ్రా పేరుతో ఇండ్లను కూల్చుతుంది
● మహా సభల్లో రేవంత్ సర్కార్ నిర్ణయాల పై చర్చ జరుపుతాము
● సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



తెలంగాణ బ్యూరోప్రతినిది: ఈ నెల 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు సీపీఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహా సభలు జరుగనున్నాయి. జనవరి 25వ తేదీన సంగారెడ్డి గ్రౌండ్ లో ప్రజా ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో.. మహా సభలు బహిరంగ సభ పోస్టర్‌ను సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు రేవంత్ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఫార్మా సిటీ, ఫోర్త్ సిటీ, హైడ్రా పేరుతో ఇండ్లను కూల్చుతుందని, నిర్బంధంలో రాష్ట్రంలో ఉంది. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఏడో వాగ్దానం స్వేచ్ఛ ఇప్పుడు అమలు కావడం లేదన్నా తమ్మినేని వీరభద్రం. మహా సభల్లో రేవంత్ సర్కార్ నిర్ణయాల పై చర్చ జరుపుతామని, జనవరి 26 నుంచి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని రేవంత్ సర్కార్ చెప్పిందన్నారు తమ్మినేని వీరభద్రం. అంతేకాకుండా.. రైతు భరోసా తో ప్రభుత్వం చెప్పిన హామీలు చేస్తామని ప్రకటన చేయడం హర్షణీయమని, స్తానిక సంస్థల ఎన్నికల కోసం ఎన్నికల లబ్దికోసమే కాకూడదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక గ్రామ సభలోనే జరగాలని ఆయన వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హత కోసం రేషన్ కార్డు, జాబ్ కార్డు పెట్టకూడదని, జాబ్ కార్డులు, రేషన్ కార్డులు లేని వాళ్ళు లక్షల్లో ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒకటి రెండు పథకాలు తప్ప హామీలు అమలు చేయలేదని ఆయన అన్నారు. పట్టణాల్లో ఉపాధి హామీ అమలు చేయాలని కోరుతున్నామని ఆయన వ్యాఖ్యానించారు. మేము ప్రభుత్వంలో భాగస్వామ్యంగా లేమని, మేము ప్రభుత్వానికి మిత్రపక్షం కాదన్నారు. మేము మిత్రపక్షం అయితే మంత్రి పదవులు తీసుకునే వాళ్ళమని, రాష్ట్ర ప్రభుత్వం పై త్వరలో పోరాటాలు మొదలు పెడతామన్నారు తమ్మినేని వీరభద్రం. అనంతరం బీవీ రాఘవులు మాట్లాడుతూ.. లేబర్ కోర్టుల అంశంలో కేంద్ర నిర్ణయం వెనక్కి తీసుకోవాలన్నారు. తెలంగాణలో లేబర్ కోర్టు రూల్స్ అమలు జరపమని రేవంత్ ప్రభుత్వం ప్రకటన చేయాలని, ఒక దేశం ఒక ఎన్నిక అనేది నిరంకుశ వ్యవస్థ అన్నట్లే అని ఆయన వ్యాఖ్యానించారు. వన్ నేషన్-వన్ ఎలక్షన్‌పై బీఆర్ఎస్‌పై స్పష్టమైన ప్రకటన చేయాలని, ఎలక్షన్ కాంట్రాక్టు రూల్స్ ను కేంద్ర బీజేపీ చేసింది. దీని వల్ల ఎన్నికలు పారదర్శకంగా జరగకుండా జరిగే అవకాశం ఉందని బీవీ రాఘవులు తెలిపారు. ఎలక్షన్ డిజిటల్ రికార్డులు ప్రజలకు ఇవ్వకుండా కేంద్రం నిర్ణయాలు ఉన్నాయి ఆ నిబంధనలు సవరించాలన్నారు. భట్టి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పది శాతం బడ్జెట్‌లో కేటాయిస్తామని ఘనమైన చరిత్ర అన్నట్లు ప్రకటించారని, రాజ్యాంగం ప్రకారం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కు బడ్జెట్ కేటాయింపులు 25శాతం పెంచాలన్నారు.

మరోసారి తెరపైకి

## నయీం ఆస్తుల వివాదం

● కాంగ్రెస్ ఎమ్మెల్యే షాకింగ్ కామెంట్స్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రామ కృష్ణారెడ్డి తన స్థాయిని మరిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. అడ్డగోలు మాటలతో తమ కాంగ్రెస్ కార్యకర్తలను రెచ్చగొట్టారని ధ్వజమెత్తారు. ఆదివారం భువనగిరి పట్టణంలో జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా స్థాయిని మరిచి మాట్లాడితే మా యూత్ కాంగ్రెస్ ఊరుకోదని హెచ్చరించారు. పైళ్ల శేఖర్ రెడ్డి తాను అడ్డుపడకపోతే కాంగ్రెస్ పార్టీలో చేరేవారని అన్నారు. బీఆర్ఎస్ మొదటి ఐదేళ్ల పాలనలో భువనగిరిలో నయీమ్ ఆగడాలు జరిగాయని ఆరోపించారు. నయీమ్‌కు సంబంధించిన ఆస్తులు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. నయీమ్ అనుచరులు చాలామంది బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. పైళ్ల శేఖర్ రెడ్డి 100 ఎకరాల వెంచర్లలో అసైన్డ్ భూములను, కాలువలను కబ్జా చేశారని ఆరోపించారు.


# సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సవాల్

● కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచింది ● రైతులను ముంచింది కాక సీఎం రేవంత్ సంబరాలు చేయమంటున్నారు
● ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ నేరవేర్చినా సీఎం రేవంత్‌రెడ్డితో నేను చర్చకు సిద్ధం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట్ట ముంచిందని ఆరోపించారు మాజీ మంత్రి హరీష్ రావు. ఆదివారం ఆయన సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతూ.. ముంచింది కాక సిగ్గులేకుండా సంబరాలు చేయమంటున్నారు సీఎం రేవంత్ రెడ్డి అని ఆయన మండిపడ్డారు. రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ వరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చిన నేను బహిరంగ చర్చకు సిద్ధమని, 100 రోజుల్లో అమలు చేస్తామన్న హామీలు రైతులకు అమాలయ్యాయా..? అని ఆయన వ్యాఖ్యానించారు. 15 వేలు రైతు భరోసా ఇస్తామని చెప్పి 12 వేలు ఇస్తున్నారని, వానాకాలం గుండు సున్నా ఇచ్చి యాసంగిలో కోతలు పెడుతున్నారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాల్లో వస్తే 15 వేల హామీ ఏమైంది అని నిలదీయండని, మూడు పంటలకు రైతు బంధు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఒకే పంటకు ఎలా ఇస్తారో సమాధానం చెప్పాలన్నారు హరీష్ రావు. కౌలు రైతులకు ఇచ్చిన హామీ ఏమైందో రేవంత్ కే తెలియాలన్నారు. వ్యవసాయ కూలీలకు 12 వేలు ఇస్తామన్న సీఎం రేవంత్ ఇప్పుడు కేవలం 10 లక్షల మందికే ఇస్తాం అంటున్నారని, మన రాష్ట్రంలో ఒక కోటి 2 లక్షల మంది కూలీలు ఉంటే 10 లక్షల మందికి ఇస్తే ఇదేం నీతి..? అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికలప్పుడు మాటల కోటలు ఎన్నికలు అయిపోయాక కోతలు అని ఆయన మండిపడ్డారు. ఓ ఎకరం భూమి ఉన్న రైతులను వ్యవసాయ కూలీలుగా గుర్తించి 12 వేలు ఇవ్వాలని బీఆర్ఎస్ తరపున డిమాండ్ చేస్తున్నామని, వ్యవసాయ కూలీలను గుర్తించేటప్పుడు కనీసం సోయి ఉండాలి కదా..? బుద్ది ఉందా..? అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎకరం లోపు భూమి ఉన్న వారిని రైతులుగా గుర్తిస్తే వాళ్ళు నష్టపోతారని ఆయన అన్నారు. రుణమాఫీ అయిపోయింది.

20 వేల కోట్లు చేశాం అంటున్నారని, కానీ ఇంకా చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. లక్ష లోపు, రెండు లక్షల పైన ఉన్న రుణాలు కూడా రుణమాఫీ కాలేదని, సీఎం చెప్పిన ఆగస్టు 15 గడువు ఐపాయే కొత్త సంవత్సరం వచ్చింది మళ్ళీ ఇంకో ఆగస్టు 15 వస్తుందన్నారు. నేను రైతుల గురించి మాట్లాడితే చిల్లర గాళ్లతో నన్ను సీఎం రేవంత్ తిట్టిస్తారని, నా ఇంటికి గుండాలను పంపుతారని, పంటల బీమా పథకం అటకెక్కింది. పంటకు బోనస్ అని మోసం చేశారన్నారు. 2023-24 సంవత్సరానికి 15 వేలు ఇవ్వాల్సిన రైతు భరోసా 6 వేలే ఇస్తాం అంటున్నారని, తిట్టిన తిట్టు తిట్టకుండా కాంగ్రెస్ పార్టీని రైతులు తిడుతున్నారన్నారు. ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ హింసా రాజకీయాలు ప్రోత్సహిస్తుందని ఆయన మండిపడ్డారు. కేటీఆర్ పై, కౌశిక్ రెడ్డిపై, నా ఆఫీస్‌పై, అల్లు అర్జున్ ఇంటిపై, ఆఫీస్‌పై కాంగ్రెస్ నాయకులు దాడులు చేస్తున్నారని, నిన్న యాదాద్రిలో పార్టీ కార్యాలయంపై పోలీసులే దగ్గరుండి దాడులు చేయించినట్టు వీడియోలు ఉన్నాయన్నారు హరీష్ రావు. హోంమంత్రి గా సీఎం రేవంత్ రెడ్డే ఉన్నారని, ఆయన మోసంతో దాడుల వెనుక ఆయన హస్తం ఉందని ప్రజలకి అనుమానం కలుగుతోందన్నారు. ప్రజా పాలన కేవలం పేపర్ పై ఉంది ప్రతీకార పాలన రాష్ట్రంలో నడుస్తుందన్నారు.

రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని రావణ కాష్టలా మార్చేశారని, ఆరు గ్యారెంటీల గురించి అడిగితే మాపై దాడులు చేయిస్తారా..? అని హరీష్ రావు ఫైర్ అన్నారు. పోలీసులను ప్రతిపక్షం చుట్టే తిప్పడం వల్ల తెలంగాణలో 23 శాతం క్రైమ్ రేట్ పెరిగిందన్నారు. సీఎం రేవంత్ ఈ హింస రాజకీయాలు వెంటనే ఆపాలి..కాంగ్రెస్ గుండాలను అదుపులో పెట్టుకోవాలని, కేంద్ర ప్రభుత్వం కూడా దాడులపై జోక్యం చేసుకుని రాష్ట్రపతి పాలన పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.




# సంక్రాంతికి గుడ్ న్యూస్

● రెండో వందేభారత్‌కు రెట్టింపు కోచ్‌లు.. ● సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం ప్రయాణికులకు ఊరట ● నేటి నుంచి 16 బోగీలతో పరుగులు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: సికింద్రాబాద్ విశాఖపట్నం సికింద్రాబాద్ మార్గంలో నడుస్తున్న రెండో వందేభారత్ రైలుకు బోగీల సంఖ్యను రెట్టింపు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ప్రస్తుతం 8 బోగీలతో నడుస్తున్న వందేభారత్ (20707/20708) రైళ్లు ఈనెల 13 నేటి నుంచి 16 బోగీల కూర్పుతో పరుగులు తీయనున్నాయి. గతేడాది మార్చి 12న ప్రారంభమైన ఈ వందేభారత్‌కు 7చైర్‌కార్లు, 1 ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీ ఉండగా, తాజాగా ఆ సంఖ్య 14 చైర్‌కార్లు, 2 ఎగ్జిక్యూటివ్ క్లాస్ కోచ్‌లకు చేరింది. ప్రస్తుతం 530 మందితో ప్రయాణిస్తుండగా, కొత్త కూర్పుతో ఆ సంఖ్య 1,128 మందికి చేరనుంది. అయితే.. ప్రస్తుతం సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళుతున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు సగటున 145% ఆక్యుపెన్సీ ఉంటుండగా, విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వస్తున్న వందేభారత్‌కు 159% ఆక్యుపెన్సీ ఉండడం విశేషం.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

 సోమవారం 13 జనవరి 2025

suryaeditpage@gmail.com

## సంక్రాంతి



అరిసెల వంటల ఘుమఘుమలు
గరిసెల ధాన్యపు గలగలలు
విరిసిన బంతుల కళ కళ లు
కలిసిన నేస్తపు గుసగుసలు
వాడలు చేరిన వలస పక్షులు
వీడని, పసివాడని పాత గురుతులు
గోరంతలయ్యే చిరుబురులు
కొండంత నవ్వుల పెళపెళలు
గంగిరెద్దు మెడ గంటల గణగణలు
ఊరి గుడిలో మంత్ర ధ్వనులు
వీధివీధినా రంగుల ముగ్గులు
రేపగలూ పిల్లల గంతులు
తెలుగు వారి సంబరాల సంక్రాంతి..
అందమైన అనుబంధాలను
మరవనివ్వని వెలుగు జ్యోతి.

**డా.డి.వి.జి. శంకరరావు,**
**మాజీ ఎంపీ.విజయనగరం**
**9440836931.**

## ఆఖరి మజిలి



అందమైన బాల్యంలో
అమ్మ గోరు ముద్ద
నాన్న వెచ్చని ముద్దు
ఎప్పటికి చెరగని ముద్రలు

గురువుల పొగడ్తలు
స్నేహితుల ఛలోక్తులు
గిట్టనివారు కుయుక్తులు
తెలుగు టీచర్ చెప్పే సూక్తులు

నల్ల బోర్డు నేర్పించె ఎన్నో పాఠాలు
నమ్మించి ముంచేప్పుడు గుణపాఠాలు
ఓడిన ప్రతిసారి గెలుపు వెక్కిరింతలు
గెలిచినప్పుడు అమ్మ నవ్వే నవ్వులు

అన్నీ జ్ఞాపకాలయ్యాయి ఆఖరి మజిలిలో..
ఒక్కో అడుగు ముందుకేస్తున్నప్పుడు
మృత్యువు నన్నావహిస్తున్నప్పుడు
రేపటి వేకువలో నేను లేనని తెలిసి

వెక్కి వెక్కి ఏడవలేక నవ్వుతున్న
నా పరివారాన్ని చూస్తుంటే...
చితి కూడా చిరునవ్వులద్దుకొని
ప్రేమగా స్వాగతిస్తున్నట్టే కనిపిస్తుంది

**వాసి జ్యోత్స్న**
**9866843005**

## ఇదే జీవితం




కష్టం సుఖం
గెలుపు ఓటమి
వెలుగు చీకటి
సంతోషం దుఃఖం
మండే వేసవి చల్లని నీడ
ఇదే జీవితం
సూక్ష్మంగా జీవిత స్వరూపస్వభావం
గెలిచాననో
ఓడాననో
తలపోయకుజి
ఏదైనా
ఇదే జీవిత దర్మం
ముందుకే నీ ప్రయాణం
జీవితం ప్రతి నిమిషం
ఒక అద్దం
ప్రతిఫలిస్తుంది నీ ప్రతిబింబం
సూక్ష్మంగా ఇదే జీవిత స్వరూపస్వభావం
ధనం ఐశ్వర్యం
ఆధునిక గృహం
విలాసాలు
సుఖభోగాలు
అక్కరకు రావు
శ్వాస అనే దారంతో
అల్లుకున్నాయి
ప్రేమ పుష్పాలు
ఇవే జీవన రహస్యాలు
సూక్ష్మంగా ఇదే జీవిత స్వరూపస్వభావం

**అరుణ డేనియల్**
**9000606889**

## సంసారం సాగరమా?



సంసారం సాగరం అంటాము
కొన్ని సంసారాలు
సముద్రాన్ని మించిన అగాధాలు!
సముద్రపు తీరాన
అప్పుడప్పుడు ఆల్చిప్పలు
విప్పితే ముత్యాలు!
సంసారాన కలహాల హాలాహలాలు
లావాలు చిమ్మే అగ్నిపర్వతాలు
దహించే దావానాలు!
సముద్రాన అలలు
తిరిగి వెనక్కి వెళుతాయి
సంసారాన కలతలు
కడవరకు ఉండాలా?
ఆత్మవిశ్వాసం మంచిదే
వద్దన్నది అతి విశ్వాసం
స్వేచ్ఛ రెక్కలతో
ఎగరడం మంచిదే
నేలవిడిచి ఆకాశంలోనే
ఉండాలనుకోవడం
వీలవుతుందా.
వీలుకానివాటి కొరకు
విలువలు వొదలడం
విలువైన వాటిని
చేజార్చుకోవడం
జీవితాలను చిందర వందర చేస్తుంది!
జీవితం
అనుభవించడానికి
ఆస్వాదించడానికి!
కడవరకు
కష్టాల కడలులయితే
అడుగు అడుగునా
పీడనల పిడుగులయితే!
సాగరం కన్నా
సంసారమే లోతు!
ఈ భవనాలకన్నా
ఆ వనాలే మేలు!!

**జగ్గయ్య.జి9849525802**

## తెలుగు వెలుగు




తెలుగు అంటే భాష
తెలుగు అంటే యాస
తెలుగు అంటే శ్వాస
తెలుగు భాష గొప్పది
తెలుగు పలుకు తిపిది
తెలుగు వెలుగు గొప్పది
అచ్చులు హల్లుల
మేలు కలయిక
వర్ణమాల పసిడి కానుక
పలుకుతే తేనెలూరు
చదివితే జ్ఞానం వెలుగు
రాస్తే అజ్ఞానం తొలుగు
దేశభాషలందు తెలుగు లెస్స
అద్వితీయమైనది హై లెస్స
అమ్మ ప్రేమకన్నా కమ్మనైనది
నాన్న లాలనకన్నా లాలిత్యమైనది

**డాక్టర్ పగిడిపల్లి సురేందరు**
**8074846063**

# నారదుడు ప్రాచీనబర్హికి చెప్పిన పురంజనోపాఖ్యానం



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

ఒకనాడు, ఏదైనా గొప్ప మహత్కార్యం చేయాలన్న తలంపుతో వున్న మహారాజు ప్రాచీనబర్హి దగ్గరికి నారదుడు వచ్చాడు. వచ్చి, ఏ శుభాన్ని కోరి మహత్కార్యం చేయాలనుకుంటున్నాడని ప్రాచీనబర్హిని ప్రశ్నించాడు. మోక్షస్థితిని తెలుసుకోవడానికి తనకు జ్ఞానోపదేశం చేయమని నారదుడిని అడిగాడు ప్రాచీనబర్హి. సంసార చక్రంలో పరిభ్రమించే తన లాంటివాడు మోక్షపదాన్ని పొందలేడు అని కూడా అంటాడు. అప్పుడు నారదుడు, యజ్ఞాలలో ఆయన చంపిన జంతువులు వేలసంఖ్యలో వున్నాయనీ, అవన్నీ ఆయన కసాయితనాన్ని స్మరిస్తూ, ఆయన ఎప్పుడైతే పరలోకం చేరుతాడో అప్పుడు ఆయన్ను హింసించడానికి ఎదురుచూస్తున్నాయనీ, ఆ ఆపద నుండి దాటడానికి ఒక ఇతిహాసాన్ని చెప్తాననీ అంటూ పురంజనోపాఖ్యానం చెప్పాడు.

పూర్వకాలంలో పురంజునుడనే రాజుండేవాడు. అతడికి జ్ఞానంతో కూడిన ప్రవర్తన కల విజ్ఞాతుడనే స్నేహితుడున్నాడు. తనకు అనుకూలమైన పురం కొరకు స్నేహితుడితో కలిసి పురంజనుడు భూమండలమంతా తిరిగాడు. భోగవతి లాంటి ఒక పురాన్ని చూశాడు ఒకనాడు. అది గోపురాలతో, ప్రాకారాలతో, బురుజులతో, కందకాలతో.....ఇలా రకరకాల సౌకర్యాలతో, సర్వలక్షణాలు కల నాగుల నివాస పట్టణమైన భోగవతి లాగా వున్నది. ఆ పురానికి వెలుపల అందమైన ఒక ఉద్యాన వనం వున్నది. అందులో సరస్సులున్నాయి. ఆ ఉద్యానవనంలో పురంజ నుడు ఒక అందమైన యువతిని అనుచరగణంతో సహా చూశాడు. ఆమె ఎవరని, ఆమె పేరేమిటని,తండ్రి ఎవరని, ఆమెను అనుసరిస్తున్న వున్న పదకొండు మంది సేవకులు ఎవరని, ఆమె ఈ వనంలోకి రావడానికి కారణం ఏమిటని, ఆమె ముందు నడుస్తున్న పాము ఎవరని ప్రశ్నించాడు పురంజనుడు. తనను ప్రేమించమని కూడా అడిగాడు.

తనకు తన తండ్రి ఎవరో, తన కులం ఏమిటో, పేరేమిటో, తానున్న ఈ పురం పేరేమిటో, దాన్ని నిర్మించిన వాడెవరో తెలియదనీ, తన వెంట వున్నవాళ్లు తన సఖులని, చెలికత్తెలని, ఆ పాము తను నిద్రించేటప్పుడు పురాన్ని పాలిస్తుందని అన్నది ఆ యువతి జవాబుగా. తన భాగ్యవశాన పురంజనుడు అక్కడికి వచ్చా డని, ఆ పురాన్ని స్వీకరించి పాలించమని, తాను సమకూర్చే కోరికలన్నిటినీ నూరేళ్లు అనుభవించమని అన్నది. పురంజనుడు లాంటివాడిని తనలాంటి కన్య తప్పక వరిస్తుందని చెప్పింది. ఆ పద్మాక్షిని పురంజనుడు తక్షణమే వరించాడు. ఆ పురంలోకి ప్రవేశించి ధన్యుడయ్యాడు. వంద సంవత్సరాలు సమస్త సౌఖ్యాలను అనుభవించాడు. ఆ పురానికి వున్న మొత్తం తొమ్మిది ద్వారాల అధిపతులకు, తూర్పున వున్న అయిదు ద్వారాల అధిపతులకు మహాధిపతి పురంజనుడే. ఆయా ద్వారాల ద్వారా రకరకాల విషయాలను పొందుతాడు.

అతడి నగరంలో నిర్వాక్కు, పేశస్కరుడు అనే ఇద్దరు గుడ్డివాళ్లున్నారు. వాళ్ల సాయంతో ఆయన గమనం, కరణం అనే పనుల్ని నెరవేర్చుకుంటాడు. అంతః పురం లోకి వెళ్లేటప్పుడు విషూచీ అనే ఆమెతో కలిసి భార్యాపుత్రుల వల్ల కలిగే మోహప్రసాద హర్షాలను పొందుతాడు. ఇలా పురంజనుడు కామాసక్తుడై, 'బుద్ధ' అనే పట్టమహిషి వల్ల వంచించ బడ్డాడు. ఆమె పురంజనుడు ఏది చేస్తే అది చేస్తుం ది. తింటే తింటుంది, తాగితే తాగుతుంది, నడిస్తే నడుస్తుంది. అలా పురం జనుడు తన నిజస్వరూపాన్ని ఎడబాసి, పట్టమహిషి వల్ల మోసపోయి, జ్ఞానం కోల్పోయి, ఆ పురంలో కాపురం వున్నాడు. అలా కొన్నాళ్లు గడిచాక ఒకనాడు ధనస్సు, బాణాలు ధరించి సైన్యంతో కలిసి వేగంగా బయల్దేరి, పురాన్ని వదిలి, పంచప్రస్తం అనే అడవికి వెళ్లి, పట్టమహిషిని విడిచి, మదంతో సంచరించాడు. మృగాలను దయాహీనుడై వధించాడు. వేటాడింది తన ఆహారం కోసం కాదు, కేవలం వినోదం కోసం చేసిన రాక్షస క్రీడ. జ్ఞానియైన విద్వాంసుడు చేయతగని హింసను చేసి, నియమాన్ని ఉల్లంఘించి, దుస్సహంగా వేటాడి, అలసిపోయి మందిరానికి వెళ్లాడు.

**బడలిక తీరేదాకా నిద్రపోయాడు పురంజనుడు.**

మళ్లీ తన ప్రియురాలైన పట్టమహిషి మీద మనసుపడ్డాడు. భార్య కనిపించక పోయేసరికి అంతఃపుర స్త్రీలను ఆమె గురించి అడిగాడు. కిందపడి పొర్లాడుతూ, ప్రణయ కోపం నటిస్తూ పడుకున్న భార్యను చూపించారు వారు. ఆమెను దగ్గరికి తీసి ఓదార్చాడు. అనునయించాడు. ఆమె కోపాన్ని వీడి అలంకరించుకుని భర్తను చేరింది. ఇద్దరూ శృంగారంలో రాత్రిపగలు అనే తేడా లేకుండా, విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయి గడిపి, ఆయువు క్షీణిస్తున్నదన్న సంగతి కూడా తెలుసుకోలేకపోయారు. పురంజనుడు ఒళ్లు మరిచిపోయి జీవితాన్ని గడిపాడు. అతడి నవయవ్వన కాలమంతా అరక్షణం లాగా గతించి పోయింది. పదకొండు వందలమం ది కొడుకులను, నూటపదిమంది కూతుళ్లను కన్నారు వారిద్దరు. అతడి ఆయుష్షులో సగభాగం తరిగిపోయింది. కుమారులకు, కుమార్తెలకు వివాహం చేశాడు. వారికి ఒక్కొక్కరికి వందమంది చొప్పున కొడుకులు పుట్టి వంశాభివృద్ధి చెందింది.

ఆ తరువాత నిష్ఠగా యజ్ఞదీక్ష వహించి, అనేక యజ్ఞాలు చేశాడు పురంజనుడు. ప్రాచీనబర్హి లాగానే యజ్ఞాలకోసం వేలాది పశువులను చంపాడు. తనకు హితాన్ని కలిగించే కర్మల పట్ల ఏమాత్రం శ్రద్ధ వహించలేదు. అప్పుడు చండవేగుడు అనే గంధర్వ రాజు పురంజనుడి పురాన్ని చుట్టుముట్టాడు. అతడు ఏమీ చేయలేక చింతాక్రాంతుడై పోయాడు. ఇదిలా వుండగా కాలపుత్రిక అనే ఒక కన్య మైత్రేయుడు తనను వరించడానికి ఒప్పుకోకపోవడంతో కోపించి శపించింది. యవన దేశాధిపతైన భయుడు కూడా ఆమెను తిరస్కరించాడు. ఆమెకు భర్త ఎవరో చెప్తానని అంటూ, తమ్ముడు ప్రజార్వుడుతో కలిసి పురంజనుడి పురాన్ని ముట్టడించాడు. కాలకన్యక పురంజనుడి పురాన్ని అనుభవించింది. పురంజనుడు ఇష్టం లేకపోయినా ఆ పురాన్ని విడిచి వెళ్లడానికి సిద్ధపడ్డాడు. శక్తిహీనుడైపో యాడు. తన సంతానాన్ని తలచుకుని తపించాడు. తాను మరణిస్తే భార్య అనాథై తన కుమారులను ఎలా కాపాడుతుందో అని దుఃఖించాడు. అలా దుఃఖిస్తున్న పురంజనుడిని తీసుకుపోవడానికి భయుడు వచ్చాడు. అతడిని పశువును కొట్టినట్లు కొట్టి ఈడ్చుకుపోయాడు. అనుచరులంతా ఆయన వెంట వెళ్లారు. ఆయన వున్న పురం పంచభూతాలలో కలిసిపోయింది. చనిపోయి పరలోకం చేరిన పురంజనుడిని యజ్ఞపశువులు మహాకోపంతో వచ్చి గొడ్డళ్లతో నరికాయి. చాలాకాలం పరలోక బాధలు అనుభవించాడు. మరుజన్మలో విదర్భరాజు ఇంట్లో స్త్రీగా జన్మించాడు.

మలయకేతనుడనే పాండ్యరాజు విదర్భ రాకుమారిని వీర్యశుల్కంగా పొంది వివాహమాడాడు. వారిద్దరికి ఒక కూతురు, ఏడుగురు కొడుకులు జన్మించారు. కొడుకులు ద్రావిడ దేశాధిపతులయ్యారు. ఒక్కొక్కరికి కోటానుకోట్ల కొడుకులు పుట్టారు. మలయకేతుడి కుమార్తె అగస్త్యుడిని పెళ్లిచేసుకుంది. మలయకేతు భూమండలాన్ని తన కొడుకులకు ఇచ్చి భార్య వైదర్భి సమేతంగా కులపర్వతానికి వెళ్లి వెయ్యి దివ్య సంవత్సరాలు తపస్సు చేశాడు. చివరకు ప్రాణాలు త్యజించాడు. వైదర్భి విలపించింది. సహగమనం చేయడానికి సిద్ధపడింది. అప్పుడొక విజ్ఞాన స్వరూపుడైన బ్రాహ్మణుడు వచ్చి, ఆమెతో, పూర్వ జన్మలో తామిద్దరం హంసల మని, స్నేహితులమని చెప్పాడు. భౌతిక సుఖాల పట్ల ఆసక్తికలిగి వైదర్భి కామినీ నిర్మితమై, ఆయిదు ఆరామాలు, తొమ్మిది వాకిళ్లు, ఒకే పాలకుడు, మూడు చావళ్లు, ఆరు గుంపులు, అయిదు అంగళ్లు, పంచ ప్రకృతులు, స్త్రీయే నాయికా కలిగిన ఒక పురాన్ని చూశావని చెప్పాడు. అలాంటి పురంలో ప్రవేశించినవాడు స్త్రీలమీద ఆధారపడే అజ్ఞాని అనీ, దాంట్లో వైదర్భి ప్రవేశించి, కామినికి చిక్కి, ఆమెతో ఆనందిస్తూ, ఈశ్వరుడిని విస్మరించి, చివరకు వైదర్భిగా పుట్టి దుఃఖాలను అనుభవిస్తున్నాడని చెప్పాడు. ఇలా చెప్పి ఆ బ్రాహ్మణుడు ఇదంతా తన మాయతో కలిపించబడిందని, తామిద్దరం పూర్వం హంసలమని, అతడి తేజోరూపాన్ని తెలుసుకోమని అన్నాడు.



## శ్రీ మహాభాగవత కథ-18

ఇదంతా చెప్పిన నారదుడు పురంజనుడి కథ అనే మిషతో ఆధ్యాత్మ తత్త్వాన్ని ప్రాచీనబర్హికి తెలియచెప్పాను అని అన్నాడు. ప్రాచీనబర్హి దర్భలను భూమండల మంతా పరచి, అహంకారంతో, అవినయంతో ఎన్నో పశువులను చంపాడని, కానీ, కర్మస్వరూపాన్ని, విద్యాస్వరూపాన్ని తెలుసుకోలేకపోయాడని అదేంటో చెప్తాను వినమని అన్నాడు. "ఆ సర్వేశ్వరుడి పట్ల మనస్సును లగ్నం చేసేది ఏదయితే వుందో అదే విద్య. ఆ పరమాత్మయే దేహధారులకు అత్మ. ఈశ్వరుడు. కాబట్టి క్షేమకరమైన ఆశ్రయం నారాయణుడి పాదమూలాలే. ఆ శ్రీమహావిష్ణువే ప్రియాతిప్రియ-ంమైన వాడు, సేవించతగ్గవాడు. ఆయనను ఆశ్రయించి సేవించే వారికి అణుమాత్రమైనా దుఃఖం కలగదు. ఆ భగవత్ స్వరూపాన్ని ఎవడు తెలుసుకుంటాడో వాడు విద్వాంసుడు. అతడే గురువు. అతడే హరిస్వరూపం. కాబట్టి సకల జీవులకు ఆశ్రయమైన ఈశ్వరుడిని భజించు. సర్వ విధాలా విరక్తిని పొందు. మనస్సే జీవులందరికీ సంసార కారణం. అటువంటి కర్మ వశం వల్ల ఇంద్రియాలలో సంచరించడం జరుగుతుంది. దాన్నే అవిద్య అంటారు. అవిద్య వల్లే అనేక జన్మలు, కర్మ బంధాలు కలుగుతున్నాయి. కాబట్టి అలాంటి అవిద్య తొలగేందుకు లక్ష్మీపతిని భజించు. సృష్టిస్థితిలయకారకుడైన పరమేశ్వరుడిని, పద్మనేత్రుడిని, ఈశ్వరుడిని ధ్యానించు. సర్వజగత్తును భగత్ స్వరూపంగా అర్థం చేసుకుని అతడి పాదపద్మాలను ఆరాధించు".

ఈ విధంగా, జీవుడు ఈశ్వరుడిని చేరే మార్గాన్ని తెలిపి నారదుడు తన దారిన వెళ్లిపోయాడు. ఆ తరువాత ప్రాచీనబర్హి కొడుకులకు రాజ్యాన్ని అప్పగించి తపస్సు చేసుకునేందుకు కపిల మహాముని ఆశ్రమానికి వెళ్లాడు. అవ్యయానందమైన విష్ణుపదాన్ని పొందాడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠంప్రచురణ ఆధారంగా)**

# పుస్తకాల తోటలో..23

**డా:అమ్మిన @ 77298 83223**

నేటి ఆధునిక బాల సాహిత్యంలో కేవలం బాలల కోసంగా వ్రాయడమే కాక, బాలలతో సైతం వ్రాయిస్తున్న శుభ పరిణామం చోటుచేసుకుంది. భావిభారత పౌరులైన విద్యార్థులతో అధిక సత్సంబంధాలు ఉండే అధ్యాపక వర్గం ఈ పనిలో ప్రస్తుతం నిమగ్న మైంది, తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రాంతాల్లో ఈ కృషి కొనసాగుతుండగా మరికొన్ని ప్రాంతాల్లోని ఉపాధ్యాయులు ఆర్థిక పుష్టి సమకూర్చి తమ విద్యార్థులు వ్రాసిన రచనలకు పుస్తక రూపం కల్పించే ఆదర్శవంతమైన కృషి చేస్తున్నారు.

అందులో భాగంగానే ఖమ్మం కు చెందిన తెలుగు పండిత కవి రచయిత కోంద్రు బ్రహ్మం తన సంపాదకత్వంలో వారి బడి పిల్లలు వ్రాసిన కవితలను ఏర్చి కూర్చి "తొలి జల్లు" అనే పేరుతో కవితా సంకలనం వెలువరించి తెలుగు బాల సాహి త్యాన్ని మరింత పునీతం చేశారు, తమ ప్రభుత్వ పాఠశాల ఖమ్మంలో 6,7,8, 9, 10, తరగతులు చదువుతున్న 112 మంది బాలబాలికలు ఈ కవితలు రాశారు.

ఈ బుల్లి కలాలు, తమ కవితా వస్తువులుగా తాము నిత్యం చూసే కుటుంబం, సమాజం, బడి, ప్రకృతి, వాతావరణం, తీసుకున్నాయి. వయసు రీత్యా బాలలే అయినా.. ఈ ఆలోచనతో.. బాహుబలులే అనాలి అనిపిస్తుంది వారు రాసిన అక్షర విన్యాసాలు చదివితే...!!

ఏడో తరగతి చదివే "మమత" వ్రాసిన "చెట్టు పాట" కవితలో ..చెట్టులో ఉండే నిస్వార్థం, త్యాగ గుణం, గురించి చెబుతూ.."రాళ్లతో నీవు కొడితే/ పండయి తాను రాలుతుంది.." అంటూ ఎంతో చక్కగా సృజనపరిచిన వైనం ఈ చిన్నారి భావి కవిత్వ గుణాన్ని ఆవిష్కరిస్తుంది.

ప్రతివారిని లాలించి పాలించి జీవితారణ్యంలో దారి చూపే మార్గదర్శకులు అమ్మానాన్న అన్న విషయాన్ని పదో తరగతి "అక్షయ" "తల్లితండ్రులు" కవితలో ఎంతో హృద్యంగా ఆవిష్కరించింది, తానే... ఉపాధ్యాయుల్లో ఒకరైన తెలుగు ఉపాధ్యాయుడి ప్రత్యేకతను ఆదర్శవంతంగా అక్షరీక రించిన తీరు శభాష్ అనిపిస్తుంది. మనిషి అన్నవాడు "మహర్షి" కావాలి అంటే పాటించాల్సిన ఆరు సుగుణాలను తొమ్మిదో తరగతి "మౌనిక" ఎంతో చక్కగా అక్షరబద్ధం చేసింది.

మానవుడిని విశిష్ట మానవుడిగా మార్చేది విద్య మాత్రమే అని




చెబుతూ.. పఠించిన విద్యను పాటించిన నాడే నేర్చిన విద్యకు విలువ వచ్చి మేలు చేకూరుతుంది, అనే చక్కని సందేశం అందిస్తుంది ఆర్. కృష్ణవేణి,

నాన్నను స్నేహితునితో పోల్చి అతనిలోని ప్రేమను అక్షరాక్షరానా ఆవిష్కరించిన బహుచక్కని కవిత డి .నవ్య వ్రాసిన "నాన్న" కవిత.

ప్రతి అమ్మాయిలో ఒక అమ్మను చూసుకుంటూ రేపటి తరానికి ఒక అమ్మను అందిద్దాం అంటూ కర్తవ్య బోధన చేసిన ఎస్కె. నసీర్ రాసిన "ఆడపిల్ల ఆవేదన" కవితలో నేటి కాలపు అమ్మాయిల కష్టాలను కళ్ళకు కట్టాడు.

శ్రీలేఖ వ్రాసిన వానదేవుడు వర్ణన కవితలో "తొలిజల్లు" ఎలా ఆవిష్కృతమైందో ప్రత్యక్షంగా చదివి తెలుసుకోవచ్చు, ఇలా ఈ చిన్నారులు వ్రాసిన ప్రతి కవిత ఓ అమృత గుళిక అనడంలో అతిశయం లేదు, ఈ చక్కని కవితల పొదరిల్లును మనమంతా మనసారా ఆలింగనం చేసుకొని ఆశీర్వదించాలి.

**తొలి జల్లు (బాలల కవిత్వం), పేజీలు: 68, ధర:100/- రూ,**
**ప్రతులకు: - కొంద్రు బ్రహ్మం, తెలుగు పండిట్, ఖమ్మం,**
**9949459409.**

# పాఠకులకు సాహిత్య పాయసం బి ' జ్ఞాపకాల పొరల్లో '

పదాల పందిరిని పేర్చుకుంటూ , అక్షరాలతోటి అందమ్కెన కవనాలను అల్లుకుంటూ , సాహితీ జగతిలోకి నూతన వరవడితో సుతారంగా అడుగు పెట్టిన ఆకుల రఘు రామయ్య గారికి స్వాగత సుమాంజలులు పలుకుతూ , ఆయన కలం నుండి జాలువారిన కవిత్వ ధారయే " జ్ఞాపకాల పొరల్లో " .ఈ సంపుటిలో మొత్తం 53 ఖండికలతో ముద్రితమై పాఠకులకు సాహిత్య పాయసాన్ని తాగిస్తుంది . ఇందులోని ప్రతీ కవిత ఒక ప్రత్యేకతను సంతరించుకుంది .

కవి అంతరంగంలో జరిగిన సంఘర్షణ యే ఈ కవన కుసుమాలు . వారి మదిలో మెదిలిన భావాలను , రగిలిన వేదనలను , మనుషుల మధ్య పెనవేసుకొన్న బంధాలను చాలా చక్కగా తన సిరతో ప్రతీ కవితను శిల్పంగా చెక్కాడు .

మ "కలాం - సలాం" అనే కవితలో
**"పోరాటానికి ఓనమాలు నేర్పి/ విజయానికి దరహాసం చేర్చి/ కష్టాల కడలికే ఈతలో తర్ఫీదు ఇచ్చి/ కార్యసాధనకు చిరునామాగా /నిలిచిన అనితర సాధ్యుడు"** అని అబ్దుల్ కలాం గారి వ్యక్తిత్వాన్ని , జీవితాన్ని ఆయన పడిన కష్టాలను , కన్నీళ్ల ను గురించి కవి చక్కగా వర్ణించాడు . కవి అలతి అలతి పదాలతో విశాలమైన అర్థం స్ఫురించే విధంగా చెప్పడం అనేది కవి చేసిన పద ప్రయోగాన్ని , పద సంపదను తెలుపుతుంది .




**" గట్టికోట ఎ వట్టికోట" అనే కవిత లో "ఒక చేత పెన్ను పట్టి/ మరో చేత గన్ను పట్టి/ ప్రజల కోసం ఉద్యమం నడిపి./ మానవత్వం , సంస్కరణాభిలాష/ నిజాయితీ , నిబద్ధత జీవిత రథచక్రాల/ ముందుకు నడిచిన మహోన్నతుడు వెన్నెల్లా వచ్చి/ వసంతంలా వ్యాపించి శిశిరంలా ఆకురాల్చి నిర్గమించినా/ ప్రజల కోసం జీవించి/ ప్రగతి కోపం తపించి/ యాసను ,భాషను పరిపుష్టం చేసి/ తరతరాలకు నిలుస్తున్నాడు దారి దీపమై."**

పై కవిత లో కవి చక్కగా ప్రాసలకు పదును పెట్టి ,భావానికి లంకె పెట్టి అర్థానికి ఆయువు పోసి వట్టి కోటపై గట్టి కవితను సంధించాడు కవి . వట్టికోట అల్వారు స్వామి బతుకు చిత్రాన్ని , ఆయన వ్యక్తిత్వాన్ని ఎవరెస్టు పై నిలబెట్టాడు .కవి ఏ వస్తువునైనా అందమ్కెన కవనంగా మలిచే పటిమ , సమర్థత , అక్షరాల కూర్పు ఉ ఒదని స్పష్టంగా బోధ పడుతుంది.

అదే విధంగా " కాళోజీ ఎ యాదిలో " అనే కవిత లో
**"అన్యాయాన్ని ఎదిరిస్తే/ నా గొడవకు సంతృప్తి/ అన్యాయం అంతరిస్తే/ నా గొడవకు ముక్తిప్రాప్తి / న్యాయాన్ని ఎదిరించిన వాడే/ నాకు ఆరాధ్యుడంటూ/ ఉద్యమమే ఊపిరిగా/ జీవించిన సమాజ శ్రేయోభిలాషి"**
అని కవి కాళోజీ గారి అంతరంగాన్ని ఆవిష్కరించారు . అక్షరాలను ఆయుధాలుగా చేసుకొని ,అన్యాయపుసంకెళ్ళ పై ఉక్కు పాదాన్ని మోపి , నిజాం నిరంకుశత్వంపై నిప్పు రవ్వై ఎగిసిపడిన కలం యోధుడి పోరాట పటిమను చక్కగా కాన్వాసు పై చిత్రీకరించారు ఆకుల గారు .

సంపుటి మొత్తం మీద కవనాల సుగంధ పరిమళాలతో , సౌందర్య సుందరంతో దేశభక్తి పరవశించినట్లుగా , ప్రకృతి ఒడిలో ఓలలాడినట్లుగా , పల్లెటూల్ల సోయగాలు ఉట్టిపడినట్లుగా , అమ్మ ఒడిలో పడుకొని గోరుముద్దలు తిన్నట్లుగా మనసు సంతృప్తి కడలిలో ఈదినట్లుగా ఉంది .

మానవ సంబంధాలు మసక బారుతున్న తరుణంలో ఆకుల రఘురామయ్య గారు వారి నాయనమ్మ కీ.శే. శ్రీమతి ఆకుల లక్ష్మమ్మ మరియు వారి తాతయ్య కీ.శే.ఆకుల బలిజ రంగప్ప గార్ల కు ఈ సంపుటి ని అంకితమివ్వడమనేది గొప్పనైన, హర్షిందగ్గ విషయం. పి.విజయబాబు గారు ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు మరియు కవి , సీనియర్ పాత్రికేయులు డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్ గారు రాసిన ముందు మాటలు ఈ పుస్తకాన్ని పాఠకుల చేత అసాంతం చదివిస్తాయి .

**పుస్తక సమీక్షకులు : తాటిపాముల రమేశ్ . 7981566031**

# సంక్రాంతి పిండివంటలు!

అమ్మడూ ఓయ్ వాట్సప్ మెసేజ్
అమ్మాయి అల్లుడూ పండక్కొస్తారంట
బియ్యం పిండికి మిషనుకి పట్టకెళ్ళనా
పట్నంనుండి స్వీట్స్ పట్టుకురానా!
అహ్ ఏంటోనండి ఆరోజుల్లో అయితే...!
ప్రభాతాల్లో మంచుముసుగేసుకొని
హేమంతాన సొగసుతో పల్లెంతా
చలిమంటలా మేనిముసుగు తొలగిస్తూ
అమ్మాపిన్నీ ఎల్లమ్మాపుల్లమ్మ చలికి బెదరక!

రోలుకీరోకలికీ పసుపూ కుంకమతో పూజజేసి
రామన్నా భీమన్నా క్రొత్తబియ్యం దంచేస్తుంటే
పుల్లమ్మా ఎల్లమ్మలు ఛలోక్తులతో పిండిజల్లేసి
పాకానికి చక్కెర బెల్లాలతో తయ్యారు!
ఆరుబయట పెద్దపొయ్యిన మంటకి చలిపరారు
అమ్మలక్కల సందడితో ఇల్లంతా పండగకళ
గలగలసవ్వడికి పిల్లలంలేచి కళ్లొత్తుకుంటూ
పాకపుతయ్యారీ రుచిచూస్తూ నీటిన పరీక్షిస్తూ!
సలిమిడి రుచిజూస్తూ అరిసెలుజేస్తూ ఓ వైపు
చెక్కలూ కారాలూ బూందీ నములుతూ ఓ వైపు!
రుసరుసమని అరిసెలు నూనెలో కాలుతుంటె
బుసబుసమని చల్లనికట్టెలు పొయ్యిలో కాలుతూ!

వాయలు వాయలు అరిసెలూ కారాలూ దింపుతుంటే
వాయకోసారి హరిదాసులో గంగిరెద్దులవారో
గారడివాళ్ళో పిట్టలదొర్లో రావడం వాళ్ళెంట మేము!
అమ్మేసిన పిండివంటల వాయలు కొన్ని వాళ్ళకూ
వాళ్ళిచ్చిన అశీర్వాదాలన్నీ మా కుటుంబాలకి!

సూరీడికీ పిండివంటల సవాసన అందిందేమో
నాకివ్వరూ కొన్ని రుచులంటూ లేకిరణాలతో
మబ్బులు దాటుతూ మంచుపొరల చీల్చుతూ
వంటలన్నీ సుతారముగా తడుముతూ
సందడి రుచులు నేనూ చూస్తానంటూ
మళ్ళీ దొరికేనోలేదో ఈ పండగ సిరులని!

**రవి కిషోర్ పెంట్రాల, లాంగ్లీ, లండన్!**
**0044-07703327908**


# ముత్యాల ముగ్గుల వైభవం !

తెలుగింటి వాకిట్లో
ముగ్దలు వేసిన
ముత్యాల ముగ్గులు
పౌష్య లక్ష్మి కళల సౌభాగ్యం
అందమైన కళా వైభవం
గొబ్బెమ్మల నడుమ
అందాల
ముగ్గులు తెలుగు
వెలుగుల శోభ
సంక్రా%శీ%తి కాంతులు
అందాల సంక్రాంతి
పండుగ
శుభములు కలిగించే ముగ్గులు
రంగు రంగుల ముగ్గులు
రక రకాల ముగ్గులు
మహిళా సంస్కృతి మణి దీపం



ముత్యాల ముగ్గుల వైభవం

**ఎల్. ప్రఫుల్ల చంద్ర**
**6300546700.**



# కొనసాగుతున్న ఎఫ్‌పీఐల విక్రయాలు

**. జనవరిలో ₹22,194 కోట్లు వెనక్కి**

దేశీయ ఈక్విటీ మార్కెట్లో విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్ల (%ఫీ×%) విక్రయాల పర్వం కొనసాగుతూనే ఉంది. అమెరికా డాలర్ పెరుగుదల, టారిఫ్‌లపై ఆందోళన నేపథ్యంలో ఎఫ్‌పీఐలు పెద్ద ఎత్తున నిధులను దేశీయ మార్కెట్ నుంచి ఉపసంహరించుకున్నారు. జనవరిలో విక్రయాలే భారీగా జరిగినట్లు గణంకాలు చెబుతున్నాయి. జనవరి 10 నాటికి ఎఫ్‌పీఓలు దేశీయ ఈక్విటీల నుంచి రూ.22,194 కోట్లను ఉపసంహరించుకున్నారు.

**2025లో రూ.3 లక్షల కోట్ల ఐపీఓలు!**

అమెరికా అధ్యక్షుడిగా విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సుంకాలపై తీసుకొనే నిర్ణయాలపై ఆందోళన నెలకొంది. జీడీపీ వృద్ధిలో మందగమనం, అధిక ద్రవ్యోల్బణం, అనిశ్చితి వంటి అనేక అంశాలు కూడా నిధులు తరలిపోవడానికి ఓ కారణంగా నిపుణులు చెబుతున్నారు. రుపాయి విలువ రికార్డు స్థాయి కనిష్ఠానికి చేరడం, అమెరికన్ డాలర్ రోజురోజుకూ బలపడుతుండడం, బాండ్ల రాబడి పెరగడంతో మన ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. దీంతో జనవరి 10 నాటికి దేశీయ ఈక్విటీ నుంచి రూ.22,194 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. జనవరి 2 మినహా అన్ని ట్రేడింగ్ రోజుల్లో ఎఫ్‌పీఐలు విక్రయదారులుగానే నిలిచారు.

అత్యవసర వైద్య సేవల్లో రెడ్.రాపిడ్

# కొత్త ఆవిష్కరణలు



హైదరాబాద్ : రెడ్.హెల్త్ ఆసియాలోని ఏకైక జెసిఐ- గుర్తింపు పొందిన మరియు భారతదేశపు అతిపెద్ద అత్యవసర వైద్య ప్రతిస్పందన ప్లాట్ఫారమ్, దాని తాజా కాన్ఫరెన్స్ మీట్, రెడ్ రాపిడ్ రెస్పాన్స్ ఫోరమ్ను హైదరాబాద్లోని హౌటెక్ సిటీలోని హోటల్ బి ప్లస్ ఎల్ లో విజయవంతంగా నిర్వహించింది. "ప్రీ-హాస్పిటల్ ఎక్సలెన్స్: అడ్వాన్సింగ్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ ఎఫిషియెన్సీ" అనే థీమ్తో జరిగిన ఈ ఈవెంట్లో అపోలో, కిమ్స్, ఏఐజి మరియు హైదరాబాద్లోని అనేక ఇతర ప్రముఖ ఆసుపత్రుల నుండి హెల్త్కేర్ లీడర్లు మరియు నిపుణులను ఒకచోట చేర్చి, ప్రీ-ఎమర్జెన్సీ హెల్త్కేర్లో ఆవిష్కరణ మరియు సహకారాన్ని ప్రోత్సహించారు.

ఫోరమ్ ముందంజలో ఉన్న విజ్ఞాన సంపదను మరియు నైపుణ్యాన్ని హైలైట్ చేసింది, ఇందులో డా. మిస్బాహుద్దీన్ హబీబ్, రెడ్ ఎయిర్ అంబులెన్స్ హెడ్, క్లినికల్ లీడ్ మరియు మెడికల్ ఆపరేషన్స్ సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్, రెడ్.హెల్త్ ప్రసంగించారు. డాక్టర్. హబీబ్ అత్యవసర ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలను మెరుగుపరిచేందుకు బంధన, సాంకేతికతతో నడిచే విధానం యొక్క క్లిష్టమైన ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలను విప్లవాత్మకంగా మార్చడానికి ఒక సమగ్ర దృష్టిని అందించారు. ఇతర నిపుణులతో కలిసి, ఫోరమ్ రోగి ఫలితాలను మెరుగుపరచడానికి మరియు అత్యవసర వైద్య సంరక్షణలో కొత్త బెంచ్మార్క్లను సెట్ చేయడానికి సకాలంలో, ప్రాణాలను రక్షించే జోక్యాల అవసరాన్ని నొక్కి చెప్పింది.

ప్రశాంత్ అగర్వాల్, హాస్పిటల్ బిజినెస్ వైస్ ప్రసిడెంట్ మాట్లాడుతూ , "అత్యవసర పరిస్థితులు ఖచ్చితత్వం మరియు వేగాన్ని కోరుతాయి, కానీ వాటికి దయగల మరియు చక్కటి నిర్మాణాత్మక విధానం కూడా అవసరం. ఇలాంటి ఫోరమ్లు మన ఆరోగ్య సంరక్షణ పర్యావరణ వ్యవస్థలోని అంతరాలను పూడ్చడంలో మరియు సమష్టి ప్రయత్నాలను శ్రేష్ఠత వైపు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రీ-హాస్పిటల్ కేర్ అనేది ఎమర్జెన్సీ మెడిసిన్లో ముందు వరుసలో ఉంది మరియు దాని సామర్థ్యాన్ని మెరుగు పరచడం వలన మనుగడ రేటు మరియు రికవరీ పథాలను గణనీయంగా ప్రభావితం చేయవచ్చు. అత్యవసర ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు అసమానమైన విశ్వసనీయత మరియు ప్రతిస్పందనను సాధించే భవిష్యత్తును సహకారం, అధునాతన సాంకేతికత మరియు ప్రత్యేక శిక్షణ ఎలా సృష్టించ గలదో నేటి చర్చలు ఉదహరించాయన్నారు.

# రానున్న ఐపీఓలు ఇవే.

స్టాక్ మార్కెట్లో మళ్లీ ఐపీఓల వీక్ రానే వచ్చింది. జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే వారంలో 5 కొత్త IPOలు రాబోతున్నాయి. దీంతోపాటు 8 కంపెనీల షేర్లు జాబితా చేయబడతాయి.

**జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే వారంలో వచ్చే కొత్త IPOలు**

**లక్ష్మీ డెంటల్ IPO:** రూ. 698 కోట్ల పబ్లిక్ ఇష్యూ జనవరి 13న ప్రారంభమవుతుంది. ఒక్కో షేరుకు రూ. 407-428 ధరను నిర్ణయించారు. లాట్ పరిమాణం 33 షేర్లు. ఇష్యూ జనవరి 15తో ముగుస్తుంది. షేర్ల లిస్టింగ్ జనవరి 20న బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో జరుగుతుంది.

**కాబ్రా జ్యువెల్స్ IPO**: రూ. 40 కోట్ల ఈ ఇష్యూ జనవరి 15న ప్రారంభమై, జనవరి 17న ముగుస్తుంది. ఈ షేర్ల లిస్టింగ్ జనవరి 22న NSE SMEలో జరుగుతుంది. దీని ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుక రూ. 121-128. లాట్ పరిమాణం 1000 షేర్లు.

**రిఖవ్ సెక్యూరిటీస్ ఐపీఓ:** రూ.88.82 కోట్లు సమీకరించాలని కంపెనీ భావిస్తోంది. ఈ ఇష్యూ జనవరి 15న మొదలై, జనవరి 17న ముగుస్తుంది. జనవరి 22న బీఎస్ఈ ఎస్ఎంఈలో షేర్లు లిస్ట్ చేయబడతాయి. IPOలో వేలం వేయడానికి ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ. 82-86. లాట్ పరిమాణం 1600 షేర్లు.

**ల్యాండ్ ఇమ్మిగ్రేషన్** IPO: రూ.40.32 కోట్ల ఈ ఇష్యూ జనవరి 16న ప్రారం భమవుతుంది. ఇందులో ఒక్కో షేరు ధర రూ.70-72కి బిడ్డింగ్ జరుగుతుంది. లాట్ పరిమాణం 1600 షేర్లు. జనవరి 20న IPO ముగిసిన తర్వాత, షేర్లు జనవరి 23న BSE SMEలో లిస్ట్ చేయబడతాయి.

EMA భాగస్వాముల IPO: ఇది జనవరి 17న తెరవబడుతుంది. జనవరి 21న ముగుస్తుంది. రూ. 76.01 కోట్లు సాధించాలని కంపెనీ భావిస్తోంది. ఈ షేర్ల లిస్టింగ్ జనవరి 24న NSE SMEలో జరుగుతుంది. ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ. 117-124. లాట్ పరిమాణం 1000 షేర్లు.

**ఇప్పటికే మొదలైన ఐపీఓలు**

శాట్ కర్తార్ షాపింగ్ IPO: రూ. 33.80 కోట్ల ఈ ఇష్యూ జనవరి 10న ప్రారంభించబడింది. జనవరి 14న ముగుస్తుంది. జనవరి 17న ఎన్ఎస్ఈ ఎస్ఎంఈలో షేర్లు లిస్ట్ చేయబడతాయి. ఇష్యూలో బిడ్డింగ్ ఒక్కో షేరుకు రూ.77-81 ధర కాగా, లాట్ పరిమాణం 1600 షేర్లు.

Barflex Polyfilms IPO: ఇది కూడా జనవరి 10న ప్రారంభించబడింది. జనవరి 15న ముగుస్తుంది. మీరు రూ. 39.42 కోట్ల ఇష్యూ కోసం ఒక్కో షేరుకు రూ. 57-60 ధర కాగా, 2000 షేర్లలో వేలం వేయవచ్చు. ఈ కంపెనీ షేర్లు జనవరి 20న NSE SMEలో లిస్ట్ కానున్నాయి.

ఈ కంపెనీలు జాబితా చేయబడతాయి

కొత్త వారంలో జనవరి 13న స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ షేర్లు, ఇండోబెల్ ఇన్సులేషన్ షేర్లు BSE SMEలో లిస్ట్ కానున్నాయి. క్వాడ్రంట్ ఫ్యూచర్ టెక్ IPO, క్యాపిటల్ ఇన్ఫ్రా ట్రస్ట్ ఇన్విట్ జనవరి 14న BSE, NSEలలో జాబితా చేయబడతాయి. అదేరోజు డెల్టా ఆటోకార్ప్ IPO NSE SME, Avax Apparels And Ornaments IPO, B.R.Goyal IPO BSE SMEలో జాబితా చేయబడుతుంది. సాత్ కర్తార్ షాపింగ్ షేర్లు జనవరి 17న NSE SMEలో లిస్ట్ చేయబడతాయి.

# ఘనంగా 18వ ప్రవాసీ భారతీయ దివస్

న్యూఢిల్లీ : ఒడిశాలోని భువనేశ్వర్‌లో జనవరి 8-10 వరకు జరిగిన 18వ ప్రవాసీ భారతీయ దివస్ కన్వెన్షన్ భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోని వివిధ దేశాలలో కూడా అత్యంత ఉత్సాహంగా జరుపుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయ మిషన్లు మరియు కాన్సులేట్‌లు ఈ కార్యక్రమంలో వాస్తవంగా పాల్గొని వారి స్వంత శక్తివంతమైన కార్యక్రమాలను నిర్వహించాయి.

సీషెల్స్‌లోని భారత హైకమిషన్ పిబిడి ప్రారంభోత్సవం ప్రత్యేక ప్రదర్శనను నిర్వహించ గా, చిలీలోని భారత రాయబార కార్యాలయం ప్రారంభ కార్యక్రమాలను ప్రదర్శించడానికి ఇదే విధమైన కార్యక్రమాన్ని నిర్వహించింది. సౌదీ అరేబియాలోని రియాద్‌లో, భారత రాయబార కార్యాలయం ప్రముఖ కళాకారుడు మహ్మద్ వకీల్ ప్రదర్శించిన గజల్‌లు మరియుపాటలతో కూడిన సజీవ సాంస్కృతిక సాయంత్రం నిర్వహించింది.

నార్వేలోని భారత రాయబార కార్యాలయం కెజెల్లర్స్ జెకె బాంక్వెట్ హాల్‌లో 200 మందికి పైగా హాజరైన భారతీయ ప్రవాసుల యొక్క విశేషమైన సహకారాన్ని గౌరవించడానికి ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ అంతర్జాతీయ వేడుకలు భారతదేశం మరియు దాని ప్రపంచ ప్రవాసుల మధ్య శాశ్వతమైన బంధాన్ని హైలైట్ చేశాయి, వారి విజయాలను జరుపుకుంటాయి మరియు ఐక్యతా భావాన్ని పెంపొందించాయి.




భువనేశ్వర్‌లో, అధ్యక్షురాలు ద్రౌపది ముర్ము శుక్రవారం 27 మంది వ్యక్తులకు ప్రవాసీ భారతీయ సమ్మాన్ అవార్డులను అందించారు, ఆమె ప్రసంగంతో సమావేశం ముగింపును సూచిస్తుంది. ఈ కార్యక్రమం జనవరి 8న యూత్ ప్రవాసీ భారతీయ దివస్ ప్రారంభోత్సవంతో ప్రారంభమైం ది. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, యువజన వ్యవహారాల మంత్రి మన్సుఖ్ మాండవి యా, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ హాజరయ్యారు.

జనవరి 9న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రధాన సదస్సును ప్రారంభించారు. ఈ గ్రాండ్ ఈవెంట్‌కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయ సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రముఖ వ్యక్తులు మరియు ప్రతినిధులు హాజరయ్యారు. 300 మంది భారతీయ ప్రవాసుల సభ్యులతో కూడిన అతిపెద్ద ప్రతినిధి బృందాన్ని ఒమన్ పంపింది. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 2003లో ప్రారంభించిన PBD కన్వెన్షన్, భారతదేశాన్ని దాని విస్తారమైన విదేశీ కమ్యూనిటీతో అనుసంధానం చేయడం మరియు వారి జ్ఞానం, నైపుణ్యం మరియు నైపుణ్యాలను వినియోగించుకోవడానికి ఒక వేదికను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

# కోటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కాలర్స్‌తో రౌండ్ టేబుల్

హైదరాబాద్ : యువత తమ శక్తియుక్తులను సరైన విధంగా ఉపయోగిస్తే నాయకులుగా ఎదుగుతారు. అందుకోసం కావాల్సిన ప్రోత్సాహాన్ని అందించేందుకు కోటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్కాలర్స్ తో ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశం ఆద్యంతం ఆసక్తికరంగా జరిగింది. "ది పవర్ ఆఫ్ యు: ట్రాన్స్ ఫార్మింగ్ పొటెన్షియల్ ఇన్ లీడర్ షిప్" అనే అంశంపై కోటక్ కన్యా స్కాలర్స్, కోటక్ శిక్షా నిధి విద్యార్థులతో చర్చా కార్యక్రమం 12వ తేదీ ఆదివారం గచ్చిబౌలిలోని లెమన్ ట్రీ హోటల్లో ఉత్సాహంగా జరిగింది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగిన సమావేశంలో ప్రతిష్ఠాత్మక నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్వర్క్ సంస్థల్లో అభ్యసిస్తున్న కోటక్ శిక్షా నిధి విద్యార్థులు, కోటక్ కన్యా స్కాలర్స్ కు ప్రముఖ నాయకులు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల నిపుణులతో చర్చించడం ద్వారా సాధికారత దిశగా అడుగులు వేసే సదవకాశం లభించింది. విద్యారంగంతోపాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకునేలా స్కాలర్స్, విద్యార్థులు వక్తలతో తమ అభిప్రాయాలను పంచుకునే చక్కటి వేదికగా నిలిచింది.



ఈ సందర్భంగా కోటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ విద్య, స్కాలర్షిప్ల డైరెక్టర్ జయశ్రీ రమేష్ మాట్లాడుతూ, యువ మహిళా స్కాలర్ల నాయకత్వ ఆలోచనలను వివిధ కోణాల్లో లోతుగా పరిశీలించే అవకాశం లభించడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ రౌండ్ టేబుల్ చర్చ వారిలోని ఆకాంక్షలను రగిలించిందని, రేపటి నాయకులుగా ఎదగడానికి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపిందని వివరించారు.

# శ్రీకాకుళంలో ఎన్‌పిసిఐఎల్ 'ఆటమ్ ఆన్ వీల్స్' మొబైల్ ఎగ్జిబిషన్

శ్రీకాకుళం : న్యూక్లియర్ ఎనర్జీ యొక్క ఉపయోగం మరియు సామాజిక ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి మరియు అవగాహన కల్పించడానికి, "ఆటమ్ ఆన్ వీల్స్" కింద ఒక ప్రత్యేక ప్రచారాన్ని 13 నవంబర్, 2024న శ్రీకాకుళంలోని ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల నుండి ప్రారంభించబడింది. ప్రచారం కింద, ఎ. ప్రత్యేక మొబైల్ ఎగ్జిబిషన్ బస్సును ప్రముఖుల సమక్షంలో ఫ్లాగ్-ఆఫ్ చేశారు. నవంబర్ మరియు డిసెంబర్ నెలల్లో, ప్యానెల్‌లు, ఎల్ఈడీ టీవీ, ఆడియో-వీడియో ప్రొజెక్షన్ సిస్టమ్, కరపత్రాలు మొదలైన వాటి ద్వారా 39000 మందికి పైగా అణుశక్తి యొక్క వివిధ అనువర్తనాల సమాచారం మరియు అవగాహన కల్పించారు.

మొబైల్ ఎగ్జిబిషన్ శ్రీకాకుళం జిల్లాలోని 11కి పైగా మండలాల్లోని దాదాపు 80 గ్రామాల్లోని పాఠశాలలు, గ్రామాలు, మార్కెట్లు, కమ్యూనిటీ సెంటర్లు, పంచాయతీ భవనాలు తదితరాలను సందర్శించి ప్రజలను కవర్ చేసింది. ఈ మొబైల్ ఎగ్జిబిషన్‌కు పాఠశాల విద్యార్థులు, మహిళలు, యువకులు, గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామస్తులు, ఆస్పత్రులు, ఇతర సంస్థల ఉద్యోగులు, ప్రజా చైతన్య యాత్రలో మంచి భాగస్వామ్యం లభించింది.



ఈ ప్రత్యేక ప్రజా అవగాహన ప్రచారంలో భాగంగా, అణుశక్తి మరియు భద్రతకు సంబంధించిన శాస్త్రీయ అంశంపై అనేక విద్యా/యానిమేషన్ చిత్రాలను కూడా ప్రదర్శనలో ప్రదర్శించారు మరియు అణుశక్తికి సంబంధించిన వివిధ విషయాలపై సృజనాత్మక కరపత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా, అణుశక్తికి సంబంధించి ప్రజలకు ఉన్న ఉత్సుకతలను, భయాలను మరియు సందేహాలను నివృత్తి చేసేందుకు అధికారులు కూడా బస్సులో ప్రయాణించారు. రానున్న రెండు నెలల్లో ఈ మొబైల్ వాహనం శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలోని మిగిలిన మండలాలను కవర్ చేస్తుంది మరియు అనేక గ్రామాల ప్రజలకు దశలవారీగా అవగాహన కల్పిస్తుంది.

# ఖమ్మంలో ప్యూర్ ఈవీ కొత్త షోరూమ్

తెలంగాణ, - భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారులలో ఒకటైన ప్యూర్ ఈవీ, ఈరోజు తెలంగాణలోని ఖమ్మం జిల్లా మధిరలో కొత్త షోరూమ్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. వ్యూహాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ షోరూమ్ & సర్వీస్ సెంటర్ 2000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది, బ్రాండ్ యొక్క అధునాతన సాంకేతికతను, ఉన్నత శ్రేణి ఉత్పత్తులను డెలివరీ చేయడానికి వినియోగదారులకు అద్భుతమైన ప్రాంగణం ను అందిస్తుంది.

ఈ కొత్త షోరూమ్ ప్యూర్ ఈవీ యొక్క పూర్తి ఉత్పత్తి జాబితా ను ప్రదర్శిస్తుంది, పర్యావరణ అనుకూలమైన , స్వచ్ఛమైన మరియు తక్కువ ఖర్చుతో కూడిన రవాణా పరిష్కారాల కోసం పెరుగుతున్న డిమాండ్ ను తీరుస్తుంది .

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీమతి మల్లు నందిని సహా మరియు ఇతర విశిష్ట అతిథులు, ప్రముఖులు పాల్గొన్నారు . గ్రీన్ మొబిలిటీని అభివృద్ధి చేయడంలో మరియు



ప్రాంతం సుస్థిరత లక్ష్యాలకు దోహదపడటంలో కంపెనీ కార్యక్రమాలను అభినందించారు.

ప్యూర్ ఈవీ సహ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ రోహిత్ వదేరా ఈ విస్తరణ గురించి తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, "ఆవిష్కరణ మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల పూర్తి నిబద్ధతతో నడిచే ప్యూర్ ఈవీ తెలంగాణలోని ఖమ్మంలో కొత్త షోరూమ్‌ను ప్రారంభించడం పట్ల సంతోషం గా ఉంది. ఈ విస్తరణ, ఈ ప్రాంతంలోని ప్రతి ఒక్కరికీ ఎలక్ట్రిక్ మొబిలిటీని అందుబాటులోకి తీసుకురావాలనే మా లక్ష్యం ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అనుమతిస్తుంది. కస్టమర్‌లు ఇప్పుడు సుస్థిరత మరియు అత్యాధునిక సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన మా అధిక-పనితీరు గల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల శ్రేణిని సౌకర్యవంతంగా అన్వేషించవచ్చు" అని అన్నారు.


ప్రారంభోత్సవం సందర్భంగా అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీమతి మల్లు నందిని మాట్లాడుతూ కొత్త షోరూమ్‌తో ఖమ్మంలో ప్యూర్ ఈవీ తమ కార్యక్రమాలను విస్తరించడం అభినందనీయం. ఈ కార్యక్రమం, వారి అధిక పనితీరు మరియు పర్యావరణ అనుకూల ఎలక్ట్రిక్ వాహనాలను తెలంగాణ ప్రజలకు మరింత చేరువ చేయడమే కాకుండా స్వచ్ఛమైన మరియు హరిత భవిష్యత్తు కోసం ప్రభుత్వ లక్ష్యం కు మద్దతు ఇవ్వడానికి బలమైన నిబద్ధతను కూడా ప్రదర్శిస్తుంది. పర్యావరణ అనుకూల ప్రయాణ పరిష్కారాలను అందించడం ద్వారా, ఈ లక్ష్యంను నిజం చేయడంలో ప్యూర్ ఈవీ కీలక పాత్ర పోషిస్తోంది" అని అన్నారు.

# సామ్ సంగ్ నుంచి విండ్ ఫ్రీ ఎయిర్ కండిషనర్లు

గురుగ్రామ్ : నిద్ర దశల ప్రకారం ఉష్ణోగ్రతను సర్దుబాటు చేయడం ద్వారా రాత్రంతా ఆహ్లాదకరమైన నిద్రను ప్రోత్సహించడానికి సామ్సంగ్ 'గుడ్ స్లీప్' మోడ్ను ప్రవేశపెట్టింది. వినియోగదారులు తమ ఎయిర్ కండిషనర్లను వారి గెలాక్సీ వాచ్ సిరీస్తో కనెక్ట్ చేయడానికి మరియు వారు నిద్రలోకి జారుకున్నప్పుడు 'గుడ్ స్లీప్' స్వయంచాలకంగా పనిచేయటానికి వీలు కల్పిస్తుంది.

'గుడ్ స్లీప్' మోడ్ ఒక వ్యక్తి నిద్ర పోతున్నప్పుడు ఇండోర్ ఉష్ణోగ్రతను హెచ్చుతగ్గులకు గురి చేస్తుంది. నిద్రలో 5 దశలు ఉంటాయి - మేల్కొలుపు, రాపిడ్ ఐ మూమెంట్ , మరియు నాన్ రాపిడ్ ఐ మూమెంట్ స్లీప్ 3 దశలు. నిద్రలోని ప్రతి దశలో మెదడు తరంగ నమూనాలు, కంటి కదలికలు మరియు శరీర ఉష్ణోగ్రతలో వైవిధ్యాలు ఉంటాయి. ఈ ఐదు దశలు ఒక పూర్తి నిద్ర చక్రాన్ని ఏర్పరుస్తాయి, ఇది సాధారణంగా 90 నిమిషాలు ఉంటుంది. రాత్రంతా, ఈ చక్రం దాదాపు నాలుగు నుండి ఆరు సార్లు పునరావృతమవుతుంది.గెలాక్సీ వాచ్ సిరీస్తో కనెక్ట్ చేయడం వల్ల , వినియోగదారులు రిమోట్ల ద్వారా మాన్యువల్ సర్దుబాట్లు లేకుండా 'గుడ్ స్లీప్' మోడ్ యొక్క ప్రయోజనాలను సజావుగా ఆస్వాదించవచ్చు. బెస్పోక్ ఏఐ విండ్ఫ్రీ ఏసీ మరియు గెలాక్సీ వాచ్7 కాంబో ఆఫర్

'గుడ్ స్లీప్'ను ప్రోత్సహించడానికి, సామ్సంగ్ ఒక ప్రత్యేక ఆఫర్ను ప్రవేశపెట్టింది, దీని ద్వారా వినియోగదారులు ఎంపిక చేసిన సామ్సంగ్ విండ్ఫ్రీ ఎయిర్ కండిషనర్లను కొనుగోలు చేయడంపై 42% వరకు తగ్గింపు పొందవచ్చు. ఫలితంగా, వినియోగదారులు రూ. 1499 మరియు పన్నులతో కూడిన ఉచిత ఇన్స్టాలేషన్తో పాటు రూ. 51,499లి వరకు ఆదా చేసుకోవచ్చు. ఈ అసాధారణ ఆఫర్ ద్వారా, సామ్సంగ్ తమ కస్టమర్లకు సౌలభ్యం మరియు విలువను పునర్నిర్వచించడం కొనసాగిస్తోంది.




# దేశంలో బెస్ట్ టాప్-10 పోస్టాఫీస్ స్కీంలు



పెట్టుబడులు పెట్టడానికి, డబ్బులను సేవింగ్ చేసుకోవడానికి పోస్టాఫీస్ స్కీంలు బాగా తోడ్పడుతాయి. ముఖ్యంగా పేదలు, మధ్య తరగతి కుటుం బాలకు పోస్టాఫీస్ స్కీంలు చాలా ఉపయోగపడుతాయి. ప్రస్తుతం అందు బాటులో ఉన్న 10 ఉత్తమమైన పోస్ట్ ఆఫీస్ స్కీమ్స్ గురించి ఓసారి తెలుసుకుందాం.

**పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ అకౌంట్ :** పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ అకౌంట్ అనేది రిటైల్ బ్యాంక్ అందించే సేవింగ్స్ ఖాతా. ఈ అకౌంట్ కోసం కనీసం రూ.500 బ్యాలెన్స్ అవసరం ఉంటుంది. ఖాతా ఓపెన్ చేసిన తర్వాత రూ.50 నుంచి ఎంతవరకైనా డిపాజిట్ చేసుకోవచ్చు. ఈ స్కీం కింద వినియోగదారులకు 4 శాతం ఇంట్రస్ట్ లభిస్తుంది.

**నేషనల్ సేవింగ్స్ రికరింగ్ డిపాజిట్ ఖాతా :** పేదలు, మధ్య తరగతి కుటుంబాలు ఉపయోగపడే ఉత్తమమైన పోస్టాఫీజ్ సేవింగ్ ఖాతాలలో ఇది ఒకటి. ఈ నేషనల్ సేవింగ్స్ రికరింగ్ డిపాజిట్ అకౌంట్. ఇందులో నెలకు రూ.100 డిపాజిట్ చేసుకోవచ్చు. దీనికి వడ్డీని మూడు నెలలకు ఒకసారి కలుపుతారు. వార్షిక వడ్డి 6.7 శాతం లభిస్తుంది.

**నేషనల్ సేవింగ్స్ టైమ్ డిపాజిట్ అకౌంట్ :** దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టుకోవాలి అనుకునే వారికి ఇది బెస్ట్ స్కీం. నేషనల్ సేవింగ్స టైమ్ డిపాజిట్ ఒకటి, రెండు, మూడు, ఐదేళ్ల కాల వ్యవధిలో అందుబాటులో ఉం టాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు కోరుకునే వారికి ఇదే బెస్ట్ ఆప్షన్. ఈ ఖాతాను మినిమమ్ రూ.1000లతో ఓపెన్ చేసుకోవచ్చు. ఇందులో ఇంట్రెస్ రేట్ కూడా ఎక్కువగానే ఉంటుంది.

**నేషనల్ సేవింగ్స్ మంత్లీ ఇన్‌కమ్ అకౌంట్ :** స్థిరమైన ఆదాయ వనరు కోసం వెతుకుతున్న వారు లేదా.. పదవీ విరమణ చేసిన వారికి ఇది బెస్ట్ స్కీం అని చెప్పవచ్చు. ఈ స్కీం ద్వారా ఖాతాదారులు తమ అకౌంట్లో రూ.9లక్షల వరకు పొదుపు చేసుకోవచ్చు. అయితే ఉమ్మడి ఖాతాలో రూ.15 లక్షల వరకు ఉండవచ్చు. ఈ స్కీం ద్వారా ఖాతాదారులు సుమారు 7 శాతం వడ్డీ పొందవచ్చు.

**సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ :** ఈ స్కీం ద్వారా ఎక్కువ వడ్డీనే పొందే అవకాశం ఉంది. ఇందులో రూ.1000 నుంచి రూ.30లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. 60 ఏళ్లు దాటిన వారికి ఈ స్కీం ఎక్కువగా ఉపయోగపడుతోంది. వన్ టైం డిపాజిట్లకు కూడా ఇందులో అవకాశం ఉంటుంది. సాధారణ ఖర్చుల కోసం పెట్టుబడి రాబడిపై ఆధారపడే సీనియర్ సిటిజన్‌లకు మేలైనది.

**పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్ అకౌంట్) :** దీర్ఘకాలిక పొదుపుల కోసం ఈ స్కీం ఎంతో ఉపయోగపడుతోంది. ఇందులో రూ.500 నుంచి రూ. 1.5లక్షల వరకు ఇన్వెస్ట్ చేసుకోవచ్చు.డిపాజిట్లు ఏక మొత్తంలో లేదా వాయిదాలలో చేయవచ్చు. ఇది రిటైర్మెంట్ ప్లాన్ అండ్ ఇతర దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలకు అనుకూలంగా ఉంటుంది. ఇందులో 7.1 శాతం వడ్డీ లభిస్తుంది.

**సుకన్య సమృద్ధి అకౌంట్(ఎస్ఎస్ఏ) :** కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా ఆడపిల్లల కోసం ఈ స్కీం అందుబాటులోకి తెచ్చింది. ఇది ఆడపిల్లల విద్య, భవిష్యత్తుకు ఉపయోగపడుతుంది. ఈ స్కీం ద్వారా గరిష్ఠంగా 8.2 శాతం వడ్డీ అందిస్తుంది. ఫ్లెకిబుల్ డిపాజిట్ ఆప్షన్‌లతో ఒక ఆర్థిక సంవత్సరానికి రూ.250 నుంచి రూ.1.5లక్షల వరకు పెట్టుబడులు పెట్టవచ్చు.

**నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ :** భారతీయులలో పొదుపును అలవాటు చేయడానికి కేంద్రం ఈ స్కీంను తీసుకొచ్చింది. ఇందులో ఖాతాదారులు కనిష్టంగా రూ.1000 నుంచి ఇన్వెస్ట్ చేయవచ్చు. దీనికి గరిష్ట పరిమితి అంటూ ఏమి ఉండదు. ఇందులో ఖాతాదారుడు 7 శాతం కంటే ఎక్కువ ఇంట్రెస్ట్‌ను పొందవచ్చును.

**కిసాన్ వికాస్ పత్ర :** దీర్ఘకాలిక పెట్టుబడులకు ఇది బెస్ట్ స్కీం అని చెప్పవచ్చు. ఈ స్కీమ్ ద్వారా పెట్టే పెట్టుబడి సుమారు 124 నెలల్లో రెట్టింపు అవుతోంది. ఇందులో కూడా పెట్టుబడి గరిష్ట పరిమితి ఏం ఉండదు. వడ్డీరేటు 7 శాతం కంటే ఎక్కువగానే ఉంటుంది.

**మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్ :** మహిళలకు ఆర్థికంగా ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా ప్రారంభించిన స్కీం ఇది. ఇందులో కనీసం పెట్టుబడి రూ.1000 కాగా.. గరష్టంగా రూ.2లక్షలు ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. మహిళలకు ఇది బెస్ట్ స్కీం

# రూ.10 లక్షల వరకు నో ట్యాక్స్?

ప్రతి సంవత్సరం బడ్జెట్ సమయంలో.. ట్యాక్స్ మినహాయింపుపై ప్రభుత్వం ఏమైనా కొత్త ప్రకటనలు చేస్తుందా? అని పన్ను చెల్లింపుదారులు, ముఖ్యంగా సీనియర్ సిటిజన్‌లు చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే పరిమిత ఆదాయ వనరులతో.. సీనియర్ సిటిజన్లు పెన్షన్‌లపై ఆధారపడతారు. కాబట్టి ట్యాక్స్ మినహాయింపు వారికి కీలకమైన ఆర్థిక భద్రతగా పనిచేస్తుంది.2020 - 21 బడ్జెట్ సమయంలో కొత్త పన్ను విధానం ప్రకటించిన తరువాత.. పన్ను విధానంలో ఎలాంటి మార్పులు జరగలేదు. కాబట్టి త్వరలోనే జరగనున్న బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి 'నిర్మలా సీతారామన్' ఎట్టకేలకు పాత పన్ను విధానంలో పన్ను స్లాబ్‌లను సవరించవచ్చని నిపుణులు భావిస్తున్నారు.2023-24 బడ్జెట్‌లో, ప్రభుత్వం ప్రాథమిక ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని సీనియర్ సిటిజన్‌లకు (60 ఏళ్లు.. అంతకంటే ఎక్కువ) రూ.3 లక్షలకు, సూపర్ సీనియర్ సిటిజన్‌లకు (80 ఏళ్లు అంతకంటే ఎక్కువ) రూ.5 లక్షలకు పెంచింది. అయితే రాబోయే బడ్జెట్‌లో ప్రాథమిక పన్ను మినహాయింపు పరిమితిని సీనియర్ సిటిజన్లకు రూ.5 లక్షలు, సూపర్ సీనియర్ సిటిజన్లకు రూ.7 లక్షలకు పెంచే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇదే జరిగితే పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం లభిస్తుంది.

**పాత పన్ను విధానం:** ప్రస్తుతం పాత పన్ను విధానం ప్రకారం.. 60 నుంచి 80 ఏళ్ల మధ్య వయసున్న సీనియర్ సిటిజన్లకు రూ. 3 లక్షల వరకు ఎలాంటి ట్యాక్స్ లేదు. అయితే రూ. 3,00,001 నుంచి రూ. 5,00,000 మధ్య 5 శాతం, రూ. 5,00,001 నుంచి రూ. 10,00,000 మధ్య 20 శాతం, రూ. 10 లక్షలు దాటితే 30 శాతం ట్యాక్స్ చెల్లించాల్సి ఉంది.

80 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయసున్న వారికి రూ. 5 లక్షల వరకు ఎలాంటి పన్ను లేదు. అయితే రూ. 5,00,001 నుంచి రూ. 10,00,000 మధ్య 20 శాతం, రూ. 10 లక్షలకు పైన 30 శాతం ట్యాక్స్ ఉండేది. సీనియర్ సిటిజన్లు సాధారణంగా కొన్ని సేవింగ్స్ స్కీముల్లో సేవింగ్స్ చేసుకుంటారు. వీరికి పాత పన్ను విధానంలోనే సెక్షన్ 80సీ మినహాయింపులు లభిస్తాయి. కొత్త పన్ను విధానంలో పరిమితిని పెంచితే.. ట్యాక్స్ నుంచి వారికి కొంత ఉపసమయం లభిస్తుంది.

**కొత్త శ్లాబులు :** ఫిబ్రవరి 1న జరగనున్న బడ్జెట్‌లో పన్ను మినహాయింపు పరిమితిని పెంచితే.. 60 నుంచి 79 ఏళ్ల మధ్య వయసున్న వారు రూ. 5 లక్షల వరకు ఎలాంటి ట్యాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే రూ. 5,00,001 నుంచి రూ. 10,00,000 మధ్య 20 శాతం, రూ. 10 లక్షల పైన 30 శాతం ట్యాక్స్ చెల్లింపు ఉంటుంది.సూపర్ సీనియర్ సిటిజన్ల కోసం లేదా 80 సంవత్సరాలు %ఓ% అంతకంటే ఎక్కువ వయసున్న వారు రూ. 7,00,000 వరకు ట్యాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదు. రూ. 7,00,001 నుంచి రూ. 10,00,000 వరకు.. 20 శాతం, రూ. 10 లక్షల పైన 30 శాతం ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. పన్ను మినహాయింపు పరిమితి పెరిగితే 60 ఏళ్ల కంటే ఎక్కువ వయసున్నవారు.. తమ ఆదాయం 10 లక్షలయినా ట్యాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదు.

## హిందువులపై దాడులు రాజకీయపరమైనవే..బంగ్లాదేశ్ సర్కారు ప్రకటన

ఢాకా : బంగ్లాదేశ్లో చాలా కాలంగా మైనార్టీలు, హిందువులు, బౌద్ధులు, క్రైస్తవులపై పెద్ద ఎత్తున దాడులు చేస్తోంది. అయితే ఈ దాడులన్నీ మతపరమైన దాడులు కావని రాజకీయ పరమైనవే అని.. తాజాగా బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో కొన్ని కేసులు మాత్రమే మతపరవమైనవి అని అంగీకరించింది. 2024 నుంచి ఇప్పటి వరకు బంగ్లాదేశ్లో ఎన్ని కేసులు నమోదు అయ్యాయో కూడా వెల్లడించింది. అలాగే అందులో ఎన్ని మతపరమైన కేసులు ఉన్నాయి, మరెన్ని రాజకీయ పరమైన కేసులు ఉన్నాయో కూడా స్పష్టం చేసింది.బంగ్లాదేశ్లో జరిగిన అల్లర్ల కారణంగా.. 2024 ఆగస్టు నెలలో ఆ దేశ ప్రధాని షేక్ హసీనా దేశం విడిచి పారిపోయారు. ముఖ్యంగా 15 ఏళ్ల పాలనకు ముగింపు పలికి భారత దేశానికి వలస వచ్చారు. ప్రస్తుతం ఆమె ఇక్కడే ఆశ్రయం పొందుతుండగా.. బంగ్లాదేశ్లో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. నోబెల్ గ్రహీత ముహమ్మద్ యూనస్.. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా ప్రస్తుతం అధికారాలు చేపట్టారు. ఇక అప్పటి నుంచి బంగ్లాదేశ్లో మైనార్టీలు, హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయి. మైనార్టీ వర్గాలపై ముఖ్యంగా హిందువులపై జరుగుతున్న ఈ దాడులు మతపరమైనవి కావని.. ఇందులో ఎక్కువ కేసులు రాజకీయ పరమైనవేనని తాజాగా బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. డిసెంబర్ 11వ తేదీ అంటే శనివారం రోజు విడుదల చేసిన ఈ ప్రకటనలో.. బంగ్లాదేశ్లో ఎన్ని కేసులు నమోదు అయ్యాయి, అందులో ఎన్ని మతపరమైన, రాజకీయపరమైన కేసులు ఉన్నాయో కూడా స్పష్టం చేసింది. ముఖ్యంగా 2024 ఆగస్టు నెలల నుంచి మొత్తం 115 కేసులు నమోదు కాగా.. 100 మందిని అరెస్ట్ చేసినట్లు బంగ్లా సర్కారు వెల్లడించింది.ముస్లిం ఆధిపత్య దేశంలో... హిందూ, బుద్ధ, క్రిస్టియన్ యూనిటీ కౌన్సిల్పై మొత్తం 1769 మతపరమైన దాడులు జరిగినట్లు వివరించింది. ఇందులో దాడులు, విధ్వంసం, దోపిడీ కేసులు ఉన్నాయని స్పష్టం చేసింది.

# వికసిత్ భారత్ లక్ష్యసాధనలో యువతరమే కీలకం

**• యువత సలహాలు స్వీకరిస్తున్నా • రాబోయే 25 సంవత్సరాలు భారతదేశానికి రోడ్ మ్యాప్ రూపకల్పన • జాతీయ యువజన దినోత్సవం లో ప్రధాని మోడీ**

**• స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నివాళులు**

న్యూఢిల్లీ : న్యూఢిల్లీలోని భారత్ మండపంలో యువజన వ్యవహారాల శాఖ రెండు రోజుల విక్షిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ను విజయవంతంగా ప్రారంభించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భారత్ మండపంలో విక్షిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2025లో ప్రదర్శనను సందర్శించారు. తన పర్యటనలో, ప్రధాని మోదీ పాల్గొన్న వారితో సంభాషిం చారు. వారి ప్రాజెక్టులను పరిశీలించారు.

జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా, స్వామి వివేకానంద జయంతిని స్మరించుకుంటూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ న్యూఢిల్లీలోని భారత్ మండపంలో విక్షిత్ భారత్ యువ నాయకుల డైలాగ్ 2025లో పాల్గొన్నారు. అతను భారతదేశం అంతటా ఉన్న 3,000 మంది డైనమిక్ యువ నాయకులతో నిమగ్నమయ్యాడు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, భారతమండపానికి ప్రాణం పోసిన భారత యువతలోని చురుకైన శక్తిని ఎత్తిచూపారు. దేశ యువతపై అపారమైన విశ్వాసం ఉంచిన స్వామి వివేకానందను యావత్ దేశం స్మరించుకుంటూ నివాళులు అర్పిస్తున్నదని ఆయన వ్యాఖ్యానించారు. తన శిష్యులు యువ తరం నుండి వస్తారని, ప్రతి సమస్యను సింహాలలా పరిష్కరిస్తారని స్వామి వివేకానంద విశ్వసించారని ఆయన అన్నారు. స్వామీజీ యువతను విశ్వసించినట్లే స్వామిజీపై, ఆయన విశ్వాసాలపై తనకు పూర్తి విశ్వాసం ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా యువత పట్ల ఆయనకున్న దృక్పథం గురించి తాను పూర్తిగా విశ్వసిస్తున్నానని ఆయన తెలిపారు. స్వామి వివేకానంద ఈ రోజు మన మధ్య ఉన్నట్లయితే, 21వ శతాబ్దపు యువకుల మేల్కొన్న శక్తిని మరియు చురుకైన ప్రయత్నాలను చూసినప్పుడు ఆయన కొత్త విశ్వాసంతో నిండిపోతారని ప్రధాని ఉద్ఘాటించారు.

భారత్ మండపంలో జరిగిన జి-20 ఈవెంట్ను గుర్తుచేసుకున్న మోదీ, భారత దేశ యువత రాబోయే 25 సంవత్సరాల భారతదేశానికి సంబంధించిన రోడ్మ్యాప్ను చార్ట్ చేస్తున్నప్పుడు ప్రపంచ భవిష్యత్తు గురించి చర్చించడానికి ప్రపంచ నాయకులు ఒకే వేదికపై ఉన్నారని శ్రీ మోదీ అన్నారు. కొన్ని నెలల క్రితం తన నివాసంలో యువ అథ్లెట్లను కలుసుకోవడం గురించి ఒక ఉదంతాన్ని పంచుకుంటూ, "ప్రపంచానికి, మీరు ప్రధానమంత్రి కావచ్చు, కానీ మాకు మీరు పరమ మిత్ర" అని ఒక అథ్లెట్ వ్యాఖ్యానించడాన్ని హైలైట్ చేశాడు. స్నేహంలో బలమైన బంధం విశ్వాసమేనని పేర్కొంటూ, భారతదేశ యువతతో తన స్నేహ బంధాన్ని ప్రధాని నొక్కి చెప్పారు. అతను యువతపై తనకున్న అపారమైన నమ్మకాన్ని వ్యక్తం చేశాడు, ఇది మై భారత్ ఏర్పాటుకు మరియు విక్షిత్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్కు పునాది వేయడానికి స్ఫూర్తినిచ్చింది. భారతదేశంలోని యువతకు ఉన్న సమర్థ్యం త్వరలోనే భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మారుస్తుందని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. లక్ష్యం ముఖ్యమైనది అయినప్పటికీ, అది అసాధ్యమైనది కాదని, నేసేయర్ల అభిప్రాయాలను తొలగిస్తుందని అతను అంగీకరించాడు. లక్షలాది మంది యువకుల సమిష్టి కృషితో దేశం ప్రగతి చక్రాలను నడుపుతుందని, నిస్సందేహంగా దేశం తన లక్ష్యాన్ని చేరుకుంటుందన్నారు.


"చరిత్ర మనకు బోధిస్తుంది మరియు ప్రేరేపిస్తుంది" అని శ్రీ మోదీ అన్నారు మరియు దేశాలు మరియు సమూహాలు, పెద్ద కలలు మరియు తీర్మానాలతో తమ లక్ష్యాలను సాధించిన అనేక ప్రపంచ ఉదాహరణలను హైలైట్ చేశారు. 1930 నాటి ఆర్థిక సంక్షోభాన్ని ఉదాహరణగా పేర్కొంటూ, అమెరికన్లు కొత్త ఒప్పందాన్ని ఎంచుకున్నారని మరియు సంక్షోభాన్ని అధిగమించడమే కాకుండా వారి అభివృద్ధిని వేగవంతం చేశారని అన్నారు. ప్రాథమిక జీవిత సంక్షోభాలను ఎదుర్కొన్నప్పటికీ క్రమశిక్షణ మరియు సమిష్టి కృషితో ప్రపంచ ఆర్థిక మరియు వాణిజ్య కేంద్రంగా రూపాంతరం చెందిన సింగపూర్ గురించి కూడా ఆయన ప్రస్తావించారు. స్వాతంత్ర్య పోరాటం, స్వాతంత్ర్యానంతరం ఆహార సంక్షోభాన్ని అధిగమించడం లాంటి ఉదాహరణలు భారత్లో ఉన్నాయని ప్రధాని వ్యాఖ్యానించారు. పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవడం మరియు వాటిని నిర్ణీత వ్యవధిలో సాధించడం అసాధ్యం కాదని ఆయన నొక్కి చెప్పారు. స్పష్టమైన లక్ష్యం లేకుండా ఏదీ సాధించలేమని, నేటి భారతదేశం ఈ ఆలోచనతో పనిచేస్తోందని ఆయన అన్నారు.





గత దశాబ్దంలో సంకల్పం ద్వారా లక్ష్యాలను సాధించడంలో అనేక ఉదాహరణలను హైలైట్ చేస్తూ, భారతదేశం బహిరంగ మలవిసర్జన రహితంగా మారాలని సంకల్పించిందని, 60 నెలల్లోనే 60 కోట్ల మంది పౌరులు ఈ లక్ష్యాన్ని సాధించారని ప్రధాని వ్యాఖ్యానించారు. భారతదేశంలోని దాదాపు ప్రతి కుటుంబానికి ఇప్పుడు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని మరియు మహిళల వంటశాలలను పొగ నుండి విముక్తి చేయడానికి 100 మిలియన్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించబడ్డాయని ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు. భారతదేశం వివిధ రంగాలలో తన లక్ష్యాలను నిర్ణీత సమయానికి ముందే సాధిస్తోందని పేర్కొన్న శ్రీ మోదీ, కోవిడ్-19 మహమ్మారి సమయంలో, టీకాల కోసం ప్రపంచం కష్టపడుతుండగా, భారతీయ శాస్త్రవేత్తలు ముందుగానే వ్యాక్సిన్ను అభివృద్ధి చేశారని అన్నారు. భారతదేశంలో ప్రతి ఒక్కరికీ టీకాలు వేయడానికి 3-4 సంవత్సరాలు పడుతుందని అంచనాలు ఉన్నప్పటికీ, దేశం రికార్డు సమయంలో ప్రపంచంలోనే అతిపెద్ద టీకా ప్రచారాన్ని నిర్వహించిందని ఆయన తెలిపారు. గ్రీన్ ఎనర్జీ పట్ల భారతదేశం యొక్క నిబద్ధతను ప్రధాని ఎత్తిచూపారు, షెడ్యూల్ కంటే తొమ్మిదేళ్ల ముందుగానే పారిస్ ఒప్పంద కట్టుబాట్లను నెరవేర్చిన మొదటి దేశం భారత్ అని పేర్కొన్నారు. 2030 నాటికి పెట్రోల్లో 20% ఇథనాల్ కలపాలనే లక్ష్యాన్ని కూడా ఆయన ప్రస్తావించారు, గడువు కంటే ముందే భారతదేశం దీనిని సాధించాలని నిర్ణయించుకుంది. ఈ విజయాలు ప్రతి ఒక్కటి స్ఫూర్తిదాయకంగా పనిచేస్తాయని, అభివృద్ధి చెందిన దేశంగా మారే లక్ష్యానికి భారత్ను చేరువ చేస్తుందని ఆయన అన్నారు.వికసిత్ భారత్ లక్ష్యసాధనలో దేశ యువత చాలా కీలకపాత్ర పోషిస్తున్నారని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఢిల్లీ భారత మండపంలో వికసిత్ భారత్ యంగ్లీడర్స్ డైలాగ్ను ప్రధాని మోదీ ప్రారంభించారు. దేశ నలుమూలల నుంచి యువ ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. భారత ప్రతిష్టను యువత అన్ని రంగాల్లో అంతర్జాతీయ స్థాయిలో చాటుతున్నారని మోదీ ప్రశంసించారు. భారతీయుడు చంద్రుడిపై అడుగు పెట్టాలని, అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు.


నేషనల్ యూత్ డే సందర్భంగా స్వామి వివేకానందకు ప్రధాని మోదీ ఘననివాళి అర్పించారు. పాలసీ రూపకల్పనలో అధికారులు , మంత్రుల సలహాలతో పాటు తాను యువత సలహాలు కూడా తీసుకుంటునట్టు చెప్పారు మోదీ.. లక్షమంది యువనేతలను తయారు చేయడం తన లక్ష్యమని ఎర్రకోట సాక్షిగా తాను చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశం గురించి ఆయన కలను నెరవేర్చడానికి మేము కట్టుబడి ఉన్నాము" అనిప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.







## ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఎస్ జైశంకర్



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడిగా మరో మారు విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి భారత్ తరపున కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ హాజరుకానున్నట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ పర్యటన సందర్భంగా.. జైశంకర్ అమెరికా కొత్త పరిపాలనాధికారులతో పాటు వివిధ దేశాల అధినేతలతో చర్చల్లో పాల్గొనే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.నవంబర్లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్ను రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ ఓడించి.. ఘన విజయం సాధించారు. జనవరి 20న అమెరికా 47వ నూతన అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి అమెరికా క్యాపిటల్ భవనంలోని వెస్ట్ ఫ్రంట్ ప్రాంతం వేదిక కానుంది. ఈ కార్యక్రమానికి భారీఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రపంచ దేశాల అధినేతలు ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరుకానున్నట్లు సమాచారం. కాగా ఈ కార్యక్రమంలో భారతీయ అమెరికన్ ఫోల్బ్యాండ్ సందడి చేయనున్నట్లు సమాచారం.

## ఢిల్లీ ముఖ్య మంత్రి విజ్ఞప్తికి భారీ స్పందన..

**నాలుగు గంటల్లోనే 11 లక్షల రూపాయల విరాళాలు**

**ముఖ్యమంత్రి అతిషి కీలక నిర్ణయం తీసుకున్నారు.**

**ఎన్నికల ప్రచార ఖర్చుల కోసం కొత్త కాన్సెప్ట్**

**క్రౌడ్ ఫండింగ్ ద్వారా నిధులు సేకరణ**



న్యూఢిల్లీ : పోలింగ్ గడువు సమీపిస్తుండడంతో దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికల వేడి తారాస్థాయికి చేరుకుంటోంది. అన్ని పార్టీలు ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నాయి. ప్రధాన పోటీ అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ మధ్యే ఉంది. కాంగ్రెస్ కూడా ఒంటరిగా బరిలోకి దిగడంతో త్రిముఖ పోటీ తలెత్తడం ఖాయం. ఢిల్లీఅసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరుగుతాయని తెలిసిందే. అదే నెల 8న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈ నెల 10న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయబడింది. ఆ రోజు నుంచి నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి ఈ నెల 17 చివరి తేదీ.

ఈ పరిస్థితుల మధ్య ముఖ్యమంత్రి అతిషి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ప్రచార ఖర్చుల కోసం ఆమె కొత్త కాన్సెప్ట్తో ముందుకు వచ్చారు. క్రౌడ్ ఫండింగ్ ద్వారా నిధులు సేకరించాలని ఆమె నిర్ణయించింది. ఆమె ఈ ఉదయం తన నియోజకవర్గంలో క్రౌడ్ ఫండింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషికి క్రౌడ్ ఫండింగ్ కింద కేవలం 4 గంటల్లోనే 11 లక్షల రూపాయలకు పైగా విరాళాలు అందాయి. 190 మంది అతిషికి రూ.11 లక్షల 2 వేల 606 విరాళంగా ఇచ్చారు. అతిషి ఉదయం 10 గంటలకు క్రౌడ్ ఫండింగ్ కోసం విజ్ఞప్తి చేశారు. కల్కాజీ నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి అతిషి రూ.40 లక్షల క్రౌడ్ ఫండింగ్ కోసం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎన్నికల్లో పోటీ చేయడానికి నాకు డబ్బు అవసరమని అతిషి చెప్పింది. ఎన్నికల్లో పోటీ చేయడానికి నాకు రూ. 40 లక్షలు కావాలి. నా క్రౌడ్ ఫండింగ్ ప్రచారానికి మద్దతు ఇవ్వండి. మేము పారిశ్రామికవేత్తల నుండి విరాళాలు తీసుకోబోమని అతిషి చెప్పారు. మేము ప్రజల నుండి వచ్చే విరాళాలతో ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. అతిషి వెబ్సైట్ లింక్ను విడుదల చేస్తూ.. ఒక నాయకుడు ప్రజా విరాళాలతో ఎన్నికల్లో పోటీ చేస్తే, ఏర్పడిన ప్రభుత్వం అతని కోసం పనిచేస్తుందని, అతను పారిశ్రామికవేత్తల నుండి డబ్బు తీసుకొని పోటీ చేస్తే, అది అతనికి పని చేస్తుందని అన్నారు.

ఆమ్ ఆద్మీ పార్టీ ఏర్పడినప్పటి నుండి ఢిల్లీలోని సామాన్య ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతు ఇవ్వడానికి, ఎన్నికల్లో పోటీ చేయడానికి విరాళాలు ఇచ్చారని అతిషి విలేకరుల సమావేశంలో అన్నారు. 2013లో కూడా ప్రజలు ఎన్నికల్లో చిన్న చిన్న విరాళాలు ఇచ్చారు. 2013లో తను మొదటి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ఇంటింటికి వెళ్ళానన్నారు. ప్రజలు అప్పుడు 10 రూపాయలు, 50 రూపాయలు, 100 రూపాయల ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ నిజాయితీ గల రాజకీయాలు పెద్ద వ్యాపారవేత్తల నుండి విరాళాలు తీసుకోకపోవడం వల్లే సాధ్యమయ్యాయని ఆయన అన్నారు. వ్యాపారవేత్తల నుండి డబ్బు తీసుకున్న పార్టీలు, ఆ తర్వాత వారి ప్రభుత్వాలు వ్యాపారవేత్తల కోసం పనిచేస్తాయన్నారు. బిజెపి జాబితాకు సంబంధించి రెండు విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అతిషి అన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి బిజెపికి అభ్యర్థి లేరు. లేకపోతే ఎందుకు అంత సమయం తీసుకుంటుంది. బిజెపి సీనియర్ నాయకులు ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా లేరని వినిపిస్తోందన్నారు.

# అస్సాం బొగ్గు గనిలో ప్రమాదం

**• 4 మృతదేహాలు స్వాధీనం.. • అకస్మాత్తుగా వచ్చి చేరిన వరద కారణమన్న అధికారులు**

**• మరో ఐదుగురు వరకు మైనర్ బాలులు చిక్కుకుని ఉన్నట్టు సమాచారం**

**• రాష్ట్రంలో రాజకీయ రచ్చ మొదలు..**

డిమా హసావో :అసోంలోని డిమా హసావో జిల్లాలోని గనిలో అక్రమ మైనింగ్ చేస్తుండగా అకస్మాత్తుగా వచ్చి చేరిన వరద నీటిలో చిక్కుకున్న కార్మి కుల్లో ఆదివారం మరో మూడు మృతదేహాలని అధికారులు వెలికి తీశారు. ఘటన జరిగిన ఆరు రోజులకు వీరి మృతదేహాలను స్వాధీనం చేసుకు నేందుకు సమయం పట్టింది. దీంతో సహాయక చర్యలు ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం నలుగురు కార్మికుల మృతదేహాల్ని కనుక్కున్నట్లైంది. కాగా.. ఈ ప్రమాదంలో మరో ఐదుగురు వరకు మైనర్ బాలులు చిక్కుకుని ఉంటారని అనుమానిస్తున్నారు. వారంతా.. ఈ పాటికే మరణించి ఉంటారని.. ఇప్పటికే ఐదు రోజులు కావడం, పూర్తిగా నీటితో మునిగిపోవడంతో బతికి ఉండే అవకాశాలు లేవని అంటున్నారు.

దిమా హసావో గనిలో.. విస్తృతమైన బొగ్గు, సున్నపురాయి, గ్రానైట్ లభిస్తుంది. ప్రభుత్వం మూసేసిన గనిలో అక్రమంగా తవ్వకాలు చేపట్టిన కారణంగా ఈ ప్రమాదం జరగగా.. అందుకు కారణమైన ఓ వ్యక్తిని దీమా హసావో పోలీసులు ఇప్పటికే అరెస్టు చేయగా.. తాజాగా అబ్దుల్ గనన్ లస్కర్ అనే మరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై స్పందించిన అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ.. ఇది అక్రమ గని కాదని వెల్లడించారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ.. అస్సాం మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించిందని, 12 ఏళ్ల క్రితం తవ్వకాలు నిలిపివేసినట్లు వెల్లడించారు. అయితే.. ప్రమాద సమయంలో ఎలాంటి అనుమతులు



లేకుండా.. అక్రమంగా, చట్టవిరుద్ధంగా మైనింగ్ చేపట్టారని తెలిపారు.

**రాజకీయ ఆందోళనలు**

ఈ ఘటన అస్సాం రాష్ట్రంలో రాజకీయంగా కలకలం రేపింది. 2014లోనే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) నిషేధించినప్పటికీ.. మైనింగ్ ఎలా జరిగిందని ప్రశ్నిస్తున్నారు. స్థానిక అధికారులకు తెలియకుండా అక్రమ మైనింగ్ కార్యకలాపాలు ఎలా జరుగుతాయంటూ ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. ఈ ఘటనపై విచారణ జరిపేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలని కోరుతూ అస్సాం కాంగ్రెస్ నాయకుడు, లోక్సభ ఎంపీ గౌరవ్ గొగోయ్ ప్రధానికి మోదీకి లేఖ రాశారు.

గనిలో అక్రమ మైనింగ్ కార్యకలాపాలను పరిశీలించాలని, ఈ విషాదానికి బాధ్యులను గుర్తించి శిక్షించాలని అస్సాం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. రాథోల్ మైనింగ్పై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ %-చీ+ు% నిషేధాన్ని అమలు చేయడంలో వైఫల్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నిషేధాన్ని అమలు చేయడంలో.. స్థానిక అధికారులు, జిల్లా యంత్రాంగంతో పాటు పోలీసుల శాఖ వైఫల్యాలపై సిట్ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఇక్కడే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లోని గనుల్లోనూ పదేపదే ప్రమాదాలు జరుగుతున్నా.. ఈ చట్టవిరుద్ధ కార్యకలాపాలు ఎలా కొనసాగుతున్నాయని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం పదేపదే జాగ్రత్తలు, అక్రమ మైనింగ్ పై చర్యల గురించి ప్రస్తావిస్తున్నా.. కర్బీ అంగ్లాంగ్, దిమా హసావో సహా ఎగువ అస్సాంలోని ఇతర అక్రమ మైనింగ్ నిరాటంకంగా కొనసాగుతున్న విషయాన్ని ప్రస్తావిస్తున్నారు.

ఈ ఘటనలో దిమా హసావో అటానమస్ కౌన్సిల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు దెబోలాల్ గొర్లోసా అక్రమ మైనింగ్ కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ కాంగ్రెస్ పార్టీ ఆరోపణలు చేస్తోంది. బీజేపీ సభ్యుడు గొర్లోసా, అతని భార్యపై ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్.. వీరిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఆరోపణల్ని గోర్లోసా ఖండించారు. తనపై జరుగుతుంది అంతా రాజకీయ దాడిగా కొట్టిపారేశారు. రథోల్ మైనింగ్ను న్యాయస్థానం నిషేధించిదని, అందులోని ఎవరో ప్రవేశిస్తే తామకేంటి సంబంధం అని ప్రశ్నించారు. విచారణ జరుగుతోందని అందులో అన్ని విషయాలు వెల్లడవుతాయన్నారు.

ఇదే విషయమైన.. ముఖ్యమంత్రి భిస్వంత్ కుమార్ శర్మను ప్రశ్నించగా.. ప్రమాద ఘటనపై అన్ని అంశాల్ని దర్యాప్తు బృందం పరిశీలనలోకి తీసుకుంటుందన్న సీఎం.. అక్కడ జరిగిన విచారకర ఘటనను రాజకీయం చేయడం తగదని వ్యాఖ్యానించారు.

## బిజాపూర్లో ఎన్కౌంటర్

**ముగ్గురు నక్సల్స్ హతం**



రాయపూర్: ఛత్తీస్గఢ్లోని బిజాపూర్ జిల్లాలో ఆదివారం ఉదయం ఎన్కౌంటర్ చోటు చేసు కుంది. ముగ్గురు నక్సల్స్ను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. భద్రతా బలగాలు నక్సల్స్ ఏరివేత ఆపరేషన్లో ఉండగా ఇంద్రావతి నేషనల్ పార్క్ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎన్కౌంటర్ చోటుచేసుకున్నట్టు బస్తర్ రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందరాజ్ పి తెలిపారు. జిల్లా రిజర్వ్ గార్డులు , స్పెషల్ టాస్క్ ఫోర్స్ , జిల్లా బలగాలు ఈ ఆపరేషన్లో పాల్గొన్నట్టు చెప్పారు

# మహా కుంభ మేళాకు సర్వం సిద్ధం

**• నీరు, భూమి, ఆకాశంపై నిఘా పెట్టిన భద్రతా సంస్థలు.**

**• కుంభమేళాను సురక్షితంగా, చక్కగా నిర్వహించే పనిలో పోలీసు యంత్రాంగం**

ప్రయాగ: ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం.. ఎవరూ ఆహ్వానించకుండానే కోట్లాది మంది అక్కడికి తరలి వస్తారు. ఎవరూ సూచించకుండానే ఆధ్యాత్మిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతాయి. ఇసుక వేస్తే రాలనంత జనం అక్కడకు చేరుకుంటారు. త్రివేణి సంగమం తీరంలో మహా కుంభమేళా సందర్భంగా ఇక్కడ కోట్లాది మంది ఆధ్యాత్మిక భావాలలో మునిగిపోతారు. భూమిపై అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే గొప్ప ఆధ్యాత్మిక వేడుక. ఒకే చోట ఇంత మంది ప్రజలు గుమిగూడే ఈ మతపరమైన ఉత్సవం అంతరిక్షం నుండి చూడగలిగే అరుదైన వేదిక. ఇది హిందువుల అతిపెద్ద సమావేశం అయినప్పటికీ, స్వదేశీ.. విదేశాల నుండి లెక్కలేనంత మంది కూడా ఇందులో పాల్గొంటారు. ఈ కారణంగా యునెస్కో గుర్తింపు పొందిన ఈ మహా కుంభమేళా ప్రపంచానికి గొప్ప పండుగగా నిలుస్తుంది. ఇది ప్రతి 12 సంవత్సరాలకు కోటి మంది భక్తులను స్వాగతిస్తుంది. సంక్రాంతి నుండి శివరాత్రి వరకు ఈ ప్రాంతం 45 రోజుల పాటు భక్తుల ఆనందోత్సాహాలతో నిండి ఉంటుంది.

2025 మహా కుంభమేళాను సురక్షితంగా, చక్కగా నిర్వహించడానికి పోలీసు యంత్రాంగం కూడా పూర్తిగా సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది. భద్రతా సంస్థలు పూర్తిగా అప్రమత్తంగా ఉన్నాయి. గట్టి భద్రతా ఏర్పాట్లను నిర్ధారించడానికి ఉత్తరప్రదేశ్ పోలీసులు, కుంభమేళా పోలీసులు, ఎన్ఎస్జి, ఉగ్రవాద నిరోధక దళం , జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం,ఇతర పారామిలిటరీ దళాలు నిరంతరం మాక్ డ్రిల్లను నిర్వహిస్తున్నాయి.

అత్యవసర సమయాల్లో మహా కుంభ్ లో పాల్గొనే భక్తులకు మెరుగైన భద్రత కల్పించడం ఈ మాక్ డ్రిల్ ల ప్రధాన లక్ష్యం.



ఎన్ఎస్జి, ఉగ్రవాద నిరోధక దళం , జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం), జల పోలీసులు ప్రయాగ్రాజ్లోని బోట్ క్లబ్లో సంయుక్తంగా మాక్ డ్రిల్ను నిర్వహించాయి. ఈ కసరత్తులో ఉగ్రవాద దాడి దృశ్యం క్రియేట్ చేశారు. దీనిలో బందీలను తీసుకోవడంతో పాటు ఉగ్రవాదులు తీసుకెళ్లే డర్టీ బాంబు కూడా ఉంది. ఎన్ఎస్జి బృందాలు ఎస్డిఆర్ఎఫ్ పడవ ద్వారా , రోడ్డు ద్వారా రెండు దిశల నుండి లక్ష్యాన్ని చేరుకున్నాయి. బందీలను విడిపించి భవనంలో రసాయన, జీవ, రేడియోలాజికల్, న్యూక్లియర్ ముప్పును తటస్థీకరించడాన్ని ప్రదర్శించాయి.

**మాక్ డ్రిల్లో ఎన్ఎస్జి అద్భుతమైన ప్రదర్శన**

మాక్ డ్రిల్ సమయంలో ఎన్ఎస్జి కమాండోలు ఉగ్రవాదుల బందీలుగా ఉన్న భక్తులను రక్షించడం, బాంబు పేలుడు నుండి ప్రజలను రక్షించడం, లైవ్ బాంబును నిర్వీర్యం చేయడం వంటి వాటిని ప్రదర్శించారు. మహా కుంభ్ లో ఎన్ఎస్జి బృందాలు కూడా మోహరించబడతాయి. ఈ బృందాలు డర్టీ బాంబులు, ఆత్మాహుతి దాడులు , రసాయన, జీవ, రేడియోలాజికల్ మరియు అణు ముప్పులను ఎదుర్కోగల పూర్తి సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి.

**రసాయన దాడిని ఎదుర్కోవడానికి ఎన్డిఆర్ఎఫ్ సిద్ధం**

మహా కుంభమేళా సమయంలో రసాయన దాడి జరిగినా ఎదుర్కోవడానికి ఎన్డిఆర్ఎఫ్ బృందాలు మాక్ డ్రిల్లు కూడా నిర్వహించాయి. ఈ కాలంలో అత్యవసర పరిస్థితుల్లో త్వరిత ప్రతిస్పందన కోసం ప్రణాళికను పరీక్షించారు. రసాయన, ఇతర ప్రమాదాల ప్రభావాన్ని తగ్గించడంలో..సహాయక చర్యలలో ఎన్డిఆర్ఎఫ్ బృందాలు తమ సామర్థ్యాన్ని నిరూపించుకుంటున్నాయి.



# ఆరోగ్య ప్రదాతలు


# భోగి మంటలు

## చెడుని వీడమని సంకేతాలు

## అనిర్వచనీయమైన ఆధ్యాత్మిక ప్రాముఖ్యతలు

**'భగ' అనే పదం నుంచి భోగి అన్నమాట పుట్టిందని శాస్త్ర వచనం. 'భగ' అంటే 'మంటలు' లేదా 'వేడి'ని పుట్టించడం అని అర్థం. మరోక అర్థంలో భోగం అంటే సుఖం పురాణాల ప్రకారం ఈరోజున శ్రీ రంగనధాస్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని దీనికి సంకేతంగా 'భోగి పండగ' ఆచరణలోకి వచ్చిందని పురాణ గాథ. అయితే చాలామంది భావించే విధంగా భోగి మంటలు వెచ్చదనం కోసం మాత్రమే కాదు ఆరోగ్యం కోసం కూడా. అలాంటి ఈ పండుగను అనాథిగా ఆచారిస్తూ రావడానికి గల కారణం, ఆరోగ్య రహస్యలు గురించి సవివరంగా చూద్దామా..!**

భోగి, సంక్రాతి పండుగను దక్షిణ భారతదేశంలో అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. భోగి నాడు ఎన్నో పద్ధతుల్ని అనుసరిస్తూ ఉంటాం. భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ ఇలా నాలుగు రోజులు పాటు సంక్రాంతి పండుగను జరుపుకుంటాము. ఈ పండుగను పెద్ద పండుగ అని కూడా అంటారు. భోగి, సంక్రాతి పండుగను దక్షిణ భారతదేశంలో అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. భోగి నాడు ఎన్నో పద్ధతుల్ని అనుసరిస్తూ ఉంటాం. భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ ఇలా నాలుగు రోజులు పాటు సంక్రాంతి పండుగను జరుపుకుంటాము. ఈ పండుగను పెద్ద పండుగ అని కూడా అంటారు. మొదటి రోజు వచ్చేది భోగి పండుగ. పండుగ విశేషాలలోకి వెళితే... మొదటి రోజు మనం జరుపుకునే భోగి పండుగ తేదీ, ఆ రోజు ఏం చేస్తే మంచి జరుగుతుంది..? వంటి విషయాల గురించి ఇ ఎ ౕ ౢ ౣ డ ే తెలుసుకుందాం. దక్షిణ భారత దేశంలో సంక్రాంతి పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటాము. ఈ పండుగ ఆర్థిక శ్రేయ-స్సుకి చిహ్నంగా జరుపుకుంటాము. భోగినాడు సూర్యుడు ఉత్తర ఆయనంవైపు పయనం ప్రారంభిస్తారు. సూర్యుడు కొంత కాలం భూమధ్యరేఖకి దక్షిణం వైపు ప్రయాణించి ఆ తర్వాత దక్షిణం నుంచి దిశ మార్చుచుని ఉత్తరం వైపు ప్రయాణిస్తాడు. సూర్యుడు ప్రయాణించే దిక్కుని బట్టి దక్షిణం వైపు పయనిస్తే దక్షిణానయం.. ఉత్తరం వైపు పయనిస్తే ఉత్తరాయణం అం టారు. మకర రాశిలోకి ప్రారంభ దశలో ఆ సూర్యని కాంతి సకల జీవరాశుల మీద పడడంతో మంచి జరుగుతుందని శాస్త్రం చెపుతోంది. సూర్యుడే ఆరోగ్యకారుడు ఆ ఆరోగ్యాన్ని ఇవ్వమని కోరుకునే పండుగ ఈ మకర సంక్రాంతి.. ఇక భోగ భాగ్యాలను అందించే పండుగ భోగి అని పెద్దలు చెపుతున్నారు.



### మొదటి పండుగ

సంక్రాంతి పండుగలో మొదటిది భోగి పండుగ. భోగి రోజున ఇంద్ర దేవుడు, వరుణ దేవుడిని పూజిస్తారు. వర్షాలు వచ్చి పంటలు బాగా పండాలని కోరుకుంటారు. ఈ పండుగను రైతు వర్గం ప్రత్యేకంగా జరుపుకుంటారు. ప్రజలు భోగి మంటలు వేస్తారు. భోగి అంటే సుఖం, ఆనందం. సంక్రాంతి పర్వదినాల ప్రారంభంగా జరుపుకునే ఈ పండుగ చాలా ప్రాముఖ్యతను కలిగి ఉంది. భోగి రోజున పాత బట్టలు, చెత్త, పాడైన వస్తువులను భోగి మంటలో వేయడం ఆనవాయితీ. ఇది పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి, కొత్త సంవత్సరాన్ని స్వాగతించడం వంటిది. భోగి మంటలో పాత వస్తువులను వేయడం వల్ల ఇల్లు శుభ్రంగా మారి, కొత్త శక్తిని పొందుతుందని నమ్మకం. ఇది కొత్త సంవత్సరానికి ఆరంభానికి ప్రతీక. జనవరి మాసంలోచలి అధికంగా ఉండడం వలన చలిని తప్పించుకోవడం కోసం కూడా ఈ భోగి వేస్తుంటారు అని కొందరి నమ్మకం.

### అగ్నిదేవుడిని ఆరాధిస్తూ..

ఈ భోగి మంటల్లో పిడకలతో పాటు రావి, మామిడి, మేడి, ఔషధ చెట్ల కలప, ఆవు నెయ్యి వేస్తారు. ఆవు నెయ్యి, ఆవు పిడకలను మంటల్లో వేయడం వల్ల శక్తివంతమైన గాలి విడుదలవుతుంది. అందుకే భోగి మంటలను ప్రతి పలెటూళ్లో విధిగా వేస్తారు. అంతేకాదు ఊళ్లో ఉండే వారందరినీ కులాలకు అతీతంగా అందరినీ ఒకేచోట చేర్చి, ఐక్యమత్యం పెంచడంలో కూడా భోగి ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాదు అగ్నిదేవుడిని ఆరాధిస్తూ.. వాయుదేవునికి గౌరవం ఇచ్చినట్టు భావిస్తారు.

### అందరూ ఓకే చోటకు..

ఈ భోగి మంటల్లో పిడకలతో పాటు రావి, మామిడి, మేడి, ఔషధ చెట్ల కలప, ఆవు నెయ్యి వేస్తారు. ఆవు నెయ్యి, ఆవు పిడకలను మంటల్లో వేయడం వల్ల శక్తివంతమైన గాలి విడుదలవుతుంది. అందుకే భోగి మంటలను ప్రతి పలెటూళ్లో విధిగా వేస్తారు. అంతేకాదు ఊళ్లో ఉండే వారందరినీ కులాలకు అతీతంగా అందరినీ ఒకేచోట చేర్చి, ఐక్యమత్యం పెంచడంలో కూడా భోగి ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాదు అగ్నిదేవుడిని ఆరాధిస్తూ.. వాయుదేవునికి గౌరవం ఇచ్చినట్టు భావిస్తారు.

### భోగి ఆధ్యాత్మిక ప్రాముఖ్యత

ఈ సంక్రాంతి పండుగ ఇంద్రుడి ఆరాధనకు అంకితం చేయబడింది. రైతులు ఇంద్రుడి అనుగ్రహం పొందడానికి మంచి పంటను కలగాలని కోరుకుంటూ పూర్తి ఆచారాలతో ఇంద్రుడిని ఆరాధిస్తారు.

### భోగి పేరేలా వచ్చిందంటే..

భుగ్ అనే సంస్కృత పదం నుంచి భోగి అనే పదం వచ్చిందని చరిత్ర ద్వారా తెలుస్తోంది. భోగం అంటే సుఖం. పురాణాల ప్రకారం, శ్రీ రంగనాథ స్వామిలో గోదా దేవి లీనమై భోగాన్ని పొందిందని.. దానికి సంకేతంగానే భోగి పండుగ ఆచరణలో వచ్చినట్లు పెద్దలు చెబుతారు. మరో కథనం మేరకు.. శ్రీ మహా విష్ణువు వామనుడి అవతారంలో వచ్చి బలి చక్రవర్తిని పాతాళంలోకి తొక్కింది కూడా భోగి రోజునే. ఇంకోవైపు ఇంద్రుడి పొగరును అణచివేస్తూ గోవర్ధన పర్వతం ఎత్తిన పవిత్రమైన రోజు కూడా భోగి రోజే అని పెద్దలు చెబుతారు. అంతేకాదు రైతుల కోసం ఈశ్వరుడు నందిని భూమికి పంపిన పవిత్రమైన రోజునే భోగి రోజు అని.. అందుకే ఈరోజు భోగి పండుగను జరుపుకుంటారు.

### భోగి పండుగ ఎప్పుడు వచ్చింది?

2025 లో భోగి పండుగ ఎప్పుడు వచ్చింది అనేది చూస్తే.. భోగి పండుగ 2025 జనవరి 13న వచ్చింది. పండుగను ముఖ్యంగా ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఉత్సాహంగా జరుపుకుంటారు.

**– జూలూరి భార్గవి సరస్వతి, 8790496969**



### పురాణాల ప్రకారం

అలాగే పురాణాల ప్రకారం రంగనాథ స్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందాలని అందుకు సంకేతంగా భోగి పండుగ ఆచంణలోకి వచ్చినట్లు పలువురు చెప్తూ ఉంటారు. ఇంద్రుడి పొగరుని అణచివేస్తూ గోవర్ధన పర్వతం ఎత్తిన నాడు కూడా భోగి రోజు అని అంటూ ఉంటారు. ఈశ్వరుడు నందిని రైతుల కోసం భూమి పైకి ఈరోజు పంపించారని అందుకని భోగి పండుగ చేసుకోవాలని ఇంకొం దరు అంటూ ఉంటారు.

### బొమ్మల కొలువు



సంక్రాంతి అంటేనే... సంతోషాల సంరంభం. మన పండుగల్లో అతి పెద్ద పండుగ అంటే.. అది సంక్రాంతే. ఆ రోజున ధన, ధాన్యాలతో తెలుగు లోగిళ్లు కళకళలాడిపోతుంటాయ్. అందుకే... రకరకాల వేడుకలతో సంక్రాంతి జరుపుకుంటారు తెలుగువారు. వాటిలో బొమ్మలకొలువు ఒకటి. సంక్రాంతి వేడుకల్లో బొమ్మల కొలువు జరుపుకోవడం వెనక గొప్ప ఆంతర్యమే ఉంది. పురాణ ఘట్టాలను జప్తికి తెచ్చేలా బొమ్మల్ని అక్కడ అమర్చడం జరుగుతుంది. తద్వారా... ఆ పురాణ విశేషాలు మన తర్వాతి తరం వారికి తెలియజేయాలనే సంకల్పం నుంచి పుట్టికొచ్చిన తంతు..' బొమ్మల కొలువు'.భోగి పండుగ రోజున సాయంత్రం వేళలో బొమ్మల కొలువు నిర్వహిస్తారు. ఇదే రోజున చిన్నారుల తలపై భోగి పళ్లను పోస్తారు. ఇదే రోజున బదరీ వనంలో శ్రీహరిని పిల్లాడిగా మార్చి దేవతలంతా బదరీ పళ్ల(రేగు పళ్లు)తో అభిషేకం చేశారు. అవే కాలానుగుణంగా వచ్చిన మార్పులో భోగి పళ్లుగా మారాయి. వీటితో పాటు పూలు, శనగలు కూడా కలిపి చిన్నారులపై వేయడం వల్ల వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారని చాలా మంది నమ్ముతారు.



## ఐపీఎల్ 2025.. మార్చి 23న ప్రారంభం.. ఫైనల్ మే 25

### బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా కీలక ప్రకటన

ఐపీఎల్ 2025 సీజన్‌కు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చింది. మార్చి 23 నుంచి ప్రారంభం కానుందని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వెల్లడించారు. మే 25న ఫైనల్ మ్యాచ్ ఉంటుందని తెలిపారు. బీసీసీఐ ప్రత్యేక సాధారణ సమావేశం ముంబయిలో జరిగింది. ఈ క్రమంలో రాజీవ్ శుక్లా ఐపీఎల్ ప్రారంభం స్పందించారు. అయితే, పూర్తి స్థాయి షెడ్యూల్‌ను మరికొద్ది రోజుల్లో విడుదల చేసే అవకాశం ఉంది.

**జై షా స్థానంలో దేవజిత్ సైకియా :** బీసీసీఐ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించి ఐసీసీ ఛైర్మన్‌గా జైషా వెళ్లిన సంగతి తెలిసిందే. జైషా స్థానంలో కొత్త కార్యదర్శిగా దేవజిత్ సైకియా, ట్రెజరర్‌గా ప్రభ్‌తేజ్ సింగ్ భాటియా ఎంపికైనట్లు బీసీసీఐ ఎస్‌జీఎం వెల్లడించింది.

# వన్డేల్లో మహిళల జట్టు సరికొత్త రికార్డు

## హైయెస్ట్ టోటల్ నమోదు.. ఐదు వికెట్ల నష్టానికి 370 పరుగులు

ఐర్లాండ్ – ఇండియా మహిళల జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ సిరీస్ లో మొదటి మ్యాచ్ నెగ్గి 1– 0 ఆధిత్యంలో ఉన్న భారత మహిళా జట్టు రెండవ వన్డేలో కూడా గెలిచి సిరీస్ ని క్రైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఆదివారం 2 వన్డేలో బరిలోకి దిగింది. రాజ్ కోట్ లోని సౌరాష్ట్ర క్రికెట్ స్టేడియం వేదికగా జరుగుతున్న రెండవ వన్డేలో టాస్ నెగ్గిన భారత మహిళా జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకుంది.

భారత్ నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 370 పరుగులు చేసింది. అయితే భారత బ్యాటింగ్ లో జమీమా రోడ్రిక్స్ (102) సెంచరీ తో చెలరేగింది. తన కెరీర్ లో తొలి వన్డే సెంచరీని నమోదు చేసింది. ఇక ఓపెనర్లు స్మృతి మందాన (73), ప్రతీకా రావల్ (67), హార్లిన్ డియోల్ (89) పరుగులతో రాణించారు. దీంతో భారత మహిళా జట్టు భారీ స్కోర్ ని సాధించింది. ఇప్పటివరకు భారత మహిళా జట్టు చేసిన అత్యధిక స్కోర్ ఇదే.

2017 మే 15వ తేదీన ఐర్లాండ్ మహిళా జట్టుపై 358 పరుగులు చేసి రెండు వికెట్లు కోల్పోయింది. ఇప్పుడు ఆ రికార్డుని బ్రేక్ చేసింది భారత మహిళా జట్టు. ఇక ఈ రెండో వన్డేలో ఐర్లాండ్ బౌలర్లలో ఓర్లా 2, కెల్లీ 2, డెంప్సీ ఒక వికెట్ పడగొట్టారు. అనంతరం 371 పరుగుల భారీ లక్ష్య చేదనకు దిగిన ఐర్లాండ్ ఏడవ ఓవర్ 3 బంతికి తన తొలి వికెట్ ని కోల్పోయింది. 12 పరుగులు చేసిన ఐర్లాండ్ జట్టు కెప్టెన్ గాబి లూయిస్ ని సయాలి సత్ ఘరే పెవిలియన్ చేర్చింది. ప్రస్తుతం ఐర్లాండ్ మహిళా జట్టు 10 ఓవర్లలో 41 పరుగులు చేసి ఒక వికెట్ కోల్పోయింది. ప్రస్తుతం సారా ఫోర్బ్స్ (21లి), వికెట్ కీపర్ కౌంటర్ రీల్లీ (0లి) పరుగులతో క్రీజ్ లో ఉన్నారు. ఈ రెండవ వన్డేలో ఐర్లాండ్ విజయం సాధించాలంటే మరో 330 పరుగులు చేయాల్సి ఉంది.

భారత మహిళా క్రికెటర్లు సత్తా చాటుతున్నారు.సమిష్టి ప్రదర్శన కనబరుస్తూ ఐర్లాండ్ జట్టును ఓడించేందుకు పక్కా ప్రణాళికలు రచిస్తున్నారు. మరోవైపు ఐర్లాండ్ జట్టు కనీసం పోటీ ఇచ్చేందుకు కూడా తడబడుతోంది. ఇక మొదటి వన్డేలో భారత మహిళా జట్టు ఆరు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది.






తొలి వన్డేలో ప్రతీకా రావల్ 96 బంతులలో 89 పరుగులు చేసింది. అలాగే తేజల్ హసన్బీస్ 46 బంతులలో 53 పరుగులతో రాణించి జట్టు అద్భుత విజయాన్ని అందుకునేందుకు సహకరించింది. కానీ బౌలింగ్ విభాగంలో భారత జట్టు అనుకున్నంతగా రాణించలేదు. భారత బౌలింగ్ విభాగంలో ప్రియా మిశ్రా మాత్రమే రెండు వికెట్లు పడగొట్టగా.. సాదు, సయాలి, దీప్తి శర్మ తలో వికెట్ మాత్రమే తీశారు. ఈ రెండవ వన్డేలో ఎలాగైనా విజయం సాధించి సిరీస్ ని క్రైవసం చేసుకోవాలని భారత జట్టు ఆరాటపడుతుంది.

## బీసీసీఐ కొత్త కార్యదర్శిగా దేవ్జిత్ సైకియా



భారత క్రికెట్ నియంత్రణ మండలికి జనవరి 12 ఆదివారం చాలా ప్రత్యేకమైన రోజు . దాదాపు ఒకటి న్నర నెలలు తర్వాత ప్రపంచంలోని అత్యంత ధనిక క్రికెట్ బోర్డు కొత్త కార్యదర్శిని నియమించిం ది. భారత బోర్డులో అత్యంత శక్తివంతమైన స్థానం కార్యదర్శి పదవి . ఇప్పుడు ఈ పదవిని రెండు సంవత్సరాలకు పైగా బీసీసీఐతో అనుబంధం కలిగి ఉన్న దేవ్జిత్ సైకియా చేపట్టబోతున్నారు. ఆదివారం జరిగిన బీసీసీఐ ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో (ఎస్జీఎం) సైకియా పేరును అధికారికంగా ప్రకటించారు. దీంతో దేశంలోని ప్రతి క్రికెట్ అభిమాని కూడా దేవ్జీత్ సైకియా ఎవరో తెలుసుకోవాలనుకుంటారు? ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ బోర్డులో అత్యంత శక్తివంతమైన స్థానానికి ఎలా చేరుకున్నాడో తెలుసుకుందాం.దాదాపు 56 ఏళ్ల దేవ్జీత్ సైకియా సాధారణ క్రికెట్ నిర్వాహకుడు కాదు. అతను స్వయంగా ఫస్ట్ క్లాస్ క్రికెటర్. ఏప్రిల్ 1969లో అస్సాంలోని గౌహతిలో పుట్టి పెరిగిన సైకియా తన పాఠశాల, కళాశాల రోజుల్లో క్రికెట్ కూడా ఆడాడు. అతను అస్సాం రాష్ట్ర జట్టులో కూడా చోటు సంపాదించాడు. 4 రంజీ ట్రోఫీ మ్యాచ్లు ఆడాడు. సైకియా ప్రధానంగా వికెట్ కీపర్. మిడిల్ ఆర్డర్ బ్యాట్స్మన్ కూడా మ్యాచులు ఆడారు.సీనియర్ జట్టులో చేరడానికి ముందు సైకియా 1984లో జూనియర్ స్థాయిలో బిసిసిఐఅతి ముఖ్యమైన టోర్నమెంట్, సీకే నాయుడు ట్రోఫీలో పాల్గొన్నాడు. ఆ తర్వాత త్వరలోనే అస్సాం అండర్–15 జట్టు తరపున విజయ్ మర్చంట్ ట్రోఫీలో ఆడే అవకాశం అతనికి లభించింది. ఈ టోర్నమెంట్లో తన తొలి మ్యాచ్లోనే అతను అజేయంగా 55 పరుగులు చేశాడు. 1987లో తను అండర్–17 విజయ్ హజారే ట్రోఫీలో ఒడిశాపై అద్భుతమైన సెంచరీ సాధించాడు. ఈ ప్రదర్శన ఆధారంగా తను త్వరలోనే సీనియర్ ఈస్ట్ జోన్ జట్టు లో స్థానం పొందాడు. అక్కడ అతను సౌరవ్ గంగూలీ వంటి స్టార్లతో కూడా ఆడ ాటం కనిపించింది. తరువాత 1989లో అతను రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేసి 4 మ్యాచ్లు ఆడాడు.అతను క్రమంగా క్రికెట్ మైదానానికి దూరమయ్యాడు . తన చదువును కొనసాగించడానికి కేవలం 21 సంవత్సరాల వయస్సులో క్రికెట్ కు గుడ్ బై చెప్పాడు. తన న్యాయ విద్యను పూర్తి చేసిన తర్వాత తను దీనినే తన వృత్తిగా చేసుకున్నాడు. సైకియా 1997లో గౌహతి హైకోర్టులో న్యాయవాదిగా తన ప్రాక్టీస్ను ప్రారంభించాడు. క్రమంగా ఆ ప్రపంచంలో తనకంటూ ఒక పేరు సంపాదించుకున్నారు. 2021లో సైకియా అస్సాం అడ్వకేట్ జనరల్గా నియమితుల య్యారు. ఆ పదవిని నిర్వహించిన అతి పిన్న వయస్కుడిగా నిలిచారు.


సైకియా మైదానంలో క్రికెట్ కార్యకలాపాలకు దూరమై ఉండవచ్చు కానీ క్రికెట్ పట్ల అతని ప్రేమ చెక్కుచెదరకుండా ఉంది మరియు స్థానిక స్థాయిలో క్రికెట్ పరిపాలనలో తన స్థానాన్ని సంపాదించుకున్నాడు. 2014లో, అతను అస్సాం క్రికెట్ అసోసియేషన్ (ఏసిఏ)లో కొనసాగుతున్న అవినీతికి వ్యతిరేకంగా కోర్టులో విజయం సాధించాడు. దీని తరువాత, 2016 లో అతను ఏసిఏ ఉపాధ్యక్షుడయ్యాడు. ఆ తర్వాత 2019లో సైకియా మొదటిసారిగా ఏసిఏ కార్యదర్శి అయ్యాడు. ఇక్కడి నుండి 2022లో బిసిసిఐలో జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యాడు. 2024 డిసెంబర్లో జై షా ఐసీసీ ఛైర్పర్సన్గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి సైకియా తాత్కాలిక ప్రాతిపదికన బీసీసీఐ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. బోర్డు రాజ్యాంగం ప్రకారం, ఏదైనా పదవి ఖాళీగా ఉంటే దానిని 45 రోజుల్లోపు భర్తీ చేయాలి. దీనికి ఎన్నికలు నిర్వహించాలి. ఈసారి కూడా అదే ప్రక్రియను అనుసరించి సైకియా కార్యదర్శి పదవికి నామినేషన్ దాఖలు చేశారు. అయితే, అతనికి వ్యతిరేకంగా మరే ఇతర అభ్యర్థి ముందుకు రాలేదు. కాబట్టి జనవరి 12న ఆయన అధికారికంగా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికవుతారు

### ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు

## టీమిండియాకు షాక్

### ఇప్పటికీ కోలుకోని బూమ్రా.

### కప్పుపై ఆశలు వదులుకోవాల్సిందేనా?



వన్డే క్రికెట్లో వరల్డ్ కప్ తర్వాత అంతటి ప్రాధాన్యం ఉన్న టోర్నీ ఛాంపియన్స్ ట్రోఫీ. ఈ ఏడాది జరిగే ఛాంపియన్స్ ట్రోఫీకి సమయం దగ్గర పడుతోంది. కేవలం నెల రోజులు మాత్రమే సమయం ఉంది. ప్రతిష్టాత్మకమైన ఈ మెగా టోర్నీ కోసం ఆతిథ్య పాకిస్తాన్ లో ఏర్పాట్లు జోరందుకున్నాయి. భారత్ మ్యాచ్లు దుబాయ్ లో జరుగనున్నాయి. ఇందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని దేశాలు ఈ టోర్నీలో పాల్గొనే తమ స్క్వాడ్ను ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే న్యూజిలాండ్ ప్రకటించింది. భారత జట్టు కు సంబంధించిన ప్రకటన ఎప్పుడెపుపడా అని అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో టీమిండియాకు షాక్ తగిలింది.

టీమిండియా ఇటీవలే ఆస్ట్రేలియా పర్యటన ముగించుకుని స్వదేశానికి వచ్చింది. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కోల్పోయింది. ఈ నేపథ్యంలో ఛాంపియన్స్ ట్రోఫీలో సత్తా చాటాలని టీమిండియా భావిస్తోంది. ఈ టోర్నీలో అదరగొట్టేందుకు సిద్ధమవుతోంది. అయితే ఆస్ట్రేలియాలో గాయపడిన బూమ్రా ఇంకా కోలుకోలేదు. గాయంతో బాధపడుతున్న మరో పేసర్ మహ్మద్ షమీ రీఎంట్రీ ఇచ్చాడు. అయితే బూమ్రా విషయంలో స్పష్టత లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఆయన గ్రూప్ లెవల్ మ్యాచ్లు ఆడకపోవచ్చని తెలుస్తోంది.

**కారణం ఇదే..**

బూమ్రా ఫిట్నెస్ విషయంలో బీసీసీఐ మల్లగుల్లాలు పడుతోంది. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ లో ఉంచి ట్రీట్మెంట్ చేయిస్తోంది. బీసీసీఐ మెడికల్ టీమ్తోపాటు ఇతర ప్రత్యేక వైద్యుల పర్యవేక్షణలో బూమ్రా కోలుకుంటున్నాడు. అతడికి సర్జరీ చేసే అవకాశం లేదని తెలుస్తోంది. ఈ స్పీడ్స్టర్ ఎప్పటి వరకు పూర్తిగా రికవరీ అవుతాడు అనేది క్లారిటీ లేదు. అందుకే ఛాంపియన్స్ ట్రోఫీకి ప్రకటించే జట్టు విషయంలో బీసీసీఐ తర్జనభర్జన పడుతోందని తెలిసింది. టోర్నీకి ముందు భారత్లో పర్యటించే ఇంగ్లండ్తో టీమిండియా 5 టీ20 మ్యాచ్లు, 3 వన్డే మ్యాచ్లు ఆడనుంది. టీ20 జట్టులో బూమ్రాకు అవకాశం దక్కలేదు. షమీకి ఛాన్స్ ఇచ్చారు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ జట్టు ఎంపికకు మరింత సమయం కావాలని బీసీసీఐ ఐసీసీని కోరింది. బూమ్రా కోలుకోకుంటే ఎవరిని తీసుకుంటారు అనేది కూడా ఆసక్తికరంగా మారింది.

# 14 ఏళ్ల అమ్మాయి సంచలనం

## వన్డేల్లో ట్రిపుల్ సెంచరీ





ప్రపంచంలో క్రికెట్ కి అభిమానుల సంఖ్య చాలా ఎక్కువ. అందులో భారత్ కి ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఇంగ్లాండ్ దేశంలో ప్రారంభమైన ఈ ఆట.. ప్రపంచవ్యాప్తంగా ప్రజల హృదయాలను ఆకర్షించింది. ఈ క్రికెట్ అంటేనే ఎంతో ఆసక్తికరమైన ఆట. ఇందులో ఎప్పుడు ఏం జరుగుతుందో..? తెలియని ఉత్కంఠ. అప్పటివరకు గెలుస్తుంది అనుకున్న జట్టు అంతలోనే ఓడిపోవచ్చు.. ఓటమి అంచుల్లో ఉన్న జట్టు ఒక్కసారిగా విజయాన్ని అందుకోవచ్చు.

ఇలా క్రికెట్ లో ఏదైనా జరగొచ్చు అని చెబుతూ ఉంటారు. ఈ క్రికెట్ లో ఎన్నో అద్భుతమైన రికార్డులు కూడా నమోదు అవుతూ ఉంటాయి. క్రికెట్ లో ఒకరి రికార్డుని మరొకరు బ్రేక్ చేయడం సర్వసాధారణం. ఈ క్రమంలోనే అండర్ %–% 19 ఉమెన్స్ వన్డే ట్రోఫీలో ఓ సంచలన రికార్డు క్రియేట్ అయింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. మహిళల అండర్ %–% 19 వన్డే ట్రోఫీలో ముంబై క్రీడాకారిని ఇరా జాదవ్ తన బ్యాట్ తో సంచలనం సృష్టించింది. ఏకంగా ట్రిపుల్ సెంచరీ బాధింది.

దీంతో భారత్ తరపున ఏ ఫార్మాట్ లోనైనా అత్యధిక స్కోరు సాధించిన ప్లేయర్ గా ఇరా చరిత్ర సృష్టించింది. ఆదివారం బెంగుళూరులోని ఆలూరు క్రికెట్ మైదానంలో ముంబై మరియు మేఘాలయ మధ్య వన్డే మ్యాచ్ జరిగింది. ఈ అండర్ 19 మహిళల వన్డేలో 14 ఏళ్ల ఇరా జాదవ్ ట్రిపుల్ సెంచరీ చేసి చరిత్ర సృష్టించింది. ఈ మ్యాచ్ లో ముంబై తరపున బ్యాటింగ్ ప్రారంభించిన జాదవ్.. స్మృతి మందాన రికార్డును బద్దలుకొట్టింది.

తన ఇన్నింగ్స్ లో 47 ఫోర్లు, 16 సిక్సులతో మేఘాలయ బౌలర్లకు చుక్కలు చూపించింది. ఈ టీనేజర్ మొత్తం గా 157 బంతులలో 346 పరుగులు చేసి నాట్ అవుట్ గా నిలిచింది. దీంతో ముంబై జట్టు 50 ఓవర్లలో 563 పరుగులు చేసి మూడు వికెట్లను కోల్పోయింది. వన్డే టోర్నమెంట్ లో ట్రిపుల్ సెంచరీ నమోదు చేసిన మొదటి మహిళగా నిలిచింది. ఇప్పటివరకు ఈ ట్రిపుల్ సెంచరీలను కేవలం టెస్ట్ క్రికెట్ లో మాత్రమే చూసి ఉంటారు. ఇప్పుడు వన్డేలలో కూడా ట్రిపుల్ సెంచరీ రికార్డ్ నమోదు చేసింది ఇరా.

ఈ రికార్డ్ పురుషుల క్రికెట్ లో కేవలం ఒకటి మాత్రమే ఉంది. 2024వ సంవత్సరం ఏప్రిల్ నెలలో బీహార్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన రణధీర్ వర్మ అండర్ %–% 19 వన్డే మ్యాచ్ లలో సమస్తిపూర్ బ్యాట్స్మెన్ వైభవ్ సూర్యవంశీ త్రిబుల్ సెంచరీ చేసి ప్రపంచ రికార్డుని సొంతం చేసుకున్నాడు.

ఇక ఇంటర్నేషనల్ క్రికెట్ లో ఒక వన్డేలో 264 పరుగులు చేశాడు రోహిత్ శర్మ. ఇక ప్రస్తుతం ఉమెన్స్ వన్డే ట్రోఫీలో ముంబై క్రీడాకారిని ఇరా జాదవ్ ట్రిపుల్ సెంచరీ చేసి సంచలన రికార్డు క్రియేట్ చేసింది. కాగా ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ %–% 2025 వేలంలో ఇరా జాదవ్ అన్ సోల్డ్ గా మిగలడం గమనార్హం. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2025 వేలంలో భాగంగా ఈ ముంబై బ్యాటర్ బేస్ ధర 10 లక్షలు కాగా.. అన్ సోల్డ్ గా మిగలడం గమనార్హం.

## 2036 ఒలింపిక్స్ భారత్‌లో

## హైదరాబాద్ ఆతిథ్యం..!!

మరో సారి ప్రపంచ స్థాయి క్రీడా సమరానికి భారత్ వేదిక కావాలని కోరుకుంటోంది. 2010 లో కామన్ వెల్త్ గేమ్స్ నిర్వహించిన భారత్.. ఇప్పుడు 20 36 ఒలింపిక్స్ నిర్వహణ కోసం పోటీలోకి దిగింది. ఈ విషయం పైన ఇప్పటికే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీకి ఓ లేఖను సమర్పించింది. అహ్మదాబాద్ కేంద్రం గా ఒలింపిక్స్ నిర్వహించాలని కేంద్రం భావిస్తోంది. భారత్ కు ఒలింపిక్స్ బిడ్ దక్కితే దేశంలోని ప్రముఖ నగరాల్లో ఈవెంట్స్ నిర్వహణకు కసరత్తు చేస్తోంది. అందులో తెలుగు రాష్ట్రాలకు అవకాశం దక్కనుంది. ఒలింపిక్స్ నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం 2036 ఒలింపిక్స్ అతిథ్యం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందు కోసం భారత్‌తో పాటు దక్షిణ కొరియా, మెక్సికో, ఇండోనేసియా, తుర్కియే, పోలెండ్, ఈజిప్ట్, పోటీపడుతున్నాయి. 2028 ఒలింపిక్స్‌కు లాస్‌ఏంజిలెస్, ఆ తర్వాత 2032 ఒలింపిక్స్‌కు బ్రిస్బేన్ ఆతిథ్యమివ్వనున్నాయి. 2036 కోసం పోటీ దేశాలతో సమానంగా భారత ప్రయత్నాలు చేస్తోంది. భారత్ కు బిడ్ దక్కితే దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల్లోని వసతులకు తగిన విధంగా ఈవెంట్ల నిర్వహణకు కసరత్తు కొనసాగుతోంది. ఇందు కోసం కొన్ని క్రీడల నిర్వహణ పైన ప్రతి పాదనలు సిద్దమయ్యాయి. ప్రధాన నగరాలకు అవకాశం ఒడిశాలో హాకీ, రోయింగ్ ఈవెంట్లను భోపాల్‌లో, నోయింగ్, కయాకింగ్‌లకు పుణె వేదికగా నిర్వహించేలా ప్రణాళికలు సిద్దం అవుతున్నాయి. అదే సమయంలో క్రికెట్ కోసం ముంబయి, దిల్లీ, అహ్మ దాబాద్ నగరాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇక, ఇండోర్ ఈవెంట్లకు చాలా వరకు అహ్మదాబాద్ లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదిక కానుంది. పెద్ద మొత్తంలో ఈవెంట్లను ఆర్గనైజ్ చేసేందుకు అవసర మయ్యే అన్ని వసతులు అక్కడ ఉన్నాయి. ఖర్చును తగ్గించడం కోసం ఏ ఆతిథ్య దేశమైనా సరే ఒలింపిక్ క్రీడలను ఒకటి కంటే ఎక్కువ నగరాల్లో నిర్వహించడానికి వీలు కల్పించే ప్రతిపాదనకు అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం (ఐఓసీ) 2014లోనే ఆమోదం తెలిపింది.హైదరాబాద్ కేంద్రంగా దీంతో, భారత్ కు అవకాశం దక్కితే తెలుగు రాష్ట్రాలకు ఒలింపిక్ ఆటలకు ఆతిథ్య జాబితాలో ఉన్నాయి. హైదరాబాద్ కేంద్రంగా క్రీడల నిర్వహణకు అన్ని రకాలుగా సదుపాయాలు అందు బాటులో ఉన్నాయి. అదే విధంగా ఏపీలో అమరావతి, విశాఖ కేంద్రాలను విశ్వ క్రీడలకు అనుకూ లంగా తీర్చి దిద్దుతామని చెబుతున్నారు. అయితే, హైదరాబాద్ లో మాత్రం ఒలింపిక్ క్రీడలు నిర్వహించే అవకాశం వదులుకోకూడదని ప్రభుత్వం భావిస్తోంది. కేంద్రం ప్రస్తుతం చేస్తున్న సంప్రదింపుల గురించి ఆరా తీస్తోంది. కేంద్రంతోనూ హైదరాబాద్ లో నిర్వహణ పైన ప్రతిపాదన లు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దమైనట్లు సమాచారం.

## నా వల్ల కాదు.. టీమిండియాకు కొత్త కెప్టెన్‌ను పెట్టుకోండి !

బోర్డర్ – గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియా %–% ఇండియా జట్ల మధ్య ఐదు టెస్టుల సిరీస్ ఈమధ్య ముగిసిన విషయం తెలిసిందే. ఈ సిరీస్ లో సిడ్నీ వేదికగా జరిగిన చివరి ఐదవ టెస్ట్ కి రెస్ట్ పేరుతో కెప్టెన్ రోహిత్ శర్మని బెంచ్ కి పరిమితం చేశారు. ఈ మ్యాచ్ లో రోహిత్ శర్మ బరిలోకి దిగలేదు. కానీ తనంతట తానే ఈ మ్యాచ్ నుంచి తప్పుకున్నానని రోహిత్ శర్మ ప్రకటించాడు.

ఈ క్రమంలో రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించబోతున్నాడని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఐతే తాను ఎక్కడికి వెళ్లడం లేదని, రిటైర్మెంట్ ప్రకటించడం లేదని స్పష్టం చేశాడు. నిజానికి బాక్సింగ్ డే టెస్ట్ తర్వాతే రోహిత్ శర్మ ఇక రిటైర్మెంట్ తీసుకోవాలని భావించాడట. కానీ సన్నిహితులు, శ్రేయోభిలాషులు ఒత్తిడి చేయడంతో ఈ నిర్ణయాన్ని పక్కన పెట్టారట. ఆయన మనసు మార్చుకోవడాన్ని కోచ్ గంభీర్ హర్షించకపోవడంతో ఆఖరి టెస్ట్ కి రోహిత్ శర్మ వైదొలిగినట్లు పలు కథనాలు వెలువడుతున్నాయి.ఇదిలా ఉంటే.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత జట్టు ప్రదర్శనపై బీసీసీఐ నేడు సమీక్ష సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, టీమ్ ఇండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కెప్టెన్ రోహిత్ శర్మ హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. జట్టులో సీనియర్ ఆటగాళ్ల ప్రదర్శన పట్ల బీసీసీఐ తీవ్ర అసంతృప్తితో ఉందని.. ప్రతి ఒక్క ఆటగాడు దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందేనని స్పష్టం చేసిందట బీసీసీఐ. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి సీనియర్ ఆటగాళ్లు కూడా దేశవాళిలో ఆడాలని.. అప్పుడే జాతీయ జట్టులోకి తీసుకుంటామని బీసీసీఐ తేల్చి చెప్పిందట. ఒకవేళ గాయం కారణంగా ఏ ఆటగాడైనా మినహాయింపు కోరితే.. ఆ విషయంపై ఫిజియో క్లారిటీ ఇవ్వాల్సి ఉంటుంది. ఇది మాత్రమే కాకుండా హెడ్ కోచ్, చీఫ్ సెలెక్టర్లు కూడా ఇందుకు అంగీకరించాలి. ఇక ఇదే సమయంలో టీమ్ ఇండియా భవిష్యత్ కెప్టెన్ ఎవరు..? అనే అంశంపై కూడా ఈ సమావేశంలో చర్చ జరిగింది.


గత కొంతకాలంగా రోహిత్ శర్మ కెప్టెన్సీ బాధ్యతలను నిర్వహించడంలో విఫలమవుతున్నారని, జట్టు పగ్గాలు జస్ప్రీత్ బుమ్రాకి అప్పగించాలని డిమాండ్లు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే భవిష్యత్తులో టీమిండియా కెప్టెన్ గా బుమ్రా పేరుని రోహిత్ శర్మ ప్రతిపాదించారట. అయితే బుమ్రా విషయంలో కొందరు బీసీసీఐ పెద్దలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారట.

సుధీర్ఘ టెస్ట్ సిరీస్ లో జట్టును నడిపించగల ఫిట్నెస్ సామర్థ్యం పై అనుమానాలు వ్యక్తం చేశారని, వరుసగా గాయాలు, ఫిట్నెస్ ని దృష్టిలో పెట్టుకొని బీసీసీఐ పెద్దలు ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలోనే రోహిత్ శర్మనే కెప్టెన్ గా కొనసాగించాలని బీసీసీఐ భావిస్తోందట. బుమ్రా మళ్లీ పూర్తి ఫిట్నెస్ సాధించిన తర్వాత కెప్టెన్ గా చేసేందుకు మొగ్గు చూపే అవకాశాలు ఉన్నాయని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.




# అంతర్జాతీయంగా అదిరిపోతున్న టాలీవుడ్ ప్రచారం

**టాలీవుడ్ లో తెరకెక్కిన పాన్ ఇండియా సినిమా ఇప్పుడు దేశంలో దాదాపు అన్ని మెట్రోపాలిటన్ సిటీస్ లోనూ ప్రచారం జరుగుతోంది. తెలుగు సినిమా ప్రచారం అంటే ఒకప్పుడు కేవలం హైదరాబాద్ కే పరిమితమయ్యేది. సినిమా రిలీజ్ కి ముందు హైదరాబాద్ లో మాత్రమే ప్రేక్షకాభికాభిమానుల సమక్షంలో ఓ భారీ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించేవారు. కానీ నేడు పాన్ ఇండియాని దాటి.. అంతర్జాతీయంగానూ రీచ్ అయింది. టాలీవుడ్ లో తెరకెక్కిన పాన్ ఇండియా సినిమా ఇప్పుడు దేశంలో దాదాపు అన్ని మెట్రోపాలిటన్ సిటీస్ లోనూ ప్రచారం జరుగుతోంది.**




హైదరాబాద్, విజయవాడ, వైజాగ్, చెన్నై, ముంబై, బెంగుళూరు, ఢిల్లీ ఇలా అన్ని చోట్లా ప్రచారం తప్పని సరిగా మారింది. ఈ మధ్య ఏకంగా వెనుకబడిన బీహార్ లో సైతం తెలుగు సినిమా ప్రచారం మొదలు పెట్టారు. అదే పుష్ప-2. బీహార్ రాజధాని పాట్నాలో భారీ ఈవెంట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ మధ్య కాలంలో సినిమా ప్రచారం దేశాలు, ఖండాలే దాటి పోతుంది. కొత్తగా అమెరికాలో కూడా ప్రీ రిలీజ్ ఈవెంట్ లు మొదలు పెట్టిన సంగతి తెలిసిందే. గేమ్ ఛేంజర్ డాకు మహారాజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్లు అమెరికాలో జరిగాయి. అంతకు ముందు ఆర్ ఆర్ ఆర్ చిత్రాన్ని జపాన్ లోనూ ప్రత్యకేంగా ప్రమోట్ చేసారు. బాహుబలి చిత్రాన్ని వివిధ అంతర్జాతీయ వేదికలపైనా ప్రచారం చేసారు. ఇక ముందు ముందు తెలుగు సినిమా అంతర్జాతీ యంగా ప్రచారం పీక్స్కి చేరిపోతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. టాలీవుడ్ సినిమా చైనా, మలేషియా, రష్యా సహా చాలా దేశాల్లో రిలీజ్ అవుతున్నాయి. ఆయా దేశాల్లోనూ రిలీజ్ కు ముందు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారు. నేరుగా సినిమా థియేటర్లో రిలీజ్ చేయడం కంటే ముందు అందులో నటించిన నటీనటులంతా ఆయా దేశాలు వెళ్లి ప్రచారం చేస్తే మార్కెట్ పరంగా మరింత కలిసొస్తుందని ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారుట. ఎస్ ఎస్ ఎంబీ 29 చిత్రాన్ని రాజమౌళి ప్రపంచంలో చాలా దేశాల్లో ప్రమోట్ చేస్తారు. ఆ చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రంగా రిలీజ్ చేయాలన్నది ఆయన ప్లాన్. ఆఫ్రికన్ బ్యాక్ డ్రాప్ లో సాగే అడ్వెంచర్ యాక్షన్ థ్రిల్లర్ కాబట్టి రాజమౌళి ఏమాత్రం తగ్గడు. ఇక భారతీయ సినీ పరిశ్రమ నుంచి వివిధ సినీ వేడుకలు ఇప్పటికే దుబాయ్, అమెరికా సహా చాలా దేశాల్లో నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఆ రకంగా భారతీయ చిత్ర పరిశ్రమ ప్రపంచానికే తలమానికంగా నిలుస్తుంది.

## బాధలోనూ ఫన్





స్టార్ హీరో సమంత గత ఏడాది మయో సైటిస్ వ్యాది కారణంగా చాలా బాధ పడ్డ విషయం తెల్సిందే. ఏకంగా ఏడాది కాలం పాటు ఆమె షూటింగ్స్కి దూరంగా ఉంది. ఆమె నటించిన సినిమాలు ఈ మధ్య కాలంలో పెద్దగా రావడం లేదు. చాలా కాలం క్రితమే నటించిన సిటాడెల్ వెబ్ సిరీస్ ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 2024లో ప్రేక్షకులను పెద్దగా ఎంటర్టైన్ చేయని సమంత 2025లో మాత్రం రెండు మూడు సినిమాలతో రావాలని చాలా పట్టుదలతో ఉంది. ఇప్పటికే ఆమె కొన్ని సినిమాలు కమిట్ అయ్యి షూటింగ్స్ సైతం చేస్తుంది. కానీ ఆమెను వరుసగా అనారోగ్య సమస్యలు వేధిస్తున్న కారణంగా ఈ ఏడాదిలో ఆమె అనుకున్న టార్గెట్ రీచ్ అయ్యేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హీరోయిన్గా సమంతకు మంచి డిమాండ్ ఉంది. అయినా ఆమె వరుస సినిమాలు చేయడం లేదు. లేడీ ఓరియంటెడ్ సినిమాలను ఆచితూచి ఎంపిక చేసుకుంటుంది. వెబ్ సిరీస్లపై ఆసక్తి ఎక్కువగా చూపిస్తుంది. తాజాగా ఈమె చికెన్ గున్యా సమస్యతో బాధ పడుతున్నట్లు చెప్పుకొచ్చింది. మెల్ల మెల్లగా ఆ జబ్బు నుంచి సమంత బయట పడుతోంది. ఆ విషయాన్ని స్వయంగా సమంత చెప్పుకొచ్చింది. సోషల్ మీడియాలో ఎప్పటిలాగే తన హెల్త్ అప్డేట్ను ఇచ్చిన సమంత చికెన్ గున్యా నుంచి కోలుకోవడం కోసం వర్కౌట్లు చేస్తున్నట్లు చెప్పుకొచ్చింది. ప్రస్తుతం తాను చికెన్ గున్యాకి సంబంధించిన చికిత్స తీసుకుంటూ వర్కౌట్లు చేస్తున్నాను అంది. చికెన్ గున్యా వల్ల వచ్చిన కీళ్ల నొప్పులను పోగొట్టుకోవడం కోసం చేస్తున్న ప్రయత్నంలోనూ ఫన్ ఉంది అంటూ ఈమోజీలను షేర్ చేసింది. విపరీతమైన ఒళ్లు నొప్పులు, కీళ్ల నొప్పులతో బాధ పడుతున్న సమంత తన బాధను చూపించే విధంగా ఈమోజీలను షేర్ చేసింది. బాధలోనూ జిమ్లో సమంత వర్కౌట్లు చేస్తుందట. చికెన్ గున్యా వల్ల వచ్చే తీవ్రమైన నొప్పులను పోగొట్టుకోవాలి అంటే ఇలాంటి వర్కౌట్లు చేయాలి అంటూ కొందరు సమంతకు సలహాలు ఇస్తున్నారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలను తన డైట్, తన వర్కౌట్లతో పోగొట్టుకున్న సమంతకు ఈ చికెన్ గున్యా కీళ్ల నొప్పులు పెద్ద సమస్య కాకపోవచ్చు అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సమంత నటించి 'సిటాడెల్' వెబ్ సిరీస్కి మంచి స్పందన లభించింది. ప్రస్తుతం మా ఇంటి బంగారం అనే సినిమాలో సమంత నటించేందుకు రెడీ అవుతుంది. అంతే కాకుండా సమంతతో ఒక వెబ్ సిరీస్కు ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు ప్లాన్ చేస్తున్నాడు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి అంటూ బాలీవుడ్ మీడియాలో ఆ మధ్య కథనాలు వచ్చాయి. సమంత కోలీవుడ్, టాలీవుడ్లో సినిమా ఆఫర్లు వచ్చినా సున్నితంగా తిరస్కరిస్తుందని తెలుస్తోంది. ముందు ముందు ఆమె నుంచి కేవలం హిందీ సినిమాలు, సిరీస్లు మాత్రమే వస్తాయేమో అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




## బాలయ్య హీరోయినా... మజాకా?

హనీరోజ్... బాలయ్య హీరోయిన్. ఈమె ప్రస్తుతం తాను వేధింపులకు గురవుతున్నట్లు పోలీసులను ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈమె ఫిర్యాదుతో సుమారు 27 మందిపై ఎర్నాకుళం పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో.. ఇందులో కీలక వ్యక్తిగా భావించిన వ్యాపారవేత్త బాబీ చెమ్మనూరును ఇటీవల సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా స్పందించిన ఆమె... తన లుక్స్ పై సరదా జోక్స్, మీమ్స్ ను తాను స్వాగతిస్తానని.. వాటిని పెద్దగా పట్టించుకోకని తెలిపారు. అయితే... అవి హద్దూ దాటి, అసభ్యకరంగా మారితే మాత్రం సహించనని స్పష్టం చేశారు. ఈ సమయంలో బాబీ చెమ్మనూరుకు మద్దతుగా నిలిచారు ఓ కామెంటేటర్. అతనిపై హనీ రోజ్ దిమ్మతిరిగేలా రియాక్ట్ అయ్యింది. అవును... సోషల్ మీడియా వేదికగా తనను వేధింపులకు గురిచేసిన బాబీ చెమ్మనూరును సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్న వేళ అతనికి మద్దతుగా నిలిచారు కామెంటేటర్ రాహుల్ ఈశ్వర్. ఈ సందర్భంగా స్పందిస్తూ... ఆమె ధరించే డ్రెస్సులపై విమర్శిస్తూ ఇలాంటి కామెంట్లు సమాజంలో సహజమేనని అన్నారు. దీంతో... రాహుల్ ఈశ్వర్ పై హనీ రోజ్ విరుచుకుపడ్డారు. ఇందులో భాగంగా.. ఆలయ పూజారుల కుటుంబానికి చెందిన రాహుల్ ఈశ్వర్ స్వయంగా ఆలయ పూజారి కాకపోవడం అదృష్టమే అని మొదలు పెట్టిన హనీ రోజ్... అతనే పూజారి అయితే ఆలయానికి వచ్చే మహిళలకు డ్రెస్ కోడ్ విధించి ఉండేవాడు అంటూ ఘాటుగా స్పందించారు. ఇదే సమయంలో... స్త్రీల దుస్తులను చూసిన పుడు అతనికి భాషపై కంట్రోల్ విఫలమైనట్లు కనిపిస్తుంది.. ఎలాంటి వస్త్రధారణ మీ స్వీయ నియం త్రణకు భంగం కలిగిస్తుందో ఎవరు అంచనా వేయగలరు? అని ప్రశ్నిస్తూ దిమ్మతిరిగేలా రియాక్ట్ అయ్యారు హనీ రోజ్! కాగా... హనీరోజ్ కు మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ సంఘం (అమ్మ) మద్దతు తెలిపిన సంగతి తెలిసిందే.

## ది ఆర్కిటెక్ట్ ఆఫ్ బ్లాక్ బస్టర్ యాక్షన్

లెక్కల మాస్టర్ సుకుమార్ కమర్షియల్ యాక్షన్ ఎంటర్టైనర్లతో బాక్సాఫీస్ లెక్కలు సరిచేస్తున్నాడు. ఆయన తెరకెక్కించిన "పుష్ప 2: ది రూల్" మూవీ బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ. 1,850 కోట్ల వసూళ్లతో ఇండియాలో హయ్యెస్ట్ గ్రాసర్ గా హిస్టరీ క్రియేట్ చేసింది. ఇప్పుడు దేశ వ్యాప్తంగా అందరి ప్రశంసలు అందుకుంటున్న సుక్కూ.. నేడు తన పుట్టినరోజును జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో జీనియస్ డైరెక్టర్ సినీ ప్రయాణాన్ని ఒకసారి చూద్దాం. సుకుమార్ కెరీర్ ప్రారంభం నుండి సరికొత్త స్టోరీలను, డిఫెరెంట్ స్క్రీన్ ప్లేతో తెర మీద ఆవిష్కరిస్తూ తనకంటూ ఓ బ్రాండ్ క్రియేట్ చేసుకున్నాడు. 2004లో 'ఆర్య' చిత్రంతో డైరెక్టర్గా పరిచయమైనప్పుడు, మంచి యూత్ ఫుల్ రొమాంటిక్ డ్రామాలు తీయగల సామర్థ్యమున్న అర్బన్ ఫిల్మ్ మేకర్ అని అంతా భావించారు. కానీ ఆ వెంటనే 'జగడం' వంటి సబ్టిల్ యాక్షన్ ఎంటర్టైనర్ను రూపొందించి అందరి దృష్టిని ఆకర్షించాడు. అనంతరం అల్లు అర్జున్ తో 'ఆర్య 2' వంటి స్టైలిష్ రొమాంటిక్ ఎంటర్టైనర్ ను తెరకెక్కించారు. నాగ చైతన్యతో తీసిన '100% లవ్' సినిమాతో స్టోరీ టెల్లింగ్లో మాస్టర్ అనిపించుకున్నారు సుకుమార్. ఆ తర్వాత మహేష్బాబు హీరోగా '1-నేనొక్కడినే' వంటి టిపికల్ స్క్రీన్ ప్లే బేస్డ్ మూవీతో మెస్మరైజ్ చేసాడు. జూనియర్ ఎన్టీఆర్ కాంబినేషన్లో రూపొందించిన 'నాన్నకు ప్రేమతో' సినిమా మరోసారి అతనిలోని జీనియస్ ఫిలిం మేకర్ను ఆవిష్కరించింది. 2018లో రామ్ చరణ్ హీరోగా తెరకెక్కించిన 'రంగస్థలం' సినిమా బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ గా నిలవడమే కాదు, ఒక క్లాసిక్ స్టేటస్ అందుకుంది. ఇక మూడేళ్ల గ్యాప్ తర్వాత వచ్చిన 'పుష్ప: ది రైజ్' సినిమా సుకుమార్ను మరింత ఎత్తుకు చేర్చింది.



## నా ఉద్దేశం అదికాదు.. తప్పుగా అనుకోవద్దు

### నన్ను రాజకీయాల్లోకి లాగొద్దు - నిర్మాత దిల్ రాజు

"మన సంస్కృతిలో ఉండే దావత్ గురించి, మటన్, తెల్ల కల్లు గురించి మాట్లాడాను. ఆ మాటల్లో తెలంగాణ వాళ్లను అవమానించానని, అవహేళన చేశానని కొంతమంది మిత్రులు కామెంట్లు చేసి, సోషల్ మీడియాలో పెట్టారని తెలిసింది. తెలంగాణ దావత్ నేను మిస్సవుతున్నాను. సంక్రాంతికి వస్తున్న ఈ రెండు సినిమాలు విడుదలయ్యాక దావత్ చేసుకోవాలని ఉంది అని చెప్పటం నా ఉద్దేశం" అని దిల్ రాజు అన్నారు.

హీరో వెంకటేష్ నటించిన "సంక్రాంతికి వస్తున్నాం" సినిమా ఈవెంట్లో భాగంగా ప్రముఖ నిర్మాత, ఎఫ్డీసీ చైర్మన్ దిల్రాజు చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్గా మారాయి. "సంక్రాంతి పండుగకు ఆంధ్రాలా తెలంగాణలో వైబ్ ఉండదు. తెల్ల కల్లు, మటన్ మాంసం మీద వైబ్స్ ఉంటాయి" అంటూ బడా నిర్మాత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. దీంతో దిల్రాజు తెలంగాణ వాళ్లను అవమానించేలా మాట్లాడారంటూ పలువురు సోషల్ మీడియా వేదికగా కామెంట్లు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో తాను చేసిన వ్యాఖ్యలపై దిల్రాజు స్పందిస్తూ.. వీడియోను విడుదల చేశారు. "నిజామాబాద్ పట్టణంలో "సంక్రాంతికి వస్తు న్నాం" సినిమా ఈవెంట్ చేశాం. మన దగ్గర సినిమా ఈవెంట్స్ పెద్దగా జరగవు. అప్పట్లో "ఫిదా" సక్సెస్ మీట్ పెట్టాను. నిజామాబాద్ వాసిగా ఈ ప్రాంతంతో నాకున్న అనుబంధం అలాంటిది. మన సంస్కృతిలో ఉండే దావత్ గురించి, మటన్, తెల్ల కల్లు గురించి మాట్లాడాను. ఆ మాటల్లో తెలంగాణ వాళ్లను అవమానించానని, అవహేళన చేశానని కొంతమంది మిత్రులు కామెంట్లు చేసి, సోషల్ మీడియాలో పెట్టారని తెలిసింది. తెలంగాణ దావత్ నేను మిస్సవు తున్నాను. సంక్రాంతికి వస్తున్న ఈ రెండు సినిమాలు విడుదలయ్యాక దావత్ చేసుకోవాలని ఉంది అని చెప్పటం నా ఉద్దేశం. అదే విషయాన్ని ఈవెంట్ చివరిలోనూ చెప్పా.



మన సంస్కృతిని నేను అభిమానిస్తా. అది అర్థం చేసుకోకుండా సోషల్ మీడియాలో రాద్ధాంతం చేస్తున్నారని తెలిసింది. నిజంగా మీరందరూ ఆ మాట వల్ల మనస్తాపం చెందితే క్షమించండి. నిజంగా నా ఉద్దేశం అది కాదు" అని స్పష్టం చేశారు.

**ఆ సినిమాను గుండెలకు హత్తుకున్నారు**


నిజామాబాద్ జిల్లా బాన్సువాడలో "ఫిదా" సినిమాను తీశానని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఆ సినిమాకు ఎంతో ఆదరణ వచ్చిందన్నారు. కుటుంబ బంధానికి ఎంత విలువ ఇస్తామో అందులోని భానుమతి పాత్ర ద్వారా చెప్పామని.. ఆ మూవీ పెద్ద హిట్ అయ్యిందని తెలిపారు. అలాగే "బలగం" సినిమా తీసినప్పుడు తెలంగాణ సమాజం తమను అభినందించిందన్నారు. "ఇది మా సినిమా" అని ఇక్కడి ప్రజలు గుండెలకు హత్తుకున్నారు. అన్ని రాజకీయ పార్టీలు తమపై ప్రశంసలు కురిపించాయన్నారు. తెలంగాణ వాసిగా ఈ రాష్ట్ర సంస్కృతిని హేళన చేస్తానని ఎలా అనుకున్నారో తెలియదన్నారు.

**నన్ను ఇన్వాల్వ్ చేయవద్దు ప్లీజ్**

"నా మాటలు తప్పుగా అర్థం చేసుకుని ఉంటే క్షమించండి. మనోభావాలు దెబ్బతిన్నాయని అనుకుంటున్న వారికి నా క్షమాపణలు.. సినిమా రంగంలో కిందిస్థాయి నుంచి ఎఫ్డీసీ ఛైర్మన్గా ఎదిగాను. ఇటు సినిమా ఇండస్ట్రీ, అటు ప్రభుత్వానికీ మధ్యలో ఉంటూ పరిశ్రమకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నా. తెలంగాణలో తెలుగు సినిమా అభివృద్ధి చెందడంతో పాటు, యువతకు ఉపయోగపడేలా పనిచేస్తా. ఇటీవల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా సూచనలు చేశారు. ఆ ప్రభుత్వంతో కూడా కలిసి పరిశ్రమ అభివృద్ధికి, తెలుగు సినిమాకు సహకారమందిస్తా. ఎఫ్డీసీకి రాజకీయాలతో సంబంధం లేదు.

## వీజే టు సిల్వర్ స్క్రీన్

ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా సినిమాల్లో హీరోగా రాణించగలగడం అన్నది సామాన్యమైన విషయం కాదు. ముఖ్యంగా బుల్లితెర మీద యాంకర్ గా చేసి ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ ఆ నెక్స్ట్ హీరోగా మారి క్రేజ్ తెచ్చుకోవడం చాలా కష్టం. అలాంటిది ముందు హీరోల ఫ్రెండ్ రోల్స్ చేస్తూ వచ్చి ఆ తర్వాత సోలో హీరోగా సత్తా చాటి ఇప్పుడు స్టార్ గా అవతరించాడు తమిళ హీరో శివ కార్తికేయన్. సినిమా సినిమాకు తన రేంజ్ పెంచుకుంటూ వస్తున్న శివ కార్తికేయన్ రీసెంట్ గా వచ్చిన అమరన్ తో 300 కోట్లు కలెక్ట్ చేసి నెవర్ బిఫోర్ రికార్డ్ అందుకున్నాడు. శివ కార్తికేయన్ ఇంట్లో పరిస్థితులు బాగా లేకపోయినా సరే తనలో ఏదో సంథింగ్ స్పెష క్వాలిటీ ఉందని గుర్తించి ఆ విధంగా ప్రయత్నాలు చేశాడు. ముందు స్మాల్ స్క్రీన్ మీదే తన టాలెంట్ చూపించి మెప్పించిన శివ కార్తికేయన్ ఆ తర్వాత సిల్వర్ స్క్రీన్ పై జస్ట్ అలా ఒక నిమిషం పాటు ఒక డైలాగ్ మాత్రమే చెప్పే పాత్రల్లో కనిపించాడు. ఐతే అలా వెనక ఉన్నా కూడా ఎప్పుడు తన ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ప్రయత్నిస్తూనే వచ్చాడు. ఫైనల్ గా హీరోగా మారిన తర్వాత వచ్చిన ప్రతి అవకాశాన్ని చేయడం అన్నట్టు కాకుండా ఆచి తూచి అడుగులేస్తూ ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ వచ్చాడు. శివ కార్తికేయన్ సినిమా అయితే ఒకసారి చూసేయొచ్చు అన్న దగ్గర నుంచి శివ కార్తికేయన్ సినిమానా కంపల్సరీ చూడాల్సిందే అన్నట్టుగా క్రేజ్ తెచ్చుకున్నాడు. కోలీవుడ్ లో కూడా అన్ని పరిశ్రమల్లానే కాంపిటీషన్ ఎక్కువగా ఉంటుంది. అయినా కూడా తన ప్రతిభతో అక్కడ ప్రేక్షకులను మెప్పిస్తూ వచ్చాడు శివ కార్తికేయన్. మనలో ఒకడు హీరో అయ్యి సక్సెస్ అయ్యాడంటే మనం అయినట్టే అనే భావన కలిగించాడు. అంతేకాదు ఎప్పుడు అతని లైఫ్ గురించి కదిలించినా కష్టపడితే దక్కనిది అంటూ ఏది ఉండదని మన ప్రయత్న లోపం వల్లే మనం



చేరుకోవాల్సిన లక్ష్యాలు దూరం అవుతాయని చెబుతాడు. శివ కార్తికేయన్ చెప్పడమే కాదు చేసి చూపించాడు కాబట్టే అతన్ని స్ఫూర్తిగా తీసుకుంటున్నారు. శివ కార్తికేయన్ ప్రస్తుతం మురుగదాస్ డైరెక్షన్ లో ఒక సినిమా చేస్తున్నాడు. ఆ సినిమాతో పాటు సుధ కొంగర డైరెక్షన్ లో మరో సినిమా ఈమధ్యనే మొదలు పెట్టాడు.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**